RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 7 | ఎడిటర్ : బి. వెంకటేశం | ఆదివారం, ఏప్రిల్, 20, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## తెలంగాణలో.. డ్రై పోర్ట్ ఏర్పాటు

- తెలంగాణ అభివృద్ధిలో అందరి సహకారం అవసరం
- ఎవరికి చేతనైనంత వారు చేయగలిగింది చేస్తే ప్రపంచంతోనే మనం పోటీపడొచ్చు: సీఎం
- జపాన్ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి
- తెలంగాణలో డ్రై పోర్ట్ ఏర్పాటు చేసుకోబోతున్నాం
- ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణను అభివృద్ధి చేసుకుందాం
- ప్రవాసాంధ్రులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు
- 'తెలుగు వెలుగు పండుగ సంబరాలు' కార్యక్రమంలో పాల్గొన్న సీఎం



టోక్యో,ఏప్రిల్ 19: తెలంగాణ అభివృద్ధిలో అందరి సహకారం అవసరమని, ఎవరికి చేతనైనంత వారు చేయగలిగింది చేస్తే ప్రపంచంతోనే మనం పోటీ పడొచ్చని జపాన్ లోని ప్రవాసాంధ్రులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణలో డ్రై పోర్ట్ ఏర్పాటు చేసుకోబోతున్నామని,అందరూ తలో చేయి వేస్తే ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణను అభివృద్ధి చేసుకుం దామన్నారు. జపాన్ పర్యటనలో ఉన్న ఆయన నేడు జపాన్ తెలుగు సమాఖ్య ఏర్పాటు చేసిన 'తెలుగు వెలుగు పండుగ సంబరాలు' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ.. తెలంగాణ పోటీ అమరావతి , బెంగ ళూరు, ముంబయి, చెన్నైతో కాదని, లండన్, టోక్యో వంటి అభివృద్ధి చెందిన నగరాలతోనేనని అన్నారు. తెలంగా ణలో పెట్టుబడులు పెరగాలి, పరిశ్రమలు పెరగాలి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచాలనేదే మా ప్రభుత్వ ఉద్దేశమని రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగా ణలో ఐటీ, ఫార్మా రంగంలో సాధించాల్సినంత ప్రగతి సాధించా మని ఇప్పుడు పరిశ్రమలను తెచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బిఆర్ఎస్ ను టార్గెట్ చేస్తూ మూసీ ప్రక్షా ళనకు అడ్డుపడుతున్నారని రేవంత్ విమ ర్శించారు ఢిల్లీలో కాలుష్యంతో అన్ని సంస్థలకు సెలవు లు ఇస్తున్న పరిస్థితి ఉన్నదని, కేవలం కాలుష్యంతో ఢిల్లీ స్థంభించే పరిస్థితి ఉంటే మనం గుణపాఠం నేర్చుకోవా ల్సినఅవసరం ఉందన్నారు. అందుకే హైదరాబాద్‌లో మూసీ ప్రక్షాళన చేయాలని తాను చెబుతున్నానని, మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి అత్యంత కీలకమై న అంశా లు కాబోతున్నాయన్నారు. సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం ఏమిటో మీకు తెలు సని మీ ఆలోచనలను రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకో వాలని పిలుపునిచ్చారు. టోక్యోలో అభివృద్ధి చేసిన రివర్ ఫ్రంట్ పరిశీలించామని అన్నారు. నీరు, మన సంస్కృతికి, అభివృద్ధికి ప్రతీక అని అన్నారు

## దేశ యువత ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి

### కేంద్ర హోంమంత్రి అమిత్ షా



న్యూఢిల్లీ,ఏప్రిల్ 19: కేంద్ర హోంమంత్రి అమిత్ షా తన వెయిట్ లాస్ జర్నీని వెల్లడించారు. దేశ యువత ఆరోగ్యంపై దృష్టిసారించాలని సూచించారు. దానివల్ల మరో 40-50 ఏళ్లు జీవించి, దేశ వృద్ధికి దోహదం చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. వరల్డ్ లివర్ డే సందర్భంగా దిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తాను పాటిస్తోన్న జీవనశైలిని మంత్రి వెల్లడించారు. "తగిన నిద్రపోవాలి. నీరు, శరీరానికి సరిపడే పౌష్టికాహారం తీసుకోవాలి. ఇకరోజూ చేసే వ్యాయామం నాకెంతో ఉపయోగపడింది. అందుకే నేను ఇప్పుడు మీముందు ఇలా నిల్చున్నాను. నేను ఎలాంటి అల్లోపతి మందులు, ఇన్సులిన్ తీసుకోవడం లేదు. 2020 నుంచి కొనసాగుతోన్న ఈ తరహా వెయిట్ లాస్ జర్నీలో.. నిద్ర, వ్యాయామం అత్యంత కీలకం. వాటిని అంతా సీరియస్‌గా తీసుకోవాలి. శరీరం కోసం రెండు గంటల వ్యాయామం, మెదడు ఆరోగ్యం కోసం ఆరు గంటల నిద్రఉండాలి. ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. నా అనుభవం నుంచి ఇదంతా చెప్తున్నా" అని మంత్రి వెల్లడించారు. ఇదివరకు ప్రధాని మోదీ కూడా ఇలాంటి సూచనలే చేసిన సంగతి తెలిసిందే.

## ఈనెల 23 నుంచి సుంకాలపై భారత్-అమెరికా మధ్య కీలక చర్చలు..



న్యూఢిల్లీ,ఏప్రిల్ 19 : ట్రంప్ విధించిన సుంకాలతో ప్రపంచ మార్కెట్లు కుదేల్ అయిపోయాయి. లక్షల కోట్ల సంపద ఆవిరైపోయింది. అన్ని దేశాల నుంచి, ఆర్థిక నిపుణుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. దీంతో ట్రంప్ వెనుకడుగు వేశారు. దాదాపు 90 రోజుల పాటు సుంకాలను వాయిదా వేశారు. ఇదిలా ఉంటే అమెరికాతో భారత్‌కు మంచి సంబంధాలు ఉన్నాయి. దీంతో సుంకాలపై ట్రంప్‌తో మోడీ చర్చలు కూడా జరిపారు. ఇరువురి మధ్య సానుకూల వాతావరణం నెలకొన్నట్లుగా ఆ మధ్య ప్రెస్‌మీట్‌లో ట్రంప్ చెప్పుకొచ్చారు. మొత్తానికి ఈనెల 23న ఇదే అంశంపై ఇరు దేశాలు చర్చించనున్నారు. దాదాపు 19 ఒప్పందాలకు సంబంధించిన అంశలపై నిబంధనలు ఖరారయ్యాయి. ఈనెల 23 నుంచి వాషింగ్టన్‌తో భారత్ చర్చలు ఉంటాయని వర్గాలు పేర్కొన్నాయి. ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 500 బిలియన్లకు పెంచే ఆలోచనతో ఇరు దేశాలు ఉన్నట్లు సమాచారం. ఇరు దేశాల చర్చలు చాలా సానుకూలంగా ఉండే అవకాశం ఉందని వార్తలు వినిపిస్తున్నాయి. ఒప్పందంలో వస్తువుల వాణిజ్యం, సేవలు, పెట్టుబడులు, కస్టమ్స్ విధానాలు వంటి వివధ రంగాలకు సంబంధించి దాదాపు 19 విభాగాలు ఉండనున్నాయి. చర్చల కోసం భారత్ నుంచి సీనియర్ ప్రతినిధి బృందం వచ్చే వారం వాషింగ్టన్‌కు వెళ్లనున్నట్లు సమాచారం.

## మోదీకి దాసోహమైంది మీరు కాదా..?

### కేసుల నుంచి తప్పించుకోడానికే బీజేపీతో లోపాయికారీ ఒప్పందం

### కేటీఆర్‌కు మహేశ్ గౌడ్ కౌంటర్



హైదరాబాద్, తెలంగాణ పత్రిక: లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించేందుకే కేటీఆర్ తాపత్రయ పడుతున్నారని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. శనివారం హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన సంచలన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. బీజేపీ పార్టీకి కట్టుబానిసలా కేటీఆర్ పని చేస్తున్నా రని విమర్శించారు. సంఖ్యా బలం లేని బీజేపీ మీ పార్టీ అండ చూసు కొని పోటీ చేస్తోందని తెలిపారు. దొంగల ముఠాలా రాష్ట్రాన్ని పదేళ్లు దోచుకున్న మీరు అవినీతి కేసుల నుంచి తప్పించుకోవడానికి బీజేపీతో లోపాయికారీ ఒప్పందం పెట్టుకున్నారని ఆరోపించారు.

## సౌదీ అరేబియా పర్యటనకు ప్రధాని మోడీ



న్యూఢిల్లీ,ఏప్రిల్ 19:భారత ప్రధాని నరేంద్ర మోడీ రెండు రోజుల పా టు సౌదీ అరేబియా లో పర్యటించనున్నారు. కొద్ది రోజుల క్రితం సౌదీ అరేబియా క్రౌన్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ భారత ప్రధాని మో డీని కలిసినప్పుడు సౌదీ అరేబియాలో పర్యటించాలని ఆహ్వానం పలికారు. దీంతో నరేంద్ర మోదీ 2025 ఏప్రిల్ 22-23 తేదీల్లో సౌదీ అరేబియా పర్యటనకు బయలుదేరనున్నారు. ఈ పర్యటనలో ఇరు దేశాల మధ్య వాణిజ్యం, ఇంధన భద్రత, రక్షణ, మరియు ద్వైపాక్షిక సహకారం వంటి అంశాలపై చర్చలు జరిగే అవకాశం ఉంది.ఇదిలా ఉంటే ఈ పర్యటన కంటే ముందుగా 2016 మరియు 2019లో మోడీ సౌదీ అరేబియాను సందర్శించారు.

## తుఫానులా తిరిగి అధికారంలోకి వస్తాం.. కేటీఆర్



హైదరాబాద్,ఏప్రిల్ 19,తెలంగాణ పత్రిక: రాబోయే ఎన్నికల్లో తుఫానులా బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ సన్నాహక సమావేశంపై గ్రేటర్ హైదరాబాద్ నేతలు, కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అంటేనే మోసమని.. ప్రజలకు అర్థం అయిందని అన్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు వచ్చానా గులాబీ పార్టీదే అధికారమని తెలిపారు. తెలంగాణ బీజేపీ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉన్నా.. ఒకరు సహాయ మంత్రి, ఇంకొకరు నిస్సహాయ మంత్రి అంటూ కామెంట్ చేశారు. వారిద్దరితో రాష్ట్రానికి రూపాయి కూడా ఉపయోగం లేదని అన్నారు. గత పదేళ్ల కాలంలో జీహెచ్ఎంసీ ఎన్నికలతో పాటు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అసెంబ్లీ స్థానాలను బీఆర్ఎస్ క్లీన్ స్వీప్ చేసిందని, హైదరాబాద్ ప్రజల ముందు బీజేపీ, కాంగ్రెస్ డ్రామాలు పని చేయవని అన్నారు. హైడ్రా పేరుతో రేవంత్ సర్కార్ నగరంలో విధ్వంసం సృష్టిస్తోందని.. శని,ఆదివారాల్లో ప్రజలెవరూ కూల్చివేతలపై కోర్టులకు వెళ్లకుండా కూల్చివేతలకు చేపడుతోందని అన్నా రు. ఫలితంగా హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ కుదేలైందని అన్నారు. ఢిల్లీ కి మూ టలు మోసేందుకు మూసీ సుందరీకరణ అంటూ ఫైర్ అయ్యారు.

## వాళ్లంతా నక్సలైట్ల వారసులు..!

### కాంగ్రెస్,బిఆర్ఎస్‌లపై బండి హాట్ కామెంట్స్



హైదరాబాద్,ఏప్రిల్ 19,తెలంగాణ పత్రిక: కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్ చేశారు. శనివారం సాయంత్రం హైదరాబా ద్‌లోని బర్కత్ పురాలో బీజేపీనాయకులతో బండి సంజయ్ భేటీ అ య్యారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు నక్సలైట్ల వారసులని అన్నా రు. ప్రజాస్వా మ్యంలో ఉంటూ ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉంటారా? అని మండిపడ్డారు. 15 నిమిషాలు టైమిస్తే హిందువులను చంపేస్తామన్న మజ్లిస్‌ను గెలిపించేందుకు కుట్ర చేస్తారా? అని సీరియస్ అయ్యారు.మజ్లిస్ మాటలకు హిందూ సమాజమంతా రగలిపోతోందని అన్నారు. విప్‌కు భయపడి ఓటింగ్‌కు దూరమైనా, మజ్లిస్‌కు ఓటేసినా మీ రాజకీయ భవిష్యత్తు ఖతమే అని కార్పొరేటర్లకు సూచించారు. వక్ఫ్‌పై మజ్లిస్ బహిరంగ సభకు కాంగ్రెస్సే కారణమని అన్నారు.

## ఏ ప్రభుత్వం వచ్చినా సన్నబియ్యం రద్దు చేయలేరు: మంత్రి తుమ్మల



ఖమ్మం,ఏప్రిల్ 19,తెలంగాణ పత్రిక: పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతోనే సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించామని, ఏ ప్రభుత్వాలు వచ్చినా ఈ పథకాన్ని రద్దు చేయలేరని వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. తెలంగాణలోని నిరుపేదలకు లబ్ది చేకూర్చే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. అయితే ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్నబియ్యంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించేందుకు ప్రజా ప్రతినిధులు సన్నబియ్యం లబ్దిదారుల ఇళ్లలో భోజనం చేయాలని మంత్రి ఉత్తమ్ పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండల పర్యటన సంధర్భంగా బూడిదంపాడు గ్రామంలో మంత్రి తుమ్మల సన్నబియ్యం లబ్దిదారిని ఇంట్లో భోజనం చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ..రాష్ట్రంలోని 3కోట్ల10లక్షల మందికిఆరుకిలోల సన్నబియ్యం అందజేస్తామని,అందుకు ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చయినా ప్రభుత్వం భరిస్తుందని అన్నారు.

## హరీశ్ రావు హృదయాన్ని కదిలించిన ఓ విద్యార్థిని మాటలు

### మీలాంటి విద్యార్థుల భవిష్యత్ బాగుపడేలా చూస్తాం: హరీశ్ రావు



హైదరాబాద్,ఏప్రిల్ 19,తెలంగాణ పత్రిక: సిద్దిపేట పట్టణంలో విద్యార్థుల కోసం "భద్రంగా ఉండాలి.. భవిష్యత్‌లో ఎదగాలి" అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత రాష్ట్రసమితి (బీఆర్ఎస్) సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు హాజరై విద్యార్థులతో మమేకమయ్యారు. హరీశ్ రావు విద్యార్థులకు భద్రత గురించి, చదువు మీద మక్కువ పెంచుకోవాలనే దిశగా చక్కటి సందేశం ఇచ్చారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు కోసం సమర్పణ భావన పెంచుకోవాలని, ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాజరైన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు మంచి స్పందనను చూపించారు.

## మాకు జీతాలు ఇప్పించండి

# నెలలు గడిచినా అందని కష్ట ఫలితం

### ఆర్థిక ఇబ్బందుల్లో1962 సిబ్బంది




ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్ 19 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్ చేసిన కష్టానికి ఒక్కరోజు కూలి డబ్బులు ఇవ్వకపోతేనే అల్లాడిపోయే కుటుంబాలు,అందులో అరకొర జీతాలు ఆర్థిక స్తోమత లేని మధ్య తరగతి కుటుంబాలు ములుగు జిల్లాలో మూగ జీవాలకు వైద్యం అందిస్తున్న పశు సంచార వాహన సిబ్బంది పరిస్థితి చెప్పలేనిది, తీరనిది మాకు జీతాలు ఇవ్వండి మహాప్రభో అని జీతాలు రాని సంచార వైద్యలు, వాహన సిబ్బంది వేడుకుంటున్నారు. గ సంచార పశు వైద్యురాలు డాక్టర్ అనూష మాట్లాడుతూ పాడి సంపద పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 1962 సంచార పశు వైద్య వాహనాల్లో విధులు నిర్వహిస్తున్న వైద్యులు ,సిబ్బందికి కొన్ని నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నాము అన్నారు. గత ప్రభుత్వం 2017 లో పశువులకు వైద్య సేవలు అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 100 వాహనాలు ఏర్పాటు చేసింది. 1962 సంచార పశు వైద్య వాహనం ద్వారా పశువులకు సకాలంలో వైద్య సేవలు అందించడంతో గ్రామాల్లో పశు మరణాలు తగ్గుముఖం పట్టాయి. ప్రభుత్వం గత ఏడాది 1962 వాహనాలకు ప్రత్యేకబడ్జెట్కేటాయించకపోవడంతో మందుల కొరత ఏర్పడింది ఉన్న మందులతో సిబ్బంది పశువులకు వైద్య సేవలు అందిస్తున్నాము. సిబ్బందికి సకాలంలో వేతనాలు అందడం లేదు. 1962 వాహనాల బలోపేతానికి నిధులు మంజూరు చేసి మందుల కొరత నివారించి సిబ్బందికి సక్రమంగా వేతనాలు చెల్లించాలని మేము కోరుచున్నాము. 2017 వ సంవత్సరం నుండి ఇంతవరకు ఎలాంటి ఇంక్రిమెంట్లు కూడా ఇవ్వలేదని, సమాన పనికి సమాన జీతం ఇవ్వాలని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కూడా మాకు ఎలాంటి నిధులు కేటాయించలేదని వారు కోరారు.లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తామని అన్నారు. పారవేట్ ధనుంజయ్ మాట్లాడుతూ సకాలంలో జీతాలు ఇచ్చి మమ్మల్ని ఆదుకోవాలని అన్నారు. వీరితోపాటు కెప్టెన్ రవితేజ, హెల్పర్ శ్యామ్ లు పాల్గొన్నారు.

## ఈ నెల 27 న ఎల్కతుర్తి లో జరిగే బిఆర్ఎస్

# రజతోత్సవ సభ ను విజయవంతం చేయులి



నర్సంపేట ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక) సన్నాహక సమావేశాన్ని పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ అధ్యక్షతన సమావేశానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఆర్ఎస్ ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు నల్ల మనోహర్ రెడ్డి, మునిగాల వెంకట్ రెడ్డి ...ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి చొరవతో మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు నేతృత్వంలో250 పడకల దవాఖానాగా అప్ గ్రేడ్ చేయటం జరిగింది.. డయాలసిస్ సెంటర్,రక్తనిల్వల కోసం బ్లడ్ బ్యాంక్ కరోనా కష్ట కాలంలో పెద్ది పిలుపుతో రాష్ట్రానికే నర్సంపేట రక్తదాతగా నిలిచింది..పెద్ది చొరవతో నర్సంపేటలో అంతర్గత బీటీ రోడ్లు, సిసి రోడ్లు, మిషన్ భగీరథ పథకం, ద్వారా ఇంటింటికి తాగునీరు సౌకర్యం కల్పించిన ఘనత పెద్ది సుదర్శన్ రెడ్డి కి దక్కుతుంది... 6 గ్యారంటీలు..420 హామీలు..100 రోజుల్లో అమలు చేస్తమన్నరు..మీవి 420 హామీలు కాదు.420 అబద్దాలు..ప్రజలకు క్షమాపణ చెప్పండి..ఆరు గ్యారెంటీలు అమలు చేసేదాకా ప్రజలు,బీఆర్ఎస్ మీ వెంట పడుతూనే ఉంటది..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం ఇచ్చిన హామీలను అమలు చేయలేక మోసం చేస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడం కోసం ప్రజలకు గులాబీ సైనికులుగా మనం అండగా ఉండాలని ఈ సందర్భంగా కోరారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి గులాబీ జెండా ఎగరవేయాలని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ అందించిన సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష అని అన్నారు. ఈ నెల 27 న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు 13 14 వార్డులలో నుండి అధిక సంఖ్యలో ప్రజలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తరలి వచ్చి సభను విజయ వంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.. అనంతరం 13 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు మండల వినోద్ తల్లి మండల కమల హార్ట్ సర్జరీ కాగా వారి ఇంటికి వెళ్ళి పరామర్శించడం జరిగింది....ఈ కార్యక్రమంలో బిఆర్ టి యు జిల్లా అధ్యక్షు లు గోనె యువరాజ్, క్లస్టర్ బాధ్యులు బండి రమేష్, సీనియర్ నాయకులు వాసం సాంబయ్య, 13 మరియు 14 వ వార్డు అధ్యక్షులు ఆబోతు రాజు, నాయిని వేణు చాంద్, మున్సిపల్ మాజీ కోఫ్షన్ మెంబర్ నాయిని సునీత పట్టణ మహిళా అధ్యక్షురాలు వాసం కరుణ పట్టణ ప్రచార కార్యదర్శి మెడిద శ్రీనివాస్ 1 వ వార్డు అధ్యక్షులు కొల్లాపురం రాజేష్, 13 14 వ వార్డు పార్టీ నాయకులు బాల్నె సుభాష్, దండు రాజేష్ మండల వినోద్, మంద అశోక్, దామెర రాజు, గొల్లపెల్లి లింగయ్య, రమేష్, కళాధర్,గాలి శ్రీనివాస్, మద్దెపెల్లి శ్రీనివాస్, కిష్టం వీరప్రతాప్, ఎండి నిజాం, కొండబాతుల సారంగం, గన్నారపు శ్రీనివాస్, జానీ హుస్సేన్, కొండూరి సత్యనారాయణ. వార్డు ప్రజలు పాల్గొన్నారు..

# మెగా జాబ్ మేళాను విజయవంతం చేయండి

**-మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాస్ రావు-బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్**



పాలకుర్తి ఏప్రిల్ 19(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండలం లోని ధర్దేపల్లి,మల్లంపల్లి వావిలాల,ముత్తారం,వల్మిడి గ్రామలలో జాబ్ మేళా పోస్టర్ గ్రామస్తులకు అందించి,ఈ నెల 21 సోమవారం రోజున పాలకుర్తిలో ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని ప్రజలకు వివరించారు.జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని బృందావన్ గార్డెన్ లో మెగా జాబ్ మేళాకు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోగలరు ఈ జాబ్ మేళాకు పాలకుర్తికి 100 పైగా కంపెనీలు రానుండగా, 5 వేలకు పైగా ఉద్యోగాలు కల్పించనున్నట్లు, కనీస వేతనం రూ 15000 వేలు ఉంటుందన్నారు. పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ, బీటెక్, ఫార్మసీ, డిప్లమో అర్హత గల 18 సంవత్సరాలు పైబడిన యువతి, యువకులు అర్హులు.మరిన్ని వివరాలకు 8978790201 ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవాలని సూచించారు.జాబ్ మేళాలో పాల్గొనే యువతి, యువకులు పోస్టర్ పైనున్న క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని,నిరుద్యోగ యువతీ, యువకులు పెద్ద ఎత్తున జాబ్ మేళాలో పాల్గొని సద్వినియోగం చేసుకోగలరు. ఈకార్యక్రమంలో కటారి పాపారావు,మాజీ సర్పంచ్ ఇమ్మడి ప్రకాష్, భానోత్ మహేందర్ నాయక్, తాడం రవి,జోగు గోపి, గర్వందుల మల్లేష్, లకావల సురేష్ నాయక్, కోల నారాయణ, లాకవాత్ వెంకట్ నాయక్,పసుల వెంకట్,రాజ్ కమల్, పోశాల వెంకన్న, ఉరుముద్ల నర్సిరెడ్డి, నల్లపు అశోక్, రాజు,షీలా లింగయ్య, సోమయ్య, చింతకింది ఉపేందర్, ము,మురళీరావు,రవీందర్, కత్తి సైదులు,చెరుకు రాములు,రావుల భీమన్న,దేవన్న, యూత్ నాయకులు, సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో

# పాల్గొన్న గజ్వేల్ మహిళ డిగ్రీ విద్యార్థులు




గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 19, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో శనివారం ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థినులు శంషాబాద్ పరిసరాలలో కర్తల్ అనేటటువంటి గ్రామంలో నిర్వహించిన "యూత్ లీడర్స్ కాన్క్లేవ్ ఫర్ బెట్టర్ ఎర్త్ " అనే కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ (సి .జి .ఆర్) ప్రస్తావన 2010లో ప్రారంభం అయింది అని తెలియజేశారు .ఇందులో 40 స్టాల్స్ అనేటటువంటివి కాలుష్య నివారణ కోసం ఏర్పాటు చేయడం జరిగింది. పోస్టర్ ప్రజెంటేషన్ లో విద్యార్థినిలు పర్యావరణం పరిరక్షణ గురించి వివరించడం జరిగింది. ప్రొఫెసర్ కె.పురుషోత్తం రెడ్డి గారు మాట్లాడుతూ యూనివర్సిటీలన్నీ నాలెడ్జ్ హబ్ గా మారాలి అని తెలియజేశారు. ఆర్టికల్ 15 %ూ% ప్రకారం పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని తెలియజేయడం జరిగింది. అడవులను సంరక్షించి బయో డైవర్సిటీని లేదా జంతు జాలాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉన్నదని తెలియజేయడం జరిగింది. ప్రొఫెసర్ వి.బాలకృష్ణారెడ్డి ముఖ్య అతిథి తెలంగాణ ఉన్నత విద్యా మండలి వారు మాట్లాడుతూ దేశాన్ని పునర్ నిర్మించాలని, భవిష్యత్తు పర్యావరణాన్ని పరిరక్షించే ప్రతి ఒక్కరు సైనికుల్లా పని చేయాలి అని చెప్పడం జరిగింది. 1992లో ఎర్త్ నిర్వహించడం జరిగింది అని చెప్పారు. ప్రస్తుత పర్యావరణాన్ని, భవిష్యత్తు పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత ప్రజలందరి పైన ఉన్నది అని తెలియజేశారు .దక్షిణ భారతదేశంలో తూర్పు కనుమలు అనేటటువంటి ఐదు రాష్ట్రాల లోపల పచ్చదనాన్ని, పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల నుంచి వెళ్లిన15 మంది విద్యార్థినిలు, పోస్టర్ ప్రజెంటేషన్ చేసి పర్యావరణాన్ని ఏ విధంగా సంరక్షించాలి అని తెలియజేశారు . అధ్యాపకులు డాక్టర్ సుజాత మేడమ్, దేవదాసు ,విద్యార్థినిలు పాల్గొని సర్టిఫికెట్ని పొందడం జరిగింది.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో

# పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి దయానంద్




తల్లాడ, ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక)తల్లాడ మండల కేంద్రంలో కల్లూరు రూట్ లో గల ఆర్బి గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు శనివారం నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగాన్ని, రాజ్యాంగ రూపకర్తలను, స్వాతంత్రసమరయోధులను కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపి ప్రభుత్వం చిన్నచూపు చూస్తూ రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న తరుణంలో పేద, మధ్య తరగతి ప్రజలు వారి హక్కులను పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉందని గ్రహించిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కాంగ్రెస్ అధిష్టానం పార్టీ పెద్దలు దేశ ప్రజలకు అండగా ఉండి వారి హక్కులను కాపాడటం కోసం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి నాంది పలికరన్నారు. ప్రజలలో చైతన్యం కల్పించాడానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, వివిధ హెూదాలలో ఉన్న ప్రజాప్రతినిధులు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ లో భాగస్వామ్యమై దేశ ప్రజలను కాపాడాలన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ ఆదేశాలు ఆచరించాలని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ అన్నారు.ఎమ్మెల్యే చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగింది. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, ఖమ్మం జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి , తూము వీరభద్రం, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమాన కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వారసత్వ సంపదను - పరిరక్షించుకోవాలి



వనపర్తి జిల్లా ఏప్రిల్ 19 తెలంగాణ పత్రిక: పెబ్బేరు మండలం, యాపర్ల గ్రామం. ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని యాపర్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పలుస శంకర్ గౌడు, సారధ్యంలో జోగులాంబ గద్వాల జిల్లా కృష్ణానది తీర గ్రామం ప్రాగటూరులోని ప్రాచీన కట్టడాలు, కోట,బురుజులు, ఆలయాలను పాఠశాల, విద్యార్థులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, సందర్శించారు. కోట చారిత్రక నేపథ్యాన్ని, అక్కడి పాలకుల విశేషాలను కొత్తతెలంగాణ సభ్యులు పరిశోధకులు భైరోజు చంద్రశేఖర్, డా.బి.శ్యాంసుందర్ విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులకు తెలియపరిచారు. ప్రాగటూరు నవాబుల కాలంలో ఎంతో వైభవో పేతంగా వెలుగొందిన చారిత్రక కట్టడాలు గుప్తనిధుల వేటగాళ్ళ చేతులలో పడి శిథిలమై పోతుందని దానిని పరిరక్షించు కోవలసిన బాధ్యత అందరి పై ఉందని ప్రధానో పాధ్యాయులు శంకర్ గౌడు పిలుపు నిచ్చారు. తమ పాఠ్యాంశాలలో చదివిన చరిత్రను ప్రత్యక్షంగా చూడడం ఆనందంగా ఉందని విద్యార్థులు సంతోషం వ్యక్త పరచారు. విద్యార్థుల క్షేత్రపర్యటనకు గ్రామస్తులు స్వరాజ్యం బాబురెడ్డి సహకరించినందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు వారికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేష్, ఈశ్వర్ రెడ్డి మైనోద్దీన్'లు పాల్గొన్నారు.

## మహిళలు తమ హక్కుల

# సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలి

### ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ



చేర్యాల, ఏప్రిల్ 19 ( తెలంగాణ పత్రిక):హక్కుల సాధన కోసం మహిళలు ఐక్యంగా ఉద్యమించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా "రాష్ట్ర ప్రధాన కార్యదర్శిమల్లులక్ష్మీపిలుపునిచ్చారు, అంబేద్కర్, పూలే జయంతు లను పురస్కరించుకొని ఐద్వా రాష్ట్ర కమిటీ ఆద్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళా హక్కుల పరిరక్షణ బస్సు యాత్ర చేపట్టారు ఈరోజు ఈ యాత్ర చేర్యాల పట్టణ కేంద్రానికి చేరుకున్న సందర్భంగా స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద. ప్రజాసంఘాల నాయకులు ఆ బస్సు యాత్ర కు ఘనంగా స్వాగతం పలికారు, యాత్ర బృందం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో రాష్ట్రఅధ్యక్షురాలు అరుణ జ్యోతి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే అశాలత, రాష్ట్ర కమిటీ సభ్యురాలు సాయి లీల ,సిద్దిపేట జిల్లా కార్యదర్శి అత్తిని శారద, జిల్లా కమిటి సభ్యురాలు బద్దిపడగ పరమేశ్వరి, ఇప్పకాయల శోభ, బండకింది సరిత, మనస్విని, తాడూరు శోభ, తాడురి కవిత, గీకురి చంద్ర కళా, సార్ల జ్యోతి,గికురి చంద్రకళ, దొగ్గేల కనక లక్ష్మీ, కమలాపురం కనకావ్వ, నక్కల లావణ్య, నరెడ్ల లక్ష్మి, ప్రజా సంఘాల నాయకులు నక్కల యాదవ రెడ్డి,శెట్టిపల్లీ సత్తిరెడ్డి,కొంగరి వెంకట్ మావో, బండకింది అరుణ్ కుమార్, తాడురి రవీందర్ ,రాళ్లబండి నాగరాజ, ఎర్రబోస్ అశోక్, బోయిని మల్లేశం, మెర్గోజ్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## మానవ మనుగడకు స్ఫూర్తిగా

# నిలుస్తున్న ఏసుక్రీస్తు బోధనలు

### - ఏసు ప్రభువు పుట్టుక ప్రపంచ శాంతికి దోహదం- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి



గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 19,(తెలంగాణ పత్రిక):మానవాళి మనుగడకు ఏసుక్రీస్తు బోధనలు స్ఫూర్తిగా నిలుస్తున్నట్లు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో శనివారం ఉదయం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఇందిరా పార్కు చౌరస్తా నుండి ప్రజ్ఞాపూర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏసుక్రీస్తు పుట్టుక లక్ష్యం మానవుడిని పాపాల నుండి విముక్తి చేయడం, సర్వ మానవుల పాపాలను తనపై వేసుకొని సిలువతో మృతి చెంది ఆదర్శంగా నిలిచినట్లు చెప్పారు. ఏసుక్రీస్తులోని సేవా భావం, నిష్కల్మషత్వం, త్యాగనిరతి, ప్రేమానురాగం, క్షమించే తత్వం మానవాళికి మార్గదర్శకంగా నిలిచినట్లు గుర్తు చేశారు. ముఖ్యంగా ఏసుక్రీస్తు విశ్వవ్యాప్తం పొంది, సార్వభౌమత్వ స్థానం పొందినట్లు చెప్పారు. అయితే సృష్టికి మూలమైన ఏసు ప్రభువు తన పునరుద్ధానం ద్వారా కొత్త సృష్టికి మూలంగా నిలిచినట్లుస్పష్టం చేశారు. కాగా పాప ప్రక్షాళన కోసం దేవుని బిడ్డగా జన్మించిన ప్రభువు తన జీవితాన్ని త్యాగం చేయగా, ఏసుక్రీస్తు జన్మించిన బెత్లెహేమ్, జెరూసలాం పవిత్ర స్థలంగా రూపుదిద్దుకున్నట్లు చెప్పారు. క్రీస్తుపై నమ్మకం ఉంచడం ద్వారా నిత్య జీవనంలో నిత్య ఆనందం పొందవచ్చని ప్రజల నమ్మకం, భావనగా ఉన్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రూబెన్, బాపురెడ్డి, ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మైనార్టీ సెల్ జిల్లా నేత సమీర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్, నేతలు కరుణాకర్ రెడ్డి, నర్సింహారెడ్డి, డాక్టర్ వహీద్, రమేష్ గౌడ్, శ్రీనివాస్, శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి, సురేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతరావు పల్లి లో ఘనంగా

# ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు



గజ్వేల్ రూరల్, ఏప్రిల్ 19, (తెలంగాణ పత్రిక):అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి అన్నారు.శనివారం గజ్వేల్ మండలం అనంతరావుపల్లి గ్రామంలో శ్రీ దుర్గా మాత, ఎల్లమ్మ తల్లి, మహంకాళి అమ్మ తల్లి, మత్తడి పోచమ్మ తల్లి, నాభి శిల ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న టిపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు, గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి మాట్లాడుతూ, అందరికీ అమ్మవారి కరుణాకటాక్షాలు ఉండాలని, అనంతరావుపల్లి గ్రామంలో అత్యంత సుందరంగా గ్రామ దేవతల ఆలయం నిర్మించడం అభినందనీయమని ఇంత చక్కటి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. సకాలంలో వర్షాలు పడి పాడి పంటలకు గిట్టుబాటు ధర వచ్చి రైతులంతా సుభిక్షంగా ఉండాలని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో తీగుల్ తాజా మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు, కప్ప భాస్కర్, దామనమైన మల్లేశం యాదవ్, దావుగారి యాదం, దావుగారి కిషన్, బైరాం రమేష్,దార మల్లేశం, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, సయ్యద్ బాబా, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## టెలికాంలోకి మస్క్ ప్రవేశం ఉత్థానమా! పతనమా?

అమెరికన్ కుబేరుడు ఎలాన్ మస్క్ తాజాగా ఒక ప్రకటన చేస్తూ భారతదేశంలోని (రిలయన్స్) జియో, భారతి ఎయిర్‌టెల్ కంపెనీలతో తన స్పేస్–ఎక్స్, స్టార్ లింక్ కంపెనీ వాణిజ్య భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకొనున్నదని ప్రకటించాడు. ఈ ప్రకటన అనేక సందేహాలు రేకెత్తిస్తున్నది. ఇందులో రెండు ప్రధానమైన ప్రశ్నలు ఇమిడి ఉన్నాయి.
1. టెలికాం రంగంలో మరింత గుత్తాధిపత్యానికి దారి తీయనున్నదా?
2. అంతరిక్ష స్పెక్ట్రమ్‌ను వేలం వెయ్యకుండా స్టార్‌లింక్ కంపెనీకి కట్టబెట్టడం నిబంధనలను అతిక్రమించడం కాదా? అన్నిటికీ మించి కీలకమైన ఈ వనరును ఈ రకంగా వాణిజ్య కార్యకలాపాలకు కట్టబెట్టడం దేశ భద్రతకు, జాతీయ ప్రయోజనాలకు భంగం కాదా? ఈ ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి. టెలికాం రంగంలో జియో, ఎయిర్ టెల్ కంపెనీలే ఇప్పుడు దాదాపు 75 శాతం వాటా కలిగి ఉన్నాయి. తాజాగా ఈ రెండు కంపెనీలతో స్టార్ లింక్ భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకోవడం ద్వారా మార్కెట్‌పై ఈ కంపెనీల గుత్తాధిపత్యం మరింత బలపడనున్నది. వొడా ఫోన్, బి.ఎస్.ఎన్.ఎల్ కంపెనీలు పై రెండు కంపెనీలకు ఎంత మాత్రం పోటీ ఇచ్చే పరిస్థితిలో లేవు. ఇలాంటి నేపథ్యంలో అంతరిక్ష స్పెక్ట్రమ్‌ను కేంద్ర ప్రభుత్వమే రెండు కంపెనీలకు ప్రాధాన్యతా కేటాయింపులు చెయ్యడం ద్వారా మార్కెట్‌లో ఆ రెండు కంపెనీలు మరింత బలపడడానికి నేరుగా సహకరించడం చట్టబద్ధమేనా? దీని మూలంగా వినియోగదారుల ప్రయోజనాలు దెబ్బతినవా? ఈ ఒప్పందం అమలయితే కీలకమైన కమ్యూనికేషన్ సేవల కోసం దేశంలోని రెండు ప్రధాన టెలికాం కంపెనీలు అమెరికన్ కంపెనీ మీద ఆధారపడాల్సి వస్తుంది. ఇది టెలికాం రంగంలో మన వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తిని దెబ్బ తీసుకోవడం కాదా? స్వతంత్రంగా వ్యవహరించాల్సిన ప్రభుత్వమే ఈ ఒప్పందం కుదుర్చుకోవడానికి సాధనంగా మారడం, కీలకమైన కమ్యూనికేషన్ల రంగాన్ని ఒక విదేశీ సంస్థకు అప్పచెప్పడం మోడీ ప్రభుత్వానికే చెల్లింది. 'స్టార్ లింక్ కంపెనీ వాటా స్వల్పమే కదా, అట్లాంటప్పుడు టెలికాం రంగం మీద దాని అధిపత్యం ఎలా ఏర్పడుతుంది?' అని కొంతమంది అడ్డు సవాళ్ళు విసురుతున్నారు. స్టార్‌లింక్ కంపెనీ వాటా ఎంత తక్కువయినా ఉపగ్రహాలకు 'ఫీడ్' చేసేది ఆ కంపెనీయే కాబట్టి మొత్తం కమ్యూనికేషన్ల వ్యవస్థ మీద దాని నియంత్రణ ఉంటుంది. ఇహ ఇప్పుడు స్పెక్ట్రమ్ విషయానికి వద్దాం. 2జి స్పెక్ట్రమ్ లైసెన్సులను జారీ చేసినప్పుడు అది దేశంలోనే అతి పెద్ద కుంభకోణంగా చర్చ నడిచింది. స్పెక్ట్రమ్ అనేది కేవలం టెలికాం రంగానికే కాదు. టెలివిజన్ సేవలకు కూడా అత్యంత కీలకమైనది. స్పెక్ట్రమ్ అంటే విద్యుత్ అయస్కాంత క్షేత్రం అని మనం చిన్నప్పుడు స్కూలు పాఠ్యపుస్తకాల్లో చదువుకున్నాం. ఈ విద్యుత్ అయస్కాంత క్షేత్రంలో రేడియో తరంగ దైర్ఘ్యాలు, కాంతి, ఎక్స్–రే, గామా కిరణాలు ఇమిడి ఉంటాయి. ఎక్స్‌రే, గామా కిరణాలను 'మెడికల్ ఇమేజింగ్'లో వినియోగిస్తారు. టెలికాం రంగంలో 2జి నుండి 5జి సేవల వరకు రేడియో తరంగ దైర్ఘ్యాల మీద ఆధారపడాలి. ఇది 900 మెగా హెర్ట్జ్‌లు (హెర్ట్జ్ అంటే సెకను కాలంలో సంభవించే తరంగ దైర్ఘ్యాలు). అయితే 2జి సేవలకు, ఆపై క్రమంగా 5జి సేవలకు 26 గిగా హెర్ట్జ్‌లు అవసరం. ఆనాడు కేంద్ర కమ్యూనికేషన్లు, టెలికాం శాఖా మంత్రిగా ఉన్న ఎ. రాజా 2జి స్పెక్ట్రమ్‌ను వేలం పాట ద్వారా వివిధ కంపెనీలకు కేటాయించారు. అయినప్పటికీ ఈ కేటాయింపులలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలతో సుప్రీం కోర్టులో కేసులు నడిచాయి. ఈ కేసులను విచారించిన సుప్రీం కోర్టు "అత్యంత అరుదైన ప్రకృతి వనరు అయిన స్పెక్ట్రమ్ కేటాయింపులు పారదర్శకంగా, బహిరంగ వేలంలో అమ్మాల"ని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదనంతరం కేటాయించిన 3జి, 4జి, 5జిలు సుప్రీం ఆదేశాలకు లోబడి వేలంపాట ద్వారా కేటాయించారు. గత ఏడాది మే నెలలో మోడీ ప్రభుత్వం పరిపాలనా పద్ధతి ద్వారా స్పెక్ట్రమ్ కేటాయించాలని చేసిన ప్రయత్నాన్ని సుప్రీం కోర్టు నిలవరించింది. స్పెక్ట్రమ్‌ను వాణిజ్య సేవలు అందించడానికి వినియోగిస్తున్నారు కాబట్టి దానిని వేలంలో అమ్మి తీరాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అలాంటిది ఇప్పుడు సుప్రీం ఆదేశాలను ఉల్లంఘించి మోడీ ప్రభుత్వం స్పెక్ట్రమ్‌ను వేలంపాట ద్వారా కాకుండా జియో, ఎయిర్‌టెల్ కంపెనీలకు ఎలా కేటాయించింది? ఇంకా ఆసక్తికరమైన అంశం ఏమిటంటే గతంలో ఇదే జియో, ఎయిర్‌టెల్ కంపెనీలు ఉపగ్రహ ఆధారిత కమ్యూనికేషన్ సేవల్లో ఎలాన్ మస్క్ స్టార్‌లింక్ కంపెనీ ప్రవేశాన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి. జియో కంపెనీ స్పెక్ట్రమ్‌ను బహిరంగ వేలం ద్వారా అమ్మాలని కోరింది. ఎయిర్‌టెల్ కంపెనీ మాత్రం పరిపాలనా పద్ధతిన కేటాయింపుకు అంగీకరించింది. కానీ స్టార్‌లింక్ కంపెనీ కోరుతున్నట్లు ఇరవయ్యేళ్ళ కాలానికి కాకుండా ఐదేళ్ళ కాలానికే కేటాయింపులు పరిమితం కావాలని కోరింది. ఇప్పటికే జియో, ఎయిర్‌టెల్ కంపెనీలు వేర్వేరు కంపెనీలతో ఉపగ్రహ స్పెక్ట్రమ్ సేవల కోసం ఒప్పందాలు కుదుర్చుకుని ఉన్నాయి. జియో కంపెనీ లగ్జెంబర్గ్ లోని యస్.ఇ.యస్ కంపెనీతో ఎయిర్‌టెల్ కంపెనీ ఇ.యు టెలిశాట్ వన్ వెబ్ కంపెనీతో కుదుర్చుకున్న ఒప్పందాలకు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని అంతరిక్ష విభాగం ఐ.ఎన్–స్పేస్ ఇ ఆమోద ముద్ర కూడా వేసింది. తాజాగా ఈ రెండు భారతీయ కంపెనీలు స్టార్‌లింక్‌తో కుదుర్చుకున్న ఒప్పందాలలో స్పెక్ట్రమ్ వినియోగ రుసుం ఎంత చెల్లించనున్నాయనే అంశం గోప్యంగా ఉండిపోయింది. యస్.ఇ.యస్, వన్‌వెబ్ కంపెనీల కన్నా తక్కువ రుసుముకి స్టార్‌లింక్ తన సేవలు అందిస్తుందా లేక హై–స్పీడ్ ఇంటర్నెట్ సేవలు అందిస్తున్నామనే పేరిట ఎక్కువ రుసుము వసూలు చెయ్యనున్నదా అనేది స్పష్టం చెయ్యాల్సిన అవసరం ఉన్నది. 2–జి స్పెక్ట్రమ్ కేసులో సుప్రీంకోర్టు వేలంపాట పోటీలో మాత్రమే స్పెక్ట్రమ్‌ను అమ్మాలని తీర్పు ఇచ్చింది కాబట్టి స్టార్ లింక్‌తో కుదుర్చుకున్న ఒప్పందంలో స్పెక్ట్రమ్ సేవలకు చెల్లించాల్సిన రుసుము ఎలా నిర్ణయించారు? ఎంతని నిర్ణయించారు? ఈ రుసుము ఇప్పటికే ఆ సేవలు అందించడానికి సిద్ధపడిన కంపెనీ వసూలు చేసే రుసుము కన్నా తక్కువగా ఉన్నదా లేదా అనేవి తేల్చాల్సిన బాధ్యత మోడీ ప్రభుత్వం మీద ఉన్నది. ఉపగ్రహ కమ్యూనికేషన్ల వ్యవస్థలో ఇతరత్రా అంశాలు కూడా ఇమిడి ఉన్నాయి. అంతరిక్ష ఆధారిత ఇంటర్నెట్ సేవలను (శాట్‌కారు) స్థిర కక్ష్యలో ఉన్న ఉపగ్రహాలు అందిస్తాయి. ఇవి అంతరిక్షంలో భూపరిభ్రమణ వేగంతో సమానమైన వేగంతో తిరుగుతూ విస్తారంగా శాట్‌కారు సేవలు అందిస్తాయి. ఒకవేళ అంతరిక్షంలో ఉన్న ఉపగ్రహానికి భూమికి మధ్యన సాపేక్షంగా కదలిక ఏదన్నా ఏర్పడితే అప్పుడు వినియోగదారులకు అంతరాయం లేకుండా ఇంటర్నెట్ సేవలు అందించడానికి ఆ ఉపగ్రహంతో అనుసంధానంగా మరిన్ని ఉపగ్రహాలు నెలకొల్పాల్సిన అవసరం ఏర్పడుతుంది. వీటినే 'లో ఎర్త్ ఆర్బిట్ శాటిలైట్ (ఎల్.ఇ.ఓ) లు అంటారు. అంటే భూమికి అతి దగ్గరలో ఉన్న కక్షలో తిరుగాడే ఉపగ్రహాలు అన్నమాట. వీటి ద్వారానే అత్యధిక ప్రాంతాలకు టెలికాం సేవలు, బ్రాడ్‌బాండ్ సేవలు అందిస్తుంటారు. స్పేస్ ఎక్స్–స్టార్ లింక్ కంపెనీకి ఇలాంటి ఎల్.ఇ.ఓలు సుమారు 7000 పై చిలుకు ఉన్నాయి. త్వరలోనే మరిన్ని ఉపగ్రహాలను జత చెయ్యనున్నది. అంతరిక్షంలో ఏ దేశం, ఏ కంపెనీ, ఎంత కక్ష్య ప్రాంతాన్ని వాడుకోవచ్చు అనే విషయమై ఇప్పటి వరకూ ఎలాంటి నియంత్రణ కానీ, అంతర్జాతీయ ఒప్పందాలు కానీ లేవు. ఎవరి శక్తి మేరకు వాళ్ళు ఆక్రమించుకోవడానికి అవకాశం .

# పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రథమ లక్ష్యం...

## - పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్...-
## పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా ముఖ్యమంత్రి సహాయనిధి నిధులు అందిస్తామన్న ఎమ్మెల్యే నాగరాజు



వర్ధన్నపేట, ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక) ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ పేదలకు పెన్నిదని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అన్నారు. ఈ రోజు పర్వతగిరి మండలానికి సంబంధించిన 49 మంది లబ్దిదారులకు రూ.15,22,500 మరియు సిఎం రిలీఫ్ ఫండ్ మరియు 97 మంది లబ్దిదారులకు 97 లక్షల 11వేల 252 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను పర్వతగిరి మండల కేంద్రం లోని ఎమ్మార్వో కార్యాలయం నందు లబ్ధిదారులకు అందించారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ఈ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అనారోగ్యానికి గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆపన్న హస్తం అందిస్తుందని వెల్లడించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కళ్యాణలక్ష్మి పథకంలో భాగంగా నూతన వధూవరులకు ఆర్థిక సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ పథకం ప్రారంభించబడిందని అన్నారు. పేదింటిఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఉన్నదని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు.వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు.పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గత ప్రభుత్వ హయాంలో మిగిలిపోయిన సీఎం సహాయ నిది చెక్కులను సైతం తీసుకు వచ్చి పంపిణి చేయడం జరుగుతుందన్నారు. క్యాంప్ కార్యాలయం కు వచ్చిన ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు.కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు.సన్న వడ్లు పండించిన రైతులకు పద్ధతి ధరతో పాటు 500 రూ.. బోనస్ అందిస్తూ ఏ రాష్ట్రంలో లేని విధంగా తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న కుటుంబాలకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తున్న గొప్ప ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్నారు.అలాగే పర్వతగిరి మండల పరిధి లోని జమాల్ పురం గ్రామంలో మొదటి విడతగా లక్ష రూపాయలు జమ



కావడం జరిగిందన్నారు.పర్వతగిరి మండలం కేంద్రంలో 30 పడకల ఆస్పత్రి తీసుకొచ్చేందుకు కృషి చేస్తానన్నారు.నిరుదోగ్య యువతకోసం రాజీవ్ యువ వికాసం పథకం రాష్ట్ర ప్రభుత్వం అమ్మల్లోకి తీసుకు వచ్చిందన్నారు. పర్వతగిరి మండలం లో ఇప్పటివరకు సుమారు 2500 వరకు అప్లికేషన్ వచ్చాయి అన్నారు.అలాగే మీకు ఏ సమస్య ఉన్న సుదూర ప్రాంతాల నుంచి నా దగ్గరికి రాకుండా నా డయల్ యువర్ ఎమ్మెల్యే టోల్ ఫ్రీ నెంబర్ 8096107107 నెంబర్ కి ఫోన్ చేసి మీ సమస్య చెప్తే త్వరలోనే పరిష్కార దిశగా ముందుకు వెళ్తామన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలో మీ కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ మన వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యంగా ముందుకు వెళ్తున్నమన్నారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, చౌటపల్లి , కల్లెడ పాక్స్ చైర్మన్ గొర్రె దేవేందర్, మనోజ్ గౌడ్, డైరెక్టర్లు, స్థానిక మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోతు భాస్కర్ నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు మాసాని సువార్త, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గౌడుగు వినయ్ మండల, గ్రామ, స్థాయి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, ఎమ్మార్వో, ఎంపీడీవో, తదితరులు పాల్గొన్నారు....

## సదాశివపేట మండల బిఅర్ఎస్ ముఖ్య నేతలతో ఎమ్మెల్యే సమావేశం

సదాశివపేట,ఏప్రిల్ 19,(తెలంగాణ పత్రిక ) బిఆర్ఎస్ రజతోత్సవం సందర్భంగా ఈనెల 27వ తేదీన వరంగల్ లో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పిలుపునిచ్చారు. .. సదాశివపేట పట్టణ శివారులో సదాశివపేట మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలకు కేసీఆర్ బహిరంగ సభకు దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ... కేసీఆర్ బహిరంగ సభ సమయాన్ని వివరరిం గ్రామ మండల స్థాయిలో బిఆర్ఎస్ రజతోత్సవ సభ వాల్ పోస్టర్లు అంటించాలని కోరారు... ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమ కార్యాచరణ దిశానిర్దేశం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పెద్దగోల్ల ఆంజనేయులు, అరిఫోద్దీన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు గడీల సుధీర్ రెడ్డి, మల్ల గౌడ్, మాజీ ఎంపీపీ కృష్ణయ్య, లక్ష్మారెడ్డి,యువత అధ్యక్షులు నరేష్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సుధాకర్, మహిళా అధ్యక్షురాలు అల్లం లలిత, మైనార్టీ అధ్యక్షులు నిజాముద్దీన్, బి ఆర్ ఎస్ వి నియోజకవర్గ ఇన్చార్జ్ పెద్దగొల్ల శ్రీహరి, తాజా మాజీ ఎంపిటిసిలు



మాధవరెడ్డి,సంతోష్ గౌడ్, రాములు, మన్నెభాస్కర్, రవి,సర్పంచులు తాజా మాజీ సర్పంచ్లు శ్రీనివాస్, నల్లుల కుమార్,హనుమంత్ రెడ్డి, శేఖర్, మాణిక్,కరుణాకర్,సంగమేశ్వర్, రాములు,నాగేష్,అంజన్న,నాయకులు శివకుమార్ , జానీమియా, చోటు మియా, లక్ష్మణ్, మల్లేశం,బసవరాజ్, శ్రీశైలం,మన్సూర్ బాబుమియా,యాదయ్య, సురెడ్డి వీరయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## సుధాకర్ రెడ్డిని ఘనంగా సన్మానించిన జర్నలిస్టులు



డోర్నకల్ ఏప్రిల్ 19(తెలంగాణ పత్రిక)ఆత్మ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డిని టియుడబ్ల్యూజె (ఐజెయు) కురవి, సీరోలు మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం కురవి మండల కేంద్రంలోని సీపీఐ నియోజకవర్గ కార్యాలయంలో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) జర్నలిస్ట్ సంఘం జిల్లా అధ్యక్షులు సి. హెచ్ శ్రీనివాస్, కురవి మండల అధ్యక్షులు గుంటి సురేష్, దాడుల నియంత్రణ జిల్లా కమిటీ కో కన్వీనర్ బేతమళ్ళ సహదేవ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పూర్ణ చందర్ రావు, సీరోలు మండల కోశాధికారి చల్ల వేణు, కమిటీ నాయకులు కొప్పుల శ్రీనివాస్, పర్శబోయిన మహేష్, సీపీఐ కురవి పట్టణ కార్యదర్శి తురుక రమేష్, సీపీఐ నాయకులు బుర్ర సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి...

### -ప్రధానోపాధ్యాయుడు వీరారెడ్డి



నంగునూరు ఏప్రిల్ 19(తెలంగాణ పత్రిక): విద్యార్థులు చిన్నతనం నుండే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ఆ లక్ష్య సాధనకు కృషి చేయాలని గట్లమల్యాల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరారెడ్డి సూచించారు. గట్లమల్యాల ప్రాథమిక పాఠశాలలో శనివారం ఐదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాల్యదశ నుండే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుకావాలని చెప్పారు. చక్కటి క్రమశిక్షణ అంకితభావంతో చదివి జీవితంలో అత్యున్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు మెరుగు వెంకటి మాట్లాడుతూ విద్యార్థులు గురువులను పెద్దలను గౌరవిస్తూ చక్కటి నడవడికను అలవర్చుకొని సమాజంలో గుర్తింపు పొందాలని చెప్పారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ బత్తుల రాణి మాట్లాడుతూ విద్యార్థులు టీవీ, మొబైల్ ఫోన్ వంటి ప్రసార మాధ్యమాలకు, మత్తు పదార్థాలకు బానిస కాకుండా చక్కగా చదువుకొని తల్లిదండ్రులు తమపై పెంచుకున్న ఆశలను నెరవేర్చాలని కోరారు. ఐదవ తరగతి విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలలో తాము ఎన్నో విషయాలను నేర్చుకున్నామని చెప్పారు. ఉపాధ్యాయులు ఎంతో ఆత్మీయతతో తమకు విద్యాబుద్ధులు నేర్పించారని తెలిపారు. ఎన్నో అనుభవాలను అనుభూతులను అందించిన పాఠశాలను ఉపాధ్యాయులను జీవితకాలంలో మరచి పోలేమన్నారు పాఠశాలను విడిచి వెళ్లడం తమకు చాలా బాధకరంగా ఉందన్నారు. ఈ సమావేశంలో విద్యార్థులు ఆట పాటలతో అలరించారు. విద్యార్థులకు వీడ్కో లు జ్ఞాపికలను అందజేశారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు గడీల శ్రీకాంత్, అన్నపూర్ణ, లావణ్య, శృతి పాల్గొన్నారు.

## పర్వతగిరి మండల మాజీ యంపిటిసి ఫోరం అధ్యక్షులు దబ్బేట యాలద్రి బీజేపీ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరిక



వర్ధన్నపేట, ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక)పర్వతగిరి మండలం చింత నెక్కొండ గ్రామ మాజీ యంపిటిసి మరియు పర్వతగిరి మండల మాజీ యంపిటిసి ఫోరం అధ్యక్షులు దబ్బేట యాలద్రి బీజేపీ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరిక పర్వతగిరి మండల నాయకత్వం ఆధ్వర్యంలో చింత నెక్కొండ గ్రామ సర్పంచ్ సుష్మా మహేష్ గారు గులాబీ కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు. కల్లెడ సొసైటీ చెర్మెన్ మోటపోతుల మనోజ్ గౌడ్., ఏనుమాముల మాజి డైరెక్టర్ బొయినపెల్లి యుగంధర్ రావు. రైతు బంధు జిల్లా నాయకులు చింతపట్ల సోమేశ్వరరావు. మాజీ రైతు బంధు మండల అధ్యక్షులు చిన్నపాక శ్రీనివాస్. మాజీ ఎంపీటీసీ మాదుగుల రాజు. చింత నెక్కొండ మాజి ఉప సర్పంచ్ ధన్ రొజ్ దేవేందర్. పర్వతగిరి మండల సోషల్ మీడియా బొట్ల భాస్కర్ నాగుల బాబు. చేదురి తిరుపతి. దబ్బుట నరేష్ రంగు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు విశ్వ హిందూ పరిషత్ ధర్నా

సంగారెడ్డి ఏప్రిల్ 19(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...పశ్చిమ బెంగాల్లో హిందువులపై దాడికి నిరసనగా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అలాగే ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు కలిసి శనివారం ధర్నా నిర్వహించారు. రాష్ట్ర నాయకులు సుభాష్ చంద్ర మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్లో హిందువులపై దాడి చేయడం సిగ్గుచేటు అని తెలిపారు. ఇలాంటి దాడులను చూసుకుంటూ పోతే వారు విచిత్రమైన పరిస్థితి తీసుకొస్తారని ఏ ఒక్క దాడి జరిగినా మనము ఊరుకునేది లేదని దాడికి ప్రతి దాడి చేసి తీరాలని ఆయన తెలిపారు. దాడులు జరగకుండా వాళ్లు దాడులు చేశారని మనం చేస్తే బాగుండదని మేము సానుకూలంగా ధర్నాలతో నిరసనలు తెలుపుతున్నామని ఆయన తెలిపారు. హిందువులపై దాడి చేయడం నాయకులకు ఏమాత్రం తెలవకుండా ఉంటుందా అని తెలిసినా తెలవనట్టుగా ఉ



ంటున్నారని ఆయన మాట్లాడారు. హిందువులకు ఎక్కడ ఏమి జరగకుండా ఉండాలని దాడి చేయడం సిగ్గుచేటని ఆయన ధర్నాలో తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు మరియు బిజెపి నాయకులు రాజేశ్వరరావు దేశ్పాండే పవన్ లు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేసిన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

సదాశివపేట,ఏప్రిల్ 19, (తెలంగాణ పత్రిక) ఈరోజు సదాశివపేట పట్టణంలో 18 వ వార్డుకు చెందిన పోల శ్యామల కి చెక్కు పంపిణీ చేసిన నిర్మల జగ్గారెడ్డి గారు. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ రామ్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, మాజీ కౌన్సిలర్ శంకర్ గౌడ్,గుండు రవికుమార్, 18 వ వార్డు ఇన్చార్జి బిట్ల ప్రేమ్ కుమార్, చిరంజీవి, శరత్ చంద్ర, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



## ఉచిత కరెంటు తో ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్న బిల్ కలెక్టర్లను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 19): పేరం మల్లయ్య మాల వారియర్స్ మహానాడు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత కరెంటుతో డిస్కం పరిధిలో పనిచేస్తున్న బిల్ కలెక్టర్లు తీవ్ర ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్న బిల్ కలెక్టర్ నీ ఆదుకోవాలనిపేరం మల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు ఉచిత కరెంటు పథకం పేదలకు ఎంతో ఉపయోగపడుతుంది కానీ కమిషన్ల పద్ధతిలో పనిచేస్తున్న వారికి ఉచిత కమిషన్లు రాక నెలల తరబడి సేవలందిస్తున్నప్పటికీ సరైన జీతాలు లభించక వారి జీవితాలు అస్తవ్యస్తంగా మారాయి ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కమిషన్లపై ఆధారపడి జీవనం సాగిస్తున్న కుటుంబాలను రోడ్డున పడకుండా తగు చర్యలు తీసుకోవాలని పేరం మల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు ఎంతో భక్తిశ్రద్ధలతో 40 రోజులు ఉపవాసం ఉండి



రేపు ఇష్టర్ పండగ జరుపుకుంటున్న ఖమ్మం జిల్లా క్రైస్తవ ప్రజలందరూ ఇష్ట ర్ శుభాకాంక్షలు తెలియజేశారు పేరం మల్లయ్య మాల మహానాడు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి

## ఘనంగా రన్ ఫర్ జీసస్



రాయికోడ్ (తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 19 రాయికోడ్ మండలంలోని అన్ని సంఘాల క్రైస్తవులు, యువకులు ఘనంగా రన్ ఫర్ జీసస్ బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం నాడు రాయికోడ్ చౌరస్తా నుండి రాయికోడ్ మండల కేంద్రం వరకు ఏసుక్రీస్తు ప్రభువు వారి పునరుద్ధానాన్ని, అందరిని సమానంగా చూడాలని, ప్రేమ, కరుణ భావాలతో మెలగాలనే ఏసు క్రీస్తు సందేశాన్ని చాటిచెబుతూ శాంతియుతంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో , వివిధ గ్రామాల పాస్టర్లు మరియు క్రైస్తవులు యువకులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి యువజన నేత నిమ్మ నిఖిల్ రెడ్డి



చేర్యాల, ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక)ఈదురు గాలులతో కురిసిన అకాలవర్షం కారణంగా చేతికి వచ్చిన వరి పంట నష్టపోవడం వల్ల రైతులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారని యువజన నేత నిమ్మ నిఖిల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పంటలు పరిశీలించి పంట నష్టం అంచనా వేసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని నిఖిల్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చేర్యాల, మద్దూర్,కొమురవెల్లి, దూల్మిట్ట మండలంలోని పలు గ్రామాలలో శుక్రవారం కురిసిన భారీ వర్షంతో దెబ్బతిన్న పంటపొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఎకరాకు రూ.30వేలు నష్టపరిహారం అందించాలని కోరారు. పంటనష్టం కారణంగా రైతులు చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న అయిత పరంజ్యోతి

### షటిల్ బ్యాట్స్, షటిల్ నెట్, షటిల్ కాక్స్ అందజేసిన పరంజ్యోతి





మెదక్ జిల్లా చేగుంట మండల్ ఏప్రిల్ 19( తెలంగాణ పత్రిక ) మెదక్ జిల్లా, చేగుంట పట్టణ కేంద్రంలో గల ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి , యువకులకు షటిల్ బ్యాట్స్, నెట్, కాక్స్ అందజేసి ప్రోత్సహించినారు. అయిత పరంజ్యోతి మార్చి 26 తన పుట్టినరోజు నాడు విష్ణు ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో మాకు షటిల్ బ్యాట్స్, నెట్, కాక్స్ ఇవ్వగలరని కోరగా, సరే అని మాట ఇచ్చినారు. తన మాట ప్రకారం విష్ణు అండ్ ఫ్రెండ్స్‌కి శుక్రవారం నాడు షటిల్ బ్యాట్స్ నెట్ కాక్స్ అందజేసినారు. అలాగే పరంజ్యోతికి శాలువా కప్పి సన్మానించినారు. విష్ణు మాట్లాడుతూ మేము అడిగిన వెంటనే కాదనకుండా మాకు అందజేసి నందుకు పరంజ్యోతికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పరంజ్యోతి అందరితో కలిసి షటిల్ గేమ్ అందరితో ఆడినారు. ఈ కార్యక్రమంలో అయిత పరంజ్యోతి తో పాటు, టైలర్ శ్రీను, ఆవుసుల కృష్ణ, సిద్ధిరాములు, మనోహర్, న్యాలపల్లి సతీష్, విష్ణు, ప్రశాంత్ కుమార్, ప్రవీణ్ కుమార్, ప్రకాష్, రాజు, సురేష్, నరేష్, మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మన ప్రియతమ నాయకుడు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు

మెదక్ జిల్లా చేగుంట మండలం ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక) చేగుంట కేంద్రంలో గాంధీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. పాల్గొని కేక్ కట్ చేశారు ఈ సందర్భంగా చేగుంట మండల అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్ ఉపాధ్యక్షులు మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు, జనరల్ సెక్రటరీ ఎస్సీ సెల్ బీసీ సెల్ కిసాన్ సెల్ ఎస్టీ సెల్ యూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,వివిధ హోదా ధైర్యస్థ ఉన్న నాయకులు, సంఘ సేవకులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన సంగారెడ్డి ఎమ్మెల్యే మంత్రి దామోదర రాజనర్సింహ

సంగారెడ్డి ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి లో పి ఎస్ ఆర్ గార్డెన్ లోని నియోజకవర్గానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను ఆరోగ్య వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ .మరియు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కలిసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. చింత ప్రభాకర్ మాట్లాడుతూ, లబ్ధిదారులు చాలా రోజుల నుంచి చెక్కుల కోసం ఎదురుచూస్తున్నారు చెక్కుల పంపిణీ ఆలస్యం అయినది సకాలంలో చెక్కులను లబ్ధిదారులకు అందజేయాలని ఎమ్మెల్యే గారు మంత్రి దామోదర్ రాజనర్సింహని కోరారు. చెక్కులతో పాటు తులం బంగారం ఎప్పుడు ఇస్తారని లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు చెక్కులతో పాటు తులం బంగారం ఇవ్వాలని రైతులు కోరారు. ఎలక్షన్లు జరిగి 18 నెలలు అయినా చెక్కులు రాకపోవడం విచిత్రకరమని లబ్ధిదారులు పేర్కొన్నారు. తులం బంగారం ఇస్తామని ఇక కొట్టడం మంచిది కాదని ఇక ముందు అలాంటి పనులు చేయకుండా తులం బంగారం కూడా ఇచ్చే ప్రయత్నం చేయాలని దామోదర్ రాజ నరసింహ ను కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో.





సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్. ఎంపీ సురేష్ శేఖర్. టీజీఐఐ సి చైర్ పర్సన్ నిర్మలారెడ్డి పాల్గొన్నారు.

## ఐకమత్యమే మహాబలం-ఐకమత్యంతో ఏదైనా సాధ్యమే

### స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ అధ్యక్షులుసామల ప్రవీణ్

చర్ల, ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక)చర్ల మండల కేంద్రంలో స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ స్థాపించి ఇప్పటికి సంవత్సరం అయిన సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సామల ప్రవీణ్ (తెలంగాణ పత్రిక న్యూస్ రిపోర్టర్) ఆధ్వర్యంలో సమిష్టి సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ పై ఆదరాభిమానాలు చూపించి, సహాయ సహకారాలు అందించిన చర్ల మండల అధికారులు, రాజకీయ నాయకులకు, ప్రజలు తోటి పాత్రికేయ మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్ లో స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ తరుపున అనేక సేవా కార్యక్రమాలు చేస్తామని, సమిష్టి కృషితో కలిసి ఉండే ఏదైనా సాధ్యమేనని అన్నారు. అనంతరం క్లబ్ కమిటీ సభ్యులు అందరూ కలిసి గడిచిన సంవత్సరంలో చేసిన సేవా కార్యక్రమాలు, నూతన సభ్యులను చేర్చుకోవడం, భవిష్యత్ లో జరగబోయే కార్యాచరణ గురించి సంభాషించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తోటపల్లి రమణ(మీ వార్త న్యూస్), కార్యదర్శి



చల్లగుండ్ల సతీష్ (కానుక న్యూస్), సహాయ కార్యదర్శి సిరిపురపు నాగేశ్వరరావు(త్రివర్ణ భూమి), ఆర్గనైజింగ్ సెక్రెటరీ సీతారామ్ తిరుమల కుమార్ (తెలంగాణ వార్త), కోశాధికారి గజ్జి అశోక్ (మనసాక్షి గొంతుక), మరక శ్రీను (ఎస్ఎన్ 24 న్యూస్) పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ తో నిరుపేదలకు ఊరట

### - ఖమ్మంరూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ లబ్ధిదారుల చెక్కుల పంపిణీలో దయాకర్ రెడ్డి



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 19): ఖమ్మం : సీఎం రిలీఫ్ ఫండ్ తో నిరుపేదలకు ఎంతో ఊరట కలుగుతోందని, అనారోగ్యంతో సతమతమవుతూ వైద్యం చేయించుకోవటానికి ఇబ్బంది పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఆర్థిక చేయూత కలుగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ లబ్ధిదారుల చెక్కుల పంపిణీ కార్యక్రమం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగింది. 101మంది లబ్ధిదారులకు సుమారు రూ. 35లక్షల విలువ చేసే చెక్కులను అందించారు. ఈ సందర్భంగా చెక్కుల పంపిణీ అనంతరం ఆయన మాట్లాడుతూ... మంత్రి పొంగులేటి సిఫారసుతో నియోజకవర్గానికి చెందిన అనేక మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు అనతి కాలంలోనే చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆయన నేతృత్వంలో పాలేరు నియోజకవర్గం కొత్త పుంతలు తొక్కుతుందని అభివర్ణించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు కావాల్సిన సౌకర్యాలను సమకూర్చేందుకు మంత్రి పొంగులేటి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఇప్పటికే దాదాపుగా అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటుతో పాటు విద్యుత్ సమస్య లేకుండా చూడటం, చెక్ డ్యాంలను ఏర్పాటు చేయించడం మొదలగు అనేక అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు.లి

## రన్ ఫర్ జీసస్ ర్యాలీని ప్రారంభించిన డాక్టర్ తుమ్మల యుగందర్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 19): ఖమ్మం : గుడ్ ఫ్రైడే , ఈస్టర్ పండుగ సందర్భంగా ఎన్టీఆర్ సర్కిల్ నుండి క్రైస్తవులు రన్ ఫర్ జీసస్ ర్యాలీని జిల్లా కన్వీనర్ పాస్టర్ చల్లగుండ్ల రమేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు శ్రీ తుమ్మల యుగందర్ , తుంపాల కృష్ణ మోహన్ లు పాల్గొని జండా ఊపి ప్రారంభించారు . ఈ సందర్భంగా ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలిపి ఏసు క్రీస్తు ప్రభువు మరణించి తిరిగి బ్రతకడం గొప్ప విషయం . ఈ గొప్ప దేవుడిని మనం ఆరాధించడం చాలా మంచిది . ప్రభువు ఆశీర్వాదం మనకందరికీ వుండాలని ఆకాంక్షించారు . జి టి ఎస్ ఎస్ సంస్థ రెవరెండ్ బిషప్ జాకబ్ ప్రారంభం ప్రార్ధన చేశారు . ఈ ర్యాలీ ఖమ్మం పట్టణములోని ఎన్టీఆర్ సర్కిల్ నుండి ట్యాంక్ బండ్ వరకు కొనసాగింది . ఈ కార్యక్రమములో చాలా మంది ప్రముఖులు పాస్టర్స్ ఎర్నెస్ట్ పాల్ , ఏబ్బల ప్రభాకర్ రావు , జాకబ్ బి పిసి , ప్రభు ప్రకాష్ , వేముల సత్యం , చిన్ని డేవిడ్ , రమేష్ పాల్ ,



జయరావు , సురేష్ , ఆనంద్ పాల్ , తిమోతి , బాలస్వామి , పాల్ సంజీవరావు , పాల్ రాజ్ , సామ్యేల్ ఫిన్ని , రవికిరణ్ , ఐజెక్ , శ్యామ్ బాబు , పాల్ చర్చి పెద్దలు , క్రైస్తవులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని రన్ ఫర్ జీసస్ ర్యాలీని విజయవంతం చేశారు .

# చిన్నారి చదువుకు స్ఫూర్తి ఫౌండేషన్ చేయూత

### - స్ఫూర్తి ఫౌండేషన్ సేవలు అభినందనీయం

### - స్ఫూర్తి ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలిపిన చిన్నారి తల్లిదండ్రులు.




కల్లూరు ఏప్రిల్ 19 : (తెలంగాణ పత్రిక)\. నిరుపేద చిన్నారి చదువుకు స్ఫూర్తి ఫౌండేషన్ చేయూత నందించి పెద్ద మనస్సు చాటుకుంది.పట్టణంలోని తల్లాడ మండల పరిధి రామానుజవరం గ్రామానికి చెందిన ఆనందకుమార్, పద్మ గత 20 సంవత్సరాలుగా కల్లూరులో అక్కడక్కడ అద్దె భవనాల్లో నివాసము ఉంటూ కల్లూరులోనే స్థిర పడ్డారు అందులో భాగంగా వారి దంపతుల కుమార్తె వేల్పుల చిన్ని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మారుతీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ భద్రాచలం లో నర్సింగ్ 3 వ సంవత్సరం విద్యను అభ్యసిస్తుంది. నిరుపేద కుటుంబం కావటం, ఈ మధ్యనే ఆనందకుమార్ గుండె సంబంధిత చికిత్స చేయించుకోవటంతో ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది. లారీ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న ఆనంద్ రావు విధులకు కూడా వెళ్ళలేక పోవటంతో ఇల్లు గడిచే పరిస్థితి కూడా కనాకష్టంగా మరింది. ఈ సమయంలో చిన్నారి కాలేజ్ ఫీజు చెల్లించాల్సి రావటంతో రెక్కాడితే కాని డొక్కాడని కుటుంబం తీవ్ర మానసిక వేదనకు గురైంది. విషయం తెలుసుకున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు పరకా రామారావు మానవతా దృక్పథంతో విషయాన్ని స్ఫూర్తి ఫౌండేషన్ దృష్టికి తీసుకువెళ్ళటంతో స్పందించిన ఫౌండేషన్ బాధ్యులు విద్యకు అయ్యే ఖర్చు మొత్తం రూ. 75 వేల చెక్కును శనివారం చిన్నారి తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారి తల్లిదండ్రులు స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధులకు,ఉపాధ్యాయులు పరకా రామారావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. తమకు సహకరించిన స్ఫూర్తి ఫౌండేషన్ దాతలకు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం...

### - టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి



నంగునూరు, ఏప్రిల్ 19(తెలంగాణ పత్రిక): ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఒక వరమని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని దేవులపల్లి వంశీకి రూ.37,500లు మహమ్మద్ అలీకి రూ.25,000లు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరయ్యాయి. ఈ చెక్కులను శనివారం లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ ఆపద సమయంలో సీఎం సహాయ నిధి పేదవారికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అసరాజు నాగరాజు, రాగుల కృష్ణ, జంగిటి శ్రీనివాస్, గోసెపల్లి శివ గౌడ్, గౌరబోయిన సంపత్ కుమార్, తుపాకుల శ్రీనివాస్, చేర్యాల బాలయ్య, ఇస్మాయిల్, అనీల్, పంగ రాజశేఖర్ రెడ్డి, దేవులపల్లి శంకర్, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ పట్టణంలో మెథడిస్ట్ చర్చ్ క్రిస్టియన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో పాల్గొన్నమాజీ మంత్రి జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డా ఏ చంద్రశేఖర్




జహీరాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 19(తెలంగాణ పత్రిక)జహీరాబాద్ పట్టణంలో మెథడిస్ట్ చర్చ్,క్రిస్టియన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన రన్ ఫర్ జీసస్ శాంతియుత ర్యాలీ లో ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి డా ఏ చంద్రశేఖర్ అనంతరం ఈ కార్యక్రమాన్ని సంఘ సభ్యులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ క్రీస్తు చేసిన బోధనలు మన జీవితాలను మారుస్తుంది ప్రతి ఒక్కరు యేసు క్రీస్తు మార్గంలో నడవాలని ఉపదేశించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని మాజీ మంత్రి గారు జెండా ఊపి ర్యాలీ ని ప్రారంభం చేసి క్రైస్తవ సోదరులతో కలిసి ర్యాలీ లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మెథడిస్ట్ చర్చ్ సంఘ సభ్యులు సభ్యుల తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా టిఎస్ఎస్ సిసిడిసి (ఎస్సి కార్పొరేషన్) మాజీ చేర్మెన్ వై నరోత్తం జన్మదిన వేడుకలు



జహీరాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 19( తెలంగాణ పత్రిక):టిఎస్ఎస్ సిసిడిసి (ఎస్సి కార్పొరేషన్)మాజీ చేర్మెన్ వై నరోత్తం జన్మదినం సందర్భంగా ఈ రోజు బి దిలీప్ ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి జన్మదిన కేక్ ను కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకోవడం జరిగింది మాజీ సర్పంచ్ లు శంకర్ శివరాజ్ పాటిల్ నబి సాబ్ యం జైపాల్ కె నర్సింలు చెంగల్ జైపాల్ జి జగన్ బాల్ రాజ్ ఇమ్రాన్ సి యం అశోక్ రెడ్డి పెంటన్న అనిల్ తదితరులు పాల్గొన్నారు

## సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ యాష్ పవర్ ను కలిసిన మద్దిశెట్టి టీం



సత్తుపల్లి, ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక):మహారాష్ట్రలోని ముంబైలో సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ యాష్ పవర్ ను మద్దిశెట్టి టీం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం ఉమ్మడి రాష్ట్రాల మజ్దూర్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన రైల్వే బోర్డు మెంబర్ యాష్ పవర్ కు ఉమ్మడి రాష్ట్రాల బి జె ఎం సి బి జె పి అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన రుద్రాక్షపల్లి గ్రామ ప్రజలు

సత్తుపల్లి, ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి భట్టి, తుమ్మల, పొంగులేటి, సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆశీస్సులతో రుద్రాక్షపల్లి గ్రామ పంచాయతీ లో మొత్తం 35 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ కమిటీ ద్వారా ఇందిరమ్మ ఇల్లును ఎంచుకోవటం పట్ల ఆ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. 10 సంవత్సరాలు తరువాత పేద వాడి ఇంటి కలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కు, స్థానిక ఎమ్మెల్యే రాగమయి దయానంద్ లకు రుద్రాక్షపల్లి గ్రామ పంచాయతీ ప్రజలు ధన్యవాదములు తెలిపారు.

## మాధవి అశోక్ లకు వివాహ శు భాకాంక్షలు తెలియజేసిన నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి కరాటే వేణు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 19): ఎల్ఐసి ఎం డి ఆర్ టి ఏజెంట్ కేర్ సీనియర్ హెల్త్ ప్లానర్ ,రెడ్డి బిజినెస్ గ్రూప్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి అశోక్ మాధవి లకు పెళ్లిరోజు పురస్కరించుకొని స్వయంగా వారి ఇంటికి వెళ్లి కేకు కట్ చేపించి శుభాకాంక్షలు తెలియజేశారు. కరాటే వేణు మాట్లాడుతూ వారు ఇరువురు కి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసి వారికి బహుమతి ప్రధానం చేసి అశోకు చాలా మంచి మనిషి అని చాలా రోజుల నుంచి పరిచయమని ఆయన వ్యాపారంలో మంచిగా రానిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి కరాటే వేణు బద్దం నవీన్ రెడ్డి కాసాని కృష్ణయ్య బీరెల్లి జానకి రెడ్డి మరికొంతమంది పాల్గొన్నారు

# భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

### - సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారానికి త్వరలో మార్గదర్శకాలు- నిర్ణీత గడువులోపు భూమి మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం- ఆధార్ తరహాలో భూదార్ సంఖ్య కేటాయింపు- భూ భారతి చట్టం అవగాహన సదస్సులలో కలెక్టర్ రాహుల్ రాజ్...



మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19,(తెలంగాణ పత్రిక) భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై రైతులు పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. ఈ చట్టంలోని అంశాలపై గ్రామాలలో విస్తృతంగా చర్చిస్తూ, తోటి రైతులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. శనివారం శివంపేట మండలం రైతు వేదికలో భూభారతి చట్టం అవగాహన సదస్సులలో అదనపు కలెక్టర్ నగేష్ గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి,తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా భూ భారతి చట్టం ద్వారా రైతులకు.చేకూరే ప్రయోజనాల గురించి కలెక్టర్ ఒక్కో అంశం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ ఓ ఆర్) చట్టం - 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని, సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు. భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలం లోపు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అవగాహన సదస్సుల అనంతరం మే మొదటి వారంలో అధికారులు గ్రామాల వారీగా సదస్సులను ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమస్య పరిష్కారం కాకుంటే కలెక్టర్ కు లేదా సీసీఎల్ఏ కు అప్పీల్ చేసుకోవచ్చని, ఈ చట్టంలో కొత్తగా ల్యాండ్ ట్రిబ్యునల్ కూడా అందుబాటులో ఉంటుందని సూచించారు. ధరణి లో రెవెన్యూ కోర్టులను తొలగించడం వల్ల భూ వివాదాల విషయంలో రైతులు సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ప్రస్తుత భూభారతి చట్టం ద్వారా ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ కోర్టులు పునరుద్ధరించిందని వివరించారు. భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. అయినా కూడా సమస్య పరిష్కారం కాలేదని రైతులు భావిస్తే అప్పీలు చేసుకోవచ్చని సూచించారు. ఆర్థిక స్థోమత లేని పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం కూడా సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే ల్యాండ్ ట్రిబ్యునల్ కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు. కాగా ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేం దుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని, దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూభారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశంకల్పించిందని అన్నారు. వీటికి సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు వెలువడనున్నాయని తెలిపారు. భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. ఈ సదస్సులలో స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా... "భూ భారతి" చట్టం

### - జిల్లాలో అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించింది - భూమికి భూ ఆదార్ సంఖ్యతో భూ ఆక్రమణలకు చెక్. - జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక): భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన అర్ ఓ అర్ - భూ భారతి చట్టం రూపకల్పన చేసిందని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి అన్నారు. శనివారం నారాయణరావు పేట, చిన్నకోడూరు మండల కేంద్రాల్లోని రైతు వేదికల వద్ద నిర్వహించిన భూ భారతి చట్టంపై అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి, జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) అబ్దుల్ హమీద్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం ఏప్రిల్ 14న అమల్లోకి వచ్చిందని... ఈ చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు జిల్లాలో ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం ఏ సమస్యను ఎవరు ఎన్ని రోజులలో పరిష్కరించాలి... అది పరిష్కారం కాకుంటే ఎలా అప్పీల్ కు వెళ్లాలని దానిపై స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసిందని, సీసీఎల్ఏకు వెళ్లే అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ కు అధికారాలను అప్పగించిందని అన్నారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయంపై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉ న్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉ ండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూ ఆదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూభారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు మన జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని, దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్ కి , భూమి ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. పెండింగ్ లో ఉ న్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. వారసత్వం లేదా వీలు నామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణిత గడువు లోగా పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టం లో ఎలాంటి సమస్యలు ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని వ్యక్తిగత సమస్యలు ఉ న్న యెడల ప్రతి సోమవార నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వేస్తే నాతో పాటు అందరూ అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సదానందం, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, అధికారులు, మండలాల నుండి వచ్చిన రైతులు తదితరులు పాల్గొన్నారు.



చిన్నకోడూర్ మండల కేంద్రం లోని రైతు వేదిక వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి, జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హబీద్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను జిల్లా అదనపు కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. వారసత్వం లేదా వీలు నామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణిత గడువు లోగా పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి సదానందం, మండల స్పెషల్ ఆఫీసర్ జయదేవ్ ఆర్యా, తహసిల్దార్ హరికిరణ్, మండలంలోని వివిధ గ్రామాల రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణి




తల్లాడ, ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక)తల్లాడ పట్టణ పరిధిలోని ఆర్ బి. గార్డెన్స్ లో తల్లాడ మండలం కు చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు 63 మందికీ, షాదీముబారక్ చెక్కులు 7 మందికి మొత్తం 70 మందికి 70,08,120 రూపాయలు విలువ గల చెక్కులను శనివారం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్ లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రము లో ఇచ్చిన హామీలు మాత్రమే కాకుండా ఇవ్వని హామీలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు బట్టి , తుమ్మల, పొంగులేటి ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుంది అని తెలిపారు..ఈ కార్యక్రమ%శీ% లో తహశీల్దార్, ఎంపీడీఓ, ప్రభుత్వ అధికారులు, తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, తల్లాడ మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తను హత్య చేయించిన భార్య

### - సాంకేతిక పరిజ్ఞానంతో కేసును చెదించిన పోలీసులు- ఐదుగురు నిందుతులు అరెస్ట్ రిమాండ్ కు తరలింపు.- ఐదు లక్షల 50 వేలు నగదు, ఎటియోస్ కారు, ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం



వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ -19 తెలంగాణ పత్రిక: కామంతో కళ్లు మూసుకుపోయి అక్రమ సంబంధాలకు, ఇతర వ్యామోహాలకు అలవాటుపడి బార్య భర్తను, భర్త భార్యను లేదా కడుపున పుట్టిన పిల్లలను చంపుకొని నిర్దాక్షణ్యంగా కుటుంబాలను చిదిమేసుకుంటున్నారు. ఇలాంటి సంఘటనే వనపర్తి జిల్లా పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు.

ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు అతని భార్య సునీత గత కొంత కాలంగా నరేశ్ అనే మేస్త్రి దగ్గర పని చేస్తున్న క్రమంలో అక్కడే పనిచేస్తున్న శ్రీరంగాపూర్ గ్రామానికి చెందిన అరవింద్ అనే వక్తితో సునీతకు అక్రమసంబంధం ఏర్పడింది. ఈ విషయం సునీత భర్తకు తెలిసి అరవింద్ ను హెచ్చరించడం జరిగింది. అప్పటి నుండి మృతుడు తన భార్యను ఇబ్బంది పెడుతున్నాడు. అందుకు పగతో సునీత తన భర్త అడ్డు తొలగించమని అరవింద్ కు చెప్పినది. తేదీ 18. 03.2025 రోజు సాయంత్రం అరవింద్ తన స్నేహితులు అయిన భగవంతు, గిరి ముగ్గురు అయ్యవారిపల్లిలో మద్యం తాగుతూ అరవింద్ నేను రేపు సాయంత్రం నా యొక్క స్నేహితుని కారు తీసుకొని అయ్యవారిపల్లికి వచ్చి మిమ్మల్ని ఎక్కించుకోని సూగూరుకి వెళ్ళి ఆంజనేయులు ద్వారా రవిని మద్యం త్రాగడానికని పిలిపించి ఊరి బయటకు తీసుకెళ్లి చంపాలని పథకం వేసుకున్నారు. అనుకున్నట్టుగా 19.03.2025వ తేదీ సాయంత్రం అరవింద్ తన స్నేహితుడైన సుగూరుకు చెందిన బాష యొక్క కారు %ఝా 08 +=% 6492 ను అవసరం ఉందని తీసుకొని అయ్యవారిపల్లికి వచ్చి భగవంతు, గిరిని ఎక్కించుకొని వెంకటాపురం వచ్చి ఒక కిరాణం షాపులో మద్యం బాటిల్స్ మరియు పథకం ప్రకారం వాటర్ బాటిల్స్ ప్యాకేజీ కవర్ లు, చేతులకు వేసుకోవడానికి నల్ల కవర్స్ తీసుకున్నారు. అక్కడి నుండి సూగూరుకు వెళ్ళి ఆంజనేయులుతో రవికి ఫోన్ చేయించి మద్యం త్రాగుదామని అంబేద్కర్ బొమ్మ దగ్గరకి పిలిపించి, కారులో ఎక్కించుకుని కొత్త సూగుర్, పాత సూగుర్ మధ్యల గల శ్మశానవాటిక దగ్గర కూర్చుని మద్యం తాగుతూ రవికి ఎక్కువ తాగించి మత్తులోకి వెళ్ళేలా చేసి రాత్రి అందాజా 08:00 గంలకు పథకం ప్రకారం అందరూ కలిసి రవి ముఖానికి ప్లాస్టిక్ కవర్లు చుట్టి ఊపిరి ఆడకుండా చేసి చంపినారు. ఎవరికీ అనుమానం రాకూడదని కొత్తసూగూరు ఊరి బయట రోడ్ పక్కన శవాన్ని ఉంచి, నేరానికి ఉపయోగించిన ప్లాస్టిక్ కవర్లను బూడిదపాడు దగ్గర వాగులో పడవేసి వెళ్ళిపోయినట్టుగా నేరాన్ని ఒప్పుకోవడం జరిగింది. నేరస్తుల వివరరాలు: %ూ%1) ఆలకుంట అరవింద్ తండ్రి వెంకటయ్య వయస్సు: 34 సంవత్సరాలు కులం: వడ్డెర, వృత్తి:మేస్త్రీ, నివాసం: శ్రీరంగాపూర్ మండలం, గ్రామం, వనపర్తి జిల్లా. %ూ%2) జూదం సునీత భర్త రవి వయస్సు: 33 సంవత్సరాలు, కులం: మాదిగ వృత్తి: కూలీ కొత్తసుగూర్ గ్రామం, పెబ్బేరు మండలం వనపర్తి జిల్లా. %ూ%3) అస్కార్ని భగవంతు తండ్రి రాముడు వయస్సు: 43 సంవత్సరాలు కులం: ఉప్పర వృత్తి: మేస్త్రి నివాసం: దేవరపల్లి గ్రామం పెబ్బేరు మండలం వనపర్తి జిల్లా. %ూ%4) పగడాల గిరి తండ్రి బయన్న వయస్సు: 22 సంవత్సరాలు కులం: ఎరుకలి, వృత్తి: కూలి నివాసం: చాగలమర్రి గ్రామం, మండలము, నంద్యాల జిల్లా. %ూ%5) మీరు డి.ఆంజనేయులు తండ్రి నారాయణ వయస్సు 50 సంవత్సరాలు కులము ఉప్పర వృత్తి: మేస్త్రి నివాసము: పాతసుగూరు గ్రామము, పెబ్బేరు మండలం, వనపర్తి జిల్లా. నేరస్తుల నుండి స్వాదీనం: 5 లక్షల 50 వేలు నగదు, ఎటియోస్ కారు 5- సెల్ ఫోన్లు స్వాధీనం. ఈ కేసును చేధించి నేరస్తులను పట్టుకుని, వారి నుండి నగదును, బంగారు వస్తువులను స్వాదీనం చేసుకోవటానికి సహకరించిన పోలీసు అధికారులు, సిబ్బంది వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరావు, కొత్తకోట సీఐ, రాంబాబు,పెబ్బేరు ఎస్సై, యుగంధర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్, వెంకటేశ్వర్ రెడ్డి, కానిస్టేబుళ్లు, మురళి, వెంకట్రాములు, నరసింహ, మధు, బాలరాజు, మహిళ కానిస్టేబుల్, అనిత, ఎస్పీ అభినందించి నగదు రివార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, కొత్తకోట సీఐ, రాంబాబు, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, పెబ్బేరు ఎస్సై, యుగంధర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## పాత పాల్వంచ ముస్లిం మైనారిటీ నాయకులు రహీం మృతి పట్ల సంతాపం తెలిపిన.రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.పాత పాల్వంచకు చెందిన ముస్లిం మైనారిటీ నాయకులు నవభారత్ కర్మాగారం మాజీ యూనియన్ నాయకులు షేక్ రహీం గుండెపోటుతో మరణించారు. శనివారం పాత పాల్వంచ లోని ఆయన స్వగృహంలో భౌతిక కాయానికి,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు సంతాపం ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన కుమారులు,షేక్ షామీన్ పాషా, షేక్ షకీల్ పాషా , లను,కొత్వాల, పరామర్శించి ఓదార్చారు ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ ఖాజా మియా, షేక్ జానీ మియా, షేక్ రెహమాన్, షేక్ కరీం,షేక్ కరీం(కిరాణా),షేక్ ఇమామ్, సయ్యద్ యాకూబ్, కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## క్యాన్సర్ ను పూర్తిగా జయించలేక పోయాం

### - మధ్య వయసు వారు క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలి- మాజీ మంత్రి , స్థానిక ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక):వైద్యరంగంలో మనం ఎన్నో విజయాలు సాధించినప్పటికీ, క్యాన్సర్ ను మాత్రం పూర్తిగా జయించలేక పోయామని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. సిద్దిపేటలోని విపంచి కళానిలయంలో శనివారం కిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ పరీక్ష, వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హరీశ్ రావు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి పేషంట్లతో పాటు, అటెండెంట్లను కూడా బాధ పెడుతుందని, కుటుంబాలను ఛిన్నాభిన్నం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పది మంది రోగులను పరీక్షిస్తే, ఇద్దరు ముగ్గురికి క్యాన్సర్ వస్తోందన్నారు. ఇతర దేశాల కంటే మన దేశంలోనే క్యాన్సర్ విస్తృతి ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. క్యాన్సర్ ను ఎర్లీ స్క్రీనింగ్ తో గుర్తిస్తే తొలిదశలోనే నివారించవచ్చని చెప్పారు. మధ్యవయస్సు వచ్చిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తరచుగా పరీక్షలు వేయించుకోవాలని సూచించారు. దీనివల్ల ముందస్తుగానే వ్యాధులను గుర్తించి కాపాడుకోవచ్చు అన్నారు. ప్రతి మండల కేంద్రంలో ఇలాంటి క్యాన్సర్ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు. ఇందుకోసం తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు ముందుకు వచ్చి ప్రజలకు క్యాన్సర్ పై అవగాహన కల్పించాలని కోరారు.






## క్రీస్తు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

# ఘనంగా రన్ ఫర్ జీసస్

**- ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్**




కల్లూరు ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక)మతసామరస్యతను కాపాడాలని దేశ పౌరులుగా అట్టి బాధ్యత మన మీద ఉన్నదని ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు రెవ ఎనోష్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ను అత్యంత ఘనముగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెడు మార్గంలో నడవకుండా ఏసుక్రీస్తు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నడుచుకోవాలని అన్నారు. క్రైస్తవ ప్రజలందరికీ గుడ్ ఫ్రైడే ,ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. యేసు క్రీస్తు యొక్క సిలువ మరణ పునార్థానములను ప్రకటిస్తూ యేసు కొరకు పరిగెత్తుట రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఏసు క్రీస్తు ప్రభువు మరణం ద్వారా సర్వ మానవాళికి పాప క్షమాపణ కలిగిందని అన్నారు. ఏసుక్రీస్తు ప్రభువు వారు నేర్పించిన బోధ ప్రేమ,శాంతి, సమాధానము దేశంలో నెలకొల్పబడాలని అందుకు క్రైస్తవులందరూ ప్రార్థించాలని తెలియజేశారు. రాష్ట్రంలలో పలుచోట్ల క్రైస్తవులపై దాడులు జరుగుతున్నాయని క్రైస్తవులు ఐక్యంగా ఉంటూ జరుగుతున్న దాడులను అందరు ముక్తకంఠంగా ఖండించాలని తెలిపారు. క్రీస్తు ప్రేమను తెలియజేస్తున్నా క్రైస్తవుల పై ఎందుకు దాడులు చేస్తున్నారో అర్థం కావట్లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. క్రైస్తవ సమాజం అంతా దేశము,రాష్ట్ర క్షేమం కొరకు ప్రార్థించాలని కోరారు.అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ నిర్వహించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ఎన్ఎస్పి క్రాస్ రోడ్ నుండి కొత్త బస్టాండ్ వరకు కొనసాగింది. ఏఐసిసి మండల అధ్యక్షులు తెళ్ల ఎబినేజర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్ తో కలిసి ప్రేయర్ సెల్ జిల్లా అధ్యక్షులు టి నిర్మల్ కుమార్ ప్రారంభించారు.కార్యక్రమం అధ్యంతం క్రైస్తవ మత పెద్దల ప్రార్థనలతో అత్యంత భక్తిశ్రద్ధలతో క్రీస్తు కొరకు పరిగెత్తారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నాసి బాలరాజు, మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు,మండల అధ్యక్షులు టి.ఎబినేజర్,ఫాదర్ సురేష్, రెవ భాస్కర్, గౌరవ అధ్యక్షులు టి.సంజీవరావు, ఉపాధ్యక్షులు పి. దయాకర్,కార్యదర్శి ఎం.జాన్ పరంజ్యోతి,కె.మహేష్ ,సమర్పన్ పాల్, రాజశేఖర్,సుందర్ రాజు, ఫ్యాట్ అధ్యక్షులు జయరాజు, నియోజకవర్గ కన్వీనర్ కేనడిరాజ్,అయామండలలా అధ్యక్షులు పెద్ద సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు

# కేంద్రాల్లో పూర్తి ఏర్పాట్లు చేయాలి

**రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఏప్రిల్ 19 ( తెలంగాణ పత్రిక)కొత్తగూడెం కలెక్టరేట్ : రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి యాసంగి 2024-25 సీజన్ ధాన్యం కొనుగోలు చేస్తుందని, ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ లోని సచివాలయం నుంచి రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ డి. ఎస్. చౌహాన్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులతో యాసంగి వడ్ల కొనుగోలు, సన్న బియ్యం పంపిణీ, త్రాగునీటి సరఫరా అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా యాసంగి సీజన్ లో వరి ధాన్యం కొనుగోలు కొరకు రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, రాష్ట్రంలో 8 వేల 329 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటి వరకు 8 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, త్రాగునీరు, నీడ ఏర్పాట్లు చేయాలని, ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, అధికారులు గోదాములలో ఉన్న సన్న బియ్యం నిల్వలను పరిశీలించాలని, నాణ్యత పరిశీలించాలని తెలిపారు. వేసవిలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీటి ప్రాజెక్టుల నుండి తరలించడానికి మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించి త్రాగునీటి సమస్యలు లేకుండా చూడాలని తెలిపారు.ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోలుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని చౌకధరల దుకాణాల ద్వారా అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి బియ్యం సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేసవిలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, మిషన్ భగీరథ పథకంలో ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, నల్లా కనెక్షన్ లేని ప్రాంతాలకు వాటర్ ట్యాంకులు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు , జిల్లా నీటి పారుదల శాఖ ఈ ఈ అర్జున్ రావు , మిషన్ భగీరథ ఈఈ లు తిరుమలేష్, నలిని, పౌరసరఫరాల శాఖ అధికారులు త్రినాథ్ బాబు, రుక్మిణి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వెదురు సాగు పై అవగాహన

# కల్పించాలి : సెర్ప్ ఫార్మా డైరెక్టర్ రజిత



భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 19 ఏప్రిల్ ( తెలంగాణ పత్రిక): జిల్లాలో వెదురు సాగుపై రైతులకు అవగాహన కల్పించి, వెదురు సాగు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సెర్ప్ ఫార్మా డైరెక్టర్ రజిత అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లాలోని ఉ మెన్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, సీఈవోలు, జిల్లా సమాఖ్య సభ్యులు మరియు ఏపీఎం లతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి సెర్ప్ ఫార్మా డైరెక్టర్ రజిత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు జరిగిన మిర్చి కొనుగోలు వివరాలను డైరెక్టర్ రజిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ పీసీల ద్వారా ఇప్పటివరకు సుమారు ఒక కోటి రూపాయల టర్నోవర్ చేశారని ఇంకా టర్నోవర్ పెంచాలని అధికారులకు సూచించారు. గుండాల ములకలపల్లి మరియు చంద్రుగొండ మండలంలో వెదురు రైతులకు గుర్తింపు మరియు ఆన్లైన్ నందు డేటా ఎంట్రీ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో రైతులకు వెదురు సాగు వల్ల కలిగే లాభాలు గురించి అవగాహన కల్పించాలని సూచించారు. సమీకృత వ్యవసాయం గురించి రైతులకు అవగాహన కల్పించాలని, నాచురల్ ఫార్మింగ్ సీఆర్పీల పనితీరు పై ఈ సమావేశంలో చర్చించారు. మునగ సాగు మరియు మునగాకుల సేకరణ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఎఫ్ పి సి కోఆర్డినేటర్ శ్రీనివాస్, టిపిఎం ఫార్మా వెంకయ్య మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిండిప్రోలులో ఘనంగా

# పోషణ పక్వాడా పక్షోత్సవాలు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 19): తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామ అంగన్వాడి సెంటర్లో శనివారం పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా అన్నప్రాసనలు, అక్షరాభ్యాసాలు, సామూహిక శ్రీమంతాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కవిత మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు 1000 రోజుల ప్రణాళికను అవలించాలని తెలియజేశారు. వెయ్యి రోజుల ప్రణాళికను గురించి వివరిస్తూ గర్భ నిర్ధారణ అయిన కాలము నుంచి 1000 రోజులు క్రమం తప్పకుండా పౌష్టి కారం తీసుకోవడం తల్లి ఆరోగ్యానికి, శిశువు ఆరోగ్యానికి ఎంతో ప్రాముఖ్యమైనదని, శిశు శారీరక అభివృద్ధికి, మానసిక ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడుతుందని, పిల్లలు మంచిగా చదువుకోవాలని, ఆటపాటల్లో ముందుండాలని కోరుకుంటాము పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఈ వెయ్యి రోజుల ప్రణాళిక ఎంతో దోహదపడుతుందని, ప్రతి ఒక్కరూ అంగన్వాడిల పౌష్టికాహార సేవలను వినియోగించుకొని ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలని, నేటి చిన్నారుల ఆరోగ్య ఎదుగుదలే భవిష్యత్తులో సమాజ ఆరోగ్య అభివృద్ధికి బాటలు వేస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ కవిత, ఏ సిడిపిఓ ఉదయశ్రీ, అంగన్వాడి సూపర్వైజర్స్ పెద్ద సావిత్రి, చిన్న సావిత్రి, బాలింతలకు చీరలు అందజేసిన తాత జ్యోతి, అంగన్వాడీ టీచర్స్ పప్పుల కవిత, ఉప్పల గీత సాలె విజయరాణి, గుర్రం మాధురి, పూజల కేతమ్మ, ఏఎన్ఎం సరోజిని, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సైదమ్మ, కవిత, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సలెంట్ భాషా హై స్కూల్ నందు

# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




పినపాక, ఏప్రిల్ 19(తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, ఏడూళ్ళ బయ్యారం ఎక్స్ రోడ్ లోగల ఎక్సలెంట్ భాషా హై స్కూల్ నందు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం నాడు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో భాగంగా మొదటగా ఎక్సలెంట్ విద్యా సంస్థల ఛైర్మన్ యూసఫ్ షరీఫ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. విద్యార్థిని-విద్యార్థులకు ప్రాథమిక విద్య చాలా ముఖ్యమైనదని అన్నారు. విద్యార్థులు ప్రాథమిక విద్య నుండే చదివే ప్రతి అంశం పట్ల పూర్తి అవగాహనతో పరిశీలన చేసి, అర్థం చేసుకుంటూ చదవాలని అన్నారు. ప్రతి విద్యార్థి కష్ట పడుతూ కాకుండా ఇష్టపడి చదవాలని, తద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం వార్షిక పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని-విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందించారు. ఈ వేడుకలలో విద్యార్థినుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థిని - విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, కేరింతలతో పాఠశాల వాతావరణం ఎంతో సందడిగా-కోలాహలంగా మారింది. ఈ వేడుకలలో ఎక్సలెంట్ విద్య సంస్థల కరెస్పాండెంట్ ఖాదర్ ,డైరెక్టర్లు యాకూబ్ షరీఫ్, నర్సా రెడ్డి , బండారు నరేంద్ర , ప్రిన్సిపాల్ సురేష్ , సీనియర్ ఉపాధ్యాయిని వలసల మోహన్ , ఉపాధ్యాయినీ- ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ పథకం ద్వారా

# పేదలు ధైర్యంగావైద్యం చేయించుకుంటున్నారు

**- ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.- ద్వాక్రాగ్రూప్ క్రింద 82 వేల రూపాయల చెక్కు అందజేత- మెదక్ పట్టణంలో చలివేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే- ఎస్సి కార్పోరేషన్ క్రింద. మహిళాలబ్ధిదారులకు కుట్టుమిషన్ ల అందజేత.- ప్రజాశ్రేయస్సు కొరకు నిరంతరం మీతో ఉంటా- మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్.**



మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19,(తెలంగాణ పత్రిక):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేస్తున్న సిఎంఆర్ఎఫ్ పథకంతో పేదోళ్ళు ధైర్యంగా వైద్యం చేయించుకునే అవకాశం ఉందని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. శనివారం మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మెదక్ పట్టణంకు చెందిన ఇరవై మంది లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాశ్రేయస్సు కొరకు నిరంతరం ప్రజలతో ఉంటానని ఆయన అన్నారు. అదే విధంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన సన్నబియ్యం పథకం పేదోళ్ళు కడుపునిండ అన్నం తినాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ ధృడనిర్ణయం తీసుకుందని ఆయన గుర్తుచేశారు. అనంతరం మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో ఎస్సి కార్పోరేషన్ క్రింద కుట్టుమిషన్ శిక్షణ పొందిన మహిళా లబ్దిదారులకు సర్టిఫికేట్ లతో పాటు కుట్టుమిషన్ లను అందజేశారు. అనంతరం మెదక్ పట్టణంలో రాందాస్ చౌరస్తా తో పాటు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మెదక్ మున్సిపల్ లో ద్వాక్ర గ్రూప్ క్రింద ఇటీవల మ్యాకల సరోజన మృతి చెందగా వారి భర్త. మ్యాకల రవీందర్ కు 82 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, అరునార్తి వెంకటరమణ, మెదక్ పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ మేడి మధుసూదన్ రావు, తాజా మాజీ కౌన్సిలర్ లు దాయర రాజలింగం, ఆవారి శేఖర్, లక్ష్మినారాయణ, దొంతి లక్ష్మి, మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ పడగే స్వరూప ముత్యం గౌడ్, రాగి అశోక్, దుర్గప్రసాద్, నిఖిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ చౌదరి, గాడి రమేశ్, యం.డి. సూపి, ప్రభాకర్, ప్రవీణ్, భూపతి మహిపాల్, రాజలింగం భరత్ గౌడ్, ఉమర్ లతో పాటు తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి

# చెరుకు శ్రీనివాస్ రెడ్డి 54 వ జన్మ దిన వేడుకలు



నార్సింగి ఏప్రిల్ 19 తెలంగాణ పత్రిక మెదక్ నార్సింగి మండల కేంద్రంలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి 54 వ జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి గజమాలతో, శాలువాలతో సన్మానిస్తూ స్వాగతం పలికి స్థానిక మీర్జాపల్లి చౌరస్తా నుంచి స్టేట్ బ్యాంక్ వరకు ర్యాలీ గా ఊరేగింపు నిర్వహించారు.అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజల మధ్య కేకును కోసి శ్రీనివాస్ రెడ్డి తన జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి,నాయకుడు సంపత్ రెడ్డి మాట్లాడుతూ శ్రీనివాస్ రెడ్డి కు పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల తరపున జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడని కొనియాడుతూ, జీవితంలో ఎంతో ఎత్తుకు ఎదగాలని, ఆయన తండ్రి స్వర్గీయ చెరుకు ముత్యం రెడ్డి లాగా పెద్ద పెద్ద పదవులను అందుకోవాలని,ఆయుర్ ఆరోగ్యాలతో వర్ధిల్లుతూ చిరకాలం ఉండిపోవాలని ఆకాంక్షించారు.అంతకు ముందు మండల పరిధిలోని వల్లూరు వద్ద కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు వినోద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకల కార్యక్రమంలో పాల్గొన్నారు. మొత్తం మీద నియోజకవర్గ ఇన్చార్జి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ శ్రేణులలో కొత్త జోష్ ను నింపింది. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ జూకంటి రాజా గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ యెన్నం రాజేందర్ రెడ్డి, గోవర్ధన్, రాజేష్, కేశవులు, శ్రీధర్ రెడ్డి, బాచి స్వామి, బాలరాజు గౌడ్, రాజా గౌడ్, సుధాకర్, రుక్కుద్దీన్, ప్రభాకర్, లక్ష్మి నరసింహులు, మోతి లాల్, ఆటో జానీ, యేమికే రాజు, జహీర్, స్వామి, బాబా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



మునగాల - ప్రతినిధి, ఏప్రిల్ 19 ( తెలంగాణ పత్రిక)తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోదాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాజీ ఇన్చార్జి ఓరుగంటి ప్రభాకర్ అన్నారు. శనివారం సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో మునగాల మండలం నర్సింహాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన తెలుగుదేశం సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా కోదాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాజీ ఇన్చార్జి ఓరుగంటి ప్రభాకర్ పాల్గొని ఆయన చేతుల మీదుగా సభ్యత్వ కార్డు లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి కట్టుబడి ఉందని సభ్యత్వం కలవారు ఏదైనా ప్రమాదవశాత్తు మరణిస్తే ఐదు లక్షల బీమా సౌకర్యాన్ని పార్టీ కల్పించిందన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగు దేశం పార్టీ బలమైన శక్తిగా నిలవబోతుందని బడుగు బలహీన వర్గాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల కు రాజకీయ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి వారి అభ్యున్నతికి కృషి చేసింది తెలుగు దేశం పార్టీ నే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బారి లక్ష్మయ్య చెర్వుపల్లి శ్రీను, వీరబోయిన వీరాస్వామి, చెర్వుపల్లి లింగయ్య, అల్లి చిన్న రామయ్య, షేక్ అజీజ్ మియా, వీరబోయిన శ్రీను, నారయ్య, కారంగుల పుల్లయ్య, వీరబాబు,

# కృష్ణానగర్ యూత్ గ్రామ కమిటీ నియామకం

మునగాల - ప్రతినిధి, ఏప్రిల్ 19, (తెలంగాణ పత్రిక) మునగాల మండలం కృష్ణానగర్ గ్రామ యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా నుకబత్తిని మధు, ఉపాధ్యక్షుడు గోవిందరాజు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం గ్రామశాఖ అధ్యక్షులు బేతం రామిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ యూత్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ రాంబాబు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా శేఖర్,కార్యదర్శిగా ఉదయ్ భాను రెడ్డి లను ఎన్నుకున్నారు. మునగాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తక్కెలపాటి సాయి వారికి నియామక పత్రాలు అందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి సూచనల మేరకు మండలంలోని ప్రతి గ్రామంలో యువజన కమిటీలను నియమించనున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్ష కార్యదర్శులకు, కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## కల్లూరు కి ఎమ్మెల్సీ కవిత



కల్లూరు ఏప్రిల్19(తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేడు కల్లూరు రానున్నారు. మండల పరిధి లింగాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ దేవరపల్లి అరుణ నాగ ప్రసాద్ నూతన గృహాప్రవేశం సందర్భంగా వారి ఆహ్వానం మేరకు ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు లింగాల గ్రామానికి వస్తున్నారని వారితో పాటు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరుకానున్నారని , బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని డి ఎన్ పి అధినేత, డిపిఆర్ ట్రస్ట్ చైర్మన్ దేవరపల్లి పట్టాభిరామ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఫామ్ హౌస్లలో పోలీసుల మెరుపు దాడులు 8 మంది పేకాట రాయుళ్లు అరెస్టు



వెల్దుర్తి, ఏప్రిల్ 19, (తెలంగాణ పత్రిక): మూడు ఫామ్ హౌస్ లో తమ సిబ్బందితో దాడులు చేయగా పేకాట ఆడుతున్న 8 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి మూడు కార్లు 11,580 రూపాయల నగదు సీజ్ చేయ %జ%డం జరిగిందని ఎస్సై సుభాష్ గౌడ్ తెలిపారుమెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కూచారం గ్రామ శివారులో వింటర్ గ్రీన్ లో గల మూడు ఫామ్ హౌస్ లో ఉక్క గంజాయి తాగుతూ పేకాట ఆడుతున్నారని సమాచారంతో సిఐ రంగాకృష్ణ ఆధ్వర్యంలో తమ సిబ్బందితో దాడులు నిర్వహించి ఎనిమిది మందిని పట్టుకొని వారి వద్ద నుండి 11 వేల 580 నగదు ఎనిమిది సెల్ ఫోన్లు మూడు కారులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తూప్రాన్ సిఐ రంగకృష్ణ తెలిపారు ఈ కార్యక్రమంలో మనోరబాద్ ఎస్సై సుభాష్ గౌడ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

## 25 నుంచి విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరం డిఇఓ



సంగారెడ్డి ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...సంగారెడ్డి పట్టణంలో పోతిరెడ్డిపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 25 నుంచి జూన్ 5వ తేదీ వరకు వేసవి శిబిరం నిర్వహిస్తున్నట్లు డీఈవో వెంకటేశ్వర్లు తెలిపారు. కుట్లు, అల్లికలు, సంగీతం, శాస్త్రీయ నృత్యం, చిత్రలేఖనం, స్టోరీ టెల్లింగ్, చదరంగం, పి ఎల్ ఎం తయారీ. వ్యక్తిత్వ వికాసం పై శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఉదయం 9 నుంచి 12:30 గంటల వరకు రోజు శిక్షణ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు వేసవి సెలవులు కావున 25 నుంచి వచ్చిన వారికి మంచి శిక్షణ మంచి శాస్త్రీయ నృత్య పోటీలు చిత్రలేఖనం స్టోరీ టెల్లింగ్ చదరంగం వంటి ఎన్నో అనుకూలమైన క్రీడలు నేర్చుకోవచ్చని డీఈవో తెలిపారు. ఈ యొక్క సంస్కృతికి అందరూ పోటీపడి రావాలని ఆయన సూచించారు. ఉచిత శిక్షణ ఉంటుంది కాబట్టి అందరూ హాజరుకావాలని ఆయన తెలిపారు.

## పిడుగు పడటం తో రెండు పాడి పశువులు మృతి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 19 శుక్రవారం కురిసిన అకాల వర్షాలకు పిడుగు పడటం తో యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం చల్లురు గ్రామానికి చెందిన రైతు ఎర్ర మంతపురి నర్సయ్య కు చెందిన రెండు పాడి పశువులు మృతి చెందాయి.. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మరణించిన పాడిపశువులను సందర్శించారు.అనంతరం రైతును ఓదార్చి, ధైర్యంగా ఉండాలని చెపుతూ ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆర్డీఓ కృష్ణ రెడ్డి కి కు ఫోన్ చేసి రైతు అందుకోవాలని ప్రభుత్వం నుండి వచ్చే సహకారం అందిచాలన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు...జిల్లా కలెక్టర్ హనుమంతరావు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 19ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ భారతి అవగాహన సదస్సులు గ్రామాలలో చేపడుతున్నందున ఈ నెల 21వ తేదీన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ హనుమంతరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని,ఫిర్యాదులు ఇచ్చేందుకు రావద్దని తెలిపారు.



## నవీన్ గుప్తా తీర్చిదిద్దిన ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19,(తెలంగాణ పత్రిక)శివ్వంపేట మండల కేంద్రం లో టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మన ఊరి మనబడి కార్యక్రమంలో భాగంగా నిర్మించిన ప్రాథమిక పాఠశాలను నిధులు నిలిచిపోవడంతో కాంట్రాక్టర్ మధ్యలోనే పనులు ఆపేయడంతో విద్యార్థులు ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు,ఉపాధ్యాయుల ద్వారా విషయం తెలుసుకున్న శివ్వంపేట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పులిమామిడి స్రవంతి నవీన్ గుప్తా సహృదయంతో పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాజకీయాలకు అతీతంగా పాఠశాల మరమ్మతులకు ముందుకు వచ్చి దాదాపుగా 9 లక్షల వరకు తన సొంత డబ్బులు ఖర్చు పెట్టి పాఠశాల మరమ్మత్తులో భాగంగా,పాఠశాలకు డోర్లు,కిటికీలు,ఫ్యాన్లు,గ్రీన్ బోర్డ్స్,నీటి కోసం వాటర్ ట్యాంక్,పాఠశాల ఆవరణంలో పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడానికి మహనీయుల చిత్రపటాలు,పిల్లలకు విద్యాబోధనకు ఉపయోగకరమైన తెలుగు వర్ణమాల,పిల్లల పెయింటింగ్స్, మొదలగు పిల్లలకు సౌకర్యార్థం ఏర్పాటు చేయడం అందరికీ తెలిసినవిషయమే, ఈరోజు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శివ్వంపేట పర్యటనలో భాగంగా ప్రాథమిక పాఠశాల ను సందర్శించి మోడల్ స్కూల్ కు దీటుగా తీర్చిదిద్దిన నవీన్ గుప్త ను శాలువాతో సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డి,డిప్యూటీ కలెక్టర్ నగేష్,ఆర్డీవో, ఎమ్మార్వో కమలాద్రి,డిప్యూటీ ఎమ్మార్వో షఫీవుద్దీన్,ఎంపీడీవో నాగేశ్వరరావు,పిఏసిఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి,వ్యవసాయ అధికారులు లావణ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరుణాకర్ రెడ్డి,లక్ష్మీ కాంతారావు,మాధవ రెడ్డి,సుధీర్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు వారాల గణేష్,మాజీ కో ఆప్షన్ మెంబర్ దావూద్,వేణుగోపాల్ రెడ్డి, వారాల గణేష్,ప్రభులింగం గౌడ్,అరుణ్ కుమార్,కములయ్య గారివెంకటేష్,ఈసారపు రాజు గౌడ్,శ్రీనివాస్ గౌడ్,సద్దాం,కమ్మరి ఆచారి,ఆంజనేయులుభారీ సంఖ్యలో పాల్గొన్నారు..

## దేశవ్యాప్తను సమ్మెను జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా కార్యదర్శి జి సాయిలు పిలుపు



సంగారెడ్డిజిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19,(తెలంగాణ పత్రిక)సంగారెడ్డి జిల్లా ఆత్మకూరు మండల పరిధిలోని దౌల్తాబాద్ లో సిఐటియు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు .కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20 న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి సాయిలు పిలుపునిచ్చారు.ఈ సమావేశానికి హాజరైన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ స్వాతంత్రానికి పూర్వం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు.నేటికి 29 కార్మిక చట్టాని రద్దు చేసి కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని మోడీ ప్రభుత్వాన్ని విమర్శించారు. 8 గంటలు ఉన్న కార్మికుల శ్రమ కాలాన్ని 12 గంటలకు పెంచిందని దుయ్యబట్టారు. యూనియన్ ల ఏర్పాటు చేసుకోవాలంటే కార్మికుల అవసరాన్ని బట్టి కాకుండా అధికారికి ఇష్టం ఉంటే యూనియన్ ఏర్పాటు చేయవచ్చు అనే పరిస్థితి ఇచ్చి యాజమాన్యాల చేతిలో యూనియన్ ని పెట్టిందని విమర్శించారు.కార్మికుల సమ్మె హక్కును ప్రశ్నార్థకం చేసిందని మోడీ ప్రభుత్వాన్ని విమర్శించారు. కార్మికుల కనీస వేతనాల పై , స్కీం వర్కర్స్ సమస్యలపై, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలపై పట్టించుకోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ లకు మాత్రం నేటికి 16 లక్షల 35 వేలకోట్లు కోట్లు మాఫీ చేసిందని విమర్శించారు.దేశ వ్యాప్తంగా సిఐటియు, ఏఐటీయూసీ, ఐ యన్ టి యు సి, హెచ్ యం యస్, ఐఎఫ్టీయు, టి ఆర్ యస్ కె వి లాంటి జాతీయ , రాష్ట్ర కార్మిక సంఘాలు ఈ సమ్మెలో పాల్గొంటున్నాయని కార్మిక హక్కుల కోసం జరిగే ఈ సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ పి మంగా, నాయకులు వీరేశం శేఖర్ బాలరాజ్ సాయిలు షబ్బీర్ బిక్షపతి గోపాల్ ప్రశాంతి విజయ తదితరులు పాల్గొన్నారు.

## కామన్ స్కూల్ విధానాన్ని వెంటనే అమలు చేయాలి



దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్19(తెలంగాణ పత్రిక):దుబ్బాక మండలం పెద్ద చికోడ్ గ్రామంలో హై స్కూల్లో రాష్ట్ర కౌన్సిలర్ గొట్టిపర్తి జానకి రాములు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పెద్ద చీకోడు ఉద్యోగ విరమణ అభినందన, విద్యా సదస్సుకు శనివారం ఎపిటిఎఫ్ పూర్వ అధ్యక్షులు వేణుగోపాల్ హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన విద్యా విధానం అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొండల్ రెడ్డి మాట్లాడుతూ తరగతి గది బోధనలో ఉపాధ్యాయులు ఎల్లప్పుడు నూతన పద్ధతులు అవలంబిస్తూ విద్యార్థులకు స్థాయికి అనుగుణంగా బోధించాలన్నారు.ముఖ్యమంత్రి సామర్థ్యాలపై మాట్లాడుతూ ప్రమోషన్లు, బదిలీలు ఉపాధ్యాయులకు ఇచ్చినప్పటికీ పాఠశాలల్లోని విద్యార్థులకు సామర్థ్యాలు రావడం లేదని అన్నారు. పిల్లల యొక్క ఇంటి భౌతిక పరిస్థితులు తల్లిదండ్రుల అక్షరాస్యత బాధ్యత పాఠ్య పుస్తకాలు ఉపాధ్యాయులు అంకితభావం అంశాలపై ఆధారపడి ఉంటుందని అన్నారు.జి తిరుపతిరెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రాథమిక విద్యపై ప్రభుత్వ విద్యారంగం లో అస్పష్టత ఉందని పరిష్కారం సర్కార్ ఆధ్వర్యంలో ప్రీస్కూలను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ప్రైవేట్ పాఠశాలలో ఉన్న నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ తరగతులకు విద్యార్థులు ఆకర్షింపబడుతున్నారని ప్రభుత్వ నిర్వాహణలో ప్రారంభిస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాల బ్రాండ్ ఇమేజ్ గా స్పష్టమైన విధానంతో ముందుకెళ్లాల్సిన రాష్ట్ర ప్రభుత్వం రోజుకో ప్రకటన చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సిహెచ్ విజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్, రాష్ట్ర కౌన్సిలర్లు జమీర్ మోహియుద్దీన్, గంగాభవాని, కే తిరుపతి, ఎంఈఓ జె.ప్రభుదాస్, ఆర్ పద్మయ్య, జి. ప్రవీణ్ బాబు, డి. అంజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఏ.నరసింహారెడ్డి, ర్యాకం మల్లేశం, జిల్లా కార్యదర్శులు ఏ.సత్యనారాయణ, విజయ్, శివాజీ, పి సత్య కృష్ణ, దుబ్బాక మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి రవీందర్ రెడ్డి, జి రాజు సీనియర్ నాయకులు పొనమల రాములు, జె. విష్ణువర్ధన్, సాదత్అలీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు జీవిత పాఠాలు నేర్పాలి

### - మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక):సబ్జెక్టు చెబితే కేవలం మార్కులు మాత్రమే వస్తాయి. దాంతో పాటు జీవిత పాఠాలు కూడా చెప్పాలని మహాత్మా గాంధీ స్వయంగా చెప్పారు... నిజ జీవితం కేవలం పుస్తకాల్లో మాత్రమే ఉండదు... నిత్య జీవితంలో మన ఆచరించే పద్ధతుల్లో ఉంటుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. సిద్దిపేటలోని మెట్రో గార్డెన్ లో శనివారం జరిగిన "భద్రంగా ఉండాలి.. భవిష్యత్ లో ఎదగాలి" అనే అంశంపై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో తల్లిదండ్రులు, గురువులు, చదివిన పాఠశాలను ఎప్పుడూ మర్చిపోవద్దని చెప్పారు. ఉపాధ్యాయులను మనసులో కూడా తిట్టుకోవద్దని, విద్యార్థులు బాగా చదవాలి, జీవితంలో పైకి రావాలని ఉపాధ్యాయులు కోరుకుంటారని తెలిపారు.విద్యార్థులు ఎంత ఎదిగితే ఉపాధ్యాయులు అంత ఉప్పొంగుతారని వివరించారు. శిష్యులు తమ కంటే ఉన్నత స్థానంలో ఉండాలని గురువులు ఆశ పడతారని అన్నారు. మంచి కోరే టీచర్లకు ప్రతి ఒక్కరూ గౌరవం ఇవ్వాలని పేర్కొన్నారు. విద్యార్థులు వేసవి సెలవులను మొబైల్ లో గేమ్స్ ఆడుకుంటూ, రీల్స్ చూస్తూ సమయాన్ని దుర్వినియోగం చేయవద్దని సూచించారు.వేసవి సెలవుల్లో చెరువులు, బావులు, ప్రాజెక్టులు, కాలువల్లో ఈతకు వెళ్లొద్దన్నారు. తల్లిదండ్రులకు చెప్పకుండా సైకిళ్ళు, మోటార్ సైకిళ్ళు నడప వద్దని, రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. ఇటీవల కారులో ఊపిరాడక ఇద్దరు చిన్నారులు మరణించారన్నారు. ఎక్కడికి వెళ్తున్నారు? ఎందుకు వెళ్తున్నారో ఇంట్లో తల్లిదండ్రులకి చెప్పి వారు అనుమతిస్తేనే వెళ్ళాలని చెప్పారు. వేసవి సెలవులను కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకొని, బుక్స్ చదవడం, డాన్స్, మ్యూజిక్ నేర్చుకోవడం, తల్లిదండ్రులకు పనుల్లో సాయం చేయడం వంటివి చేసి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరో తరగతి చదువుతున్న సాత్విక అనే చిన్నారి మాట్లాడుతూ తన తండ్రి మరణించారని, తన భాధ్యతలు తన తల్లి కష్టపడి చూసుకుంటూ.. చదివిస్తునాదని కన్నీళ్లు పెట్టుకుంది. ఆ చిన్నారిని ఓదారుస్తూ హరీశ్ రావు కంటతడి పెట్టుకున్నారు. ఈ దృశ్యం పలువురి కదిలించింది.



## కన్నీరు కార్చిన తన్నీరు..!



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక): సిద్దిపేటలో విద్యార్థుల కోసం భద్రంగా ఉండాలి భవిష్యత్తులో ఎదగాలి అనే అంశంపై శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఓ చిన్నారి తన ఆవేదన చెప్పి అందరినీ కంట తడి పెట్టించింది. తండ్రి చనిపోయాడు తన బాధ్యతలన్నీ తల్లి ఎంతో కష్టపడి చూసుకుంటుందని ఆరో తరగతి చదువుతున్న చిన్నారి సాత్విక తన ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీరు పెట్టుకుంది. దీంతో అక్కడే ఉన్న హరీశ్ రావు చిన్నారిని అక్కున చేర్చుకుని ఆ అమ్మాయిని ఓదార్చారు. చిన్నారితో పాటు మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు కంటతడి పెట్టుకున్నారు. ఆవేదనకు లోను కావద్దని తాను అన్ని విధాల అండగా ఉంటానని చిన్నారి భరోసానిచ్చారు. కార్యక్రమం పూర్తయ్యే వరకు ఆ చిన్నారిని తన పక్కనే కూర్చోపెట్టుకొని మనోధైర్యాన్ని కల్పించారు.

## రజతోత్సవ సభకు తరలిరావాలి....- మల్లమారి రాజు



నంగునూరు, ఏప్రిల్ 19(తెలంగాణ పత్రిక):వరంగల్ లో ఈనెల 27వ తేదీన నిర్వహించే బీ ఆర్ ఎస్ రజతోత్సవ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుండి నాయకులు, విద్యార్థులు, యువకులు భారీగా తరలిరావాలని కొనాయిపల్లి గ్రామ శాఖ బీ ఆర్ ఎస్ అధ్యక్షుడు మల్లమారి రాజు కోరారు. శనివారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కోనాయిపల్లి గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ రజతోత్సవ సభకు యువకులు, విద్యార్థులు పాదయాత్రగా తరలి వెళ్లాలని పిలుపు ఇచ్చారు. పాదయాత్రలో వివిధ గ్రామాల నుండి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, యువకులు భారీగా పాల్గొంటు న్నట్లు తెలిపారు. పాదయాత్రను ఈనెల 25 వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు మాజీమంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు సిద్దిపేటలో రంగదాంపల్లి అమరవీరుల స్థూపం వద్ద ప్రారంభిస్తారని అన్నారు. పాదయాత్రను ప్రారంభించిన అనంతరం మాజీ మంత్రి హరీశ్ రావు పాదయాత్రలో పాల్గొంటారని తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి నాయకులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాదయాత్రలో పాల్గొనాలని రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలు ముద్దు- ప్రైవేట్ పాఠశాలలు వద్దు



మునగాల – ప్రతినిధి, ఏప్రిల్ 19, (తెలంగాణ పత్రిక) మునగాల మండలం కొక్కిరేణి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల ఆధ్వర్యంలో శనివారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గ్రామంలో ప్రైవేటు పాఠశాలలో చదువుకునే విద్యార్థిని, విద్యార్థుల ఇంటికి వెళ్లి 'ప్రభుత్వ పాఠశాలలు ముద్దు– ప్రైవేట్ పాఠశాలలు వద్దు' అనే నినాదంతో, 'మన స్కూల్ ని మనం కాపాడుకుందాం' అనే నినాదంతో విద్యార్థులతో ర్యాలీగా ఇంటి ఇంటికి తిరిగి విద్యార్థులని ప్రభుత్వ పాఠశాలలుకు పంపించే విధంగా బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్లు శ్రీనివాస్ రెడ్డి, అన్నపూర్ణ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, స్కూల్ చైర్మన్ ధనలక్ష్మి, లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు, మాజీ ఉప సర్పంచ్ రావులపెంట బ్రహ్మం, సింగిల్ విండో డైరెక్టర్ నిడిగొండ శంబయ్య, వి.బి.కె వట్టెపు చిన్న సైదులు, షేక్ అత్తర్ పాషా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో హై కోర్టు జడ్జి కళాసికం సుజనా ఘన సన్మానం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 19 యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక రైల్వే గేటు సమీపన గల కళాసికం శ్యామ్ గృహంలో మొదటిసారిగా ఆలేరు కు వచ్చిన సందర్భంగా గౌరవ హైకోర్టు జడ్జి కళాసికం సుజనా ను ఫ్రెండ్స్ క్లబ్ ఆలేర్ పక్షన వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య,ఉపాధ్యక్షులు మొరిగాడి వెంకటేశ్వర్లు,కోశాధికారి బొమ్మల మల్లేశం,ప్రధాన కార్యదర్శి కళాసికం శ్రీనివాస్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎంఎన్.విజయ కుమార్,భాస్కర్,సీనియర్ ఫిజికల్ డైరెక్టర్,మాదాను జోసెఫ్,సీనియర్ ఫుట్బాల్ క్రీడాకారుడు శ్రీనివాస్,ఫ్రెండ్స్ క్లబ్ సహాయ కార్యదర్శి పూల చంద్రకుమార్,క్లబ్ సభ్యులు యాట సందీప్,సోదరి రోజా లు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల లయన్స్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక





నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 19నేరేడుచర్ల లయన్స్ క్లబ్ 2025–26 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారులుగా పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి, చల్లా ప్రభాకర్ రెడ్డి, బట్టు మధు నేతృత్వంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షులుగా గుండ్రెడ్డి సైదిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా షేక్ యూసుఫ్, కోశాధికారిగా సరికొప్పుల నాగేశ్వరరావు ఎంపికయ్యారు. ఉపాధ్యక్షులుగా గుండా సత్యనారాయణ, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, కీత కనకయ్య, యారవ సురేష్ ఎన్నికయ్యారు. జి ఏ టి కన్వీనర్లుగా రాచకొండ శ్రీనివాసరావు, చిలకరాజు శ్రీను, చిత్రం విశ్వనాథ్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో కొణతం కృష్ణారెడ్డి, క్రాంతి కుమార్, ఎడవల్లి సత్యనారాయణ రెడ్డి, ములగుండ్ల వెంకటరెడ్డి, ఉప్పల లక్ష్మారెడ్డి, రాచకొండ విజయలక్ష్మి, కోటేశ్వరరావు, శంకరాచారి,,నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# పేదల కడుపు నింపేందుకు సన్నబియ్యం పంపిణీ..

**- గారిబోళ్ల ఆరోగ్యం,ఆత్మగౌరవం పెంచిన కాంగ్రెస్ సర్కార్..- పేదలకు పెద్ద దిక్కుగా దేశానికి మార్గదర్శిగా తెలంగాణ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి ఇంటికి అభివృద్ధి, సంక్షేమం... .కడుపు నిండా బువ్వ పెట్టిన రేవంత్ ను నిండు మనసుతో ఆశీర్వదించాలి : నీలం మధు ముదిరాజ్- ముత్తంగిలో దళితుల ఇంట్లో రేషన్ బియ్యంతో భోజనం...ఆప్యాయంగా భోజనం పెట్టిన దళిత సోదరుడు విఠల్ కుటుంబాని శాలువాతో సత్కరించిన నీలం.**

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19, (తెలంగాణ పత్రిక)పేదింటి బిడ్డలు పస్తులుండకుండా ప్రతి పేదోడి కడుపు నింపేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ముత్తంగిలో దళిత సోదరుడు సాదుల విఠల్ గారి ఇంట్లో రేషన్ సన్న బియ్యంతో వండిన భోజనం వారి కుటుంబసభ్యులతో కలిసి చేశారు. ఈ సందర్భంగా సన్నబియ్యం పంపిణీ తో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న పాలనపై వారి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. దీనికి ఆ కుటుంబ సభ్యులతో పాటు చుట్టూ పక్కల ప్రజలు సానుకూలంగా సమాధానం చెప్పి ఇందిరమ్మ పాలన పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ ద్వారా గరీబోళ్ల కడుపు నింపడంతో వారికి ఆరోగ్యంతో పాటు ఆత్మ గౌరవం పెరిగిందన్నారు. సన్నబియ్యం పంపిణీతో సంపన్నులు తినే ఆహారాన్ని పేదలకు సైతంఅందిస్తున్నామన్నారు. గతంలో దొడ్డు బియ్యం పంపిణీతో అన్నం తినలేక పేదలు తీవ్ర ఇబ్బందులు పడేవారని మరొకపక్క దొడ్డు బియ్యం పక్కదోవ పట్టి దళారుల దందాకు ఉపయోగపడేవన్నారు. అందుకే నిరంతరం పేదల సంక్షేమం అభివృద్ధి కోసం ఆలోచించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి పేద బిడ్డ కడుపు నింపాలనే తలంపుతో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారని తెలిపారు.




తెలంగాణ ప్రభుత్వ పాలన అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు పెద్దదిక్కుగా దేశానికి మార్గదర్శిగా నిలుస్తున్నాయని కొనియాడారు. అందుకు సన్న బియ్యం పంపిణీతో పాటు సబ్సిడీ ద్వారా 500 గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్, పేదల ఇండ్లకు ఉచిత విద్యుత్ తో పాటు ఇందిరమ్మ ఇండ్లు, బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ అంశాలను ఉదహరించారు. గత పది ఏళ్ల కేసీఆర్ పాలనలో దివాలా తీసిన తెలంగాణను ఒకవైపు గాడిలో పెడుతూనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ సర్కార్ ప్రతి ఇంటికి అభివృద్ధి సంక్షేమం అందేలా పాలన కొనసాగిస్తుందన్నారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని విడతలవారీగా అమలు చేసే విధంగా సర్కార్ ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతుందన్నారు. నిరంతరం పేదోడి సంక్షేమం కోసం ఆలోచిస్తు కడుపునిండా బువ్వ పెట్టి, వారి ఆర్థిక అభ్యున్నతికి సంక్షేమ పథకాల అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రజలంతా నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సి ప్రభాకర్ రెడ్డి, ముత్తంగి మాజీ ఎంపీటీసీ గడ్డ యాదయ్య, నాయకులు తూర్పు శ్రీను,అశోక్,సన్నీ యాదవ్,శంకర్, దశరథ్, వెంకటేష్,శ్రీను,ప్రవీణ్, కాళిదాస్, రాజు,బాలరాజు శ్రీకాంత్,యాదయ్య,శ్రీ రామ్, సోమేష్ సత్యా నారాయణ, దత్తు నందు కార్యకర్తలు, విఠల్ కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే బిఆర్ఎస్ గెలుస్తుంది

**- బిఆర్ఎస్ రజితోత్సవ సభకు జాతరలా తరలి రావాలి - బిఆర్ఎస్ జండా పండుగను విజయవంతం చేయాలి - మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య, మాజీ డిసిసిబి చైర్మన్ మహేందర్ రెడ్డి**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 19 ఇప్పటికిప్పుడు శాసనసభ ఎన్నికలు నిర్వహిస్తే బిఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య, మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి సవాల్ విసిరారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో దొంతూరి సోమిరెడ్డి గార్డెన్ లో ఈనెల 27న ఎల్కతుర్తి లో టీఆర్ఎస్ ప్రజాతోత్సవ బహిరంగ సభ జన సమీకరణ సందర్భంగా కార్యకర్తలతో చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు అయి 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా గులాబీ పండుగను విజయవంతం చేయాలని కోరారు.లక్షలాదిమంది కార్యకర్తలు తరలి రావాలన్నారు. రాష్ట్రంలో మోసపూరిత హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ఏ ఒక్క ఆమె పూర్తి చేయలేదని మండిపడ్డారు.ప్రతి ఒక్కరూ రేవంత్ రెడ్డి పాలనను తిట్టుకుంటున్నారన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి మీద ఇంత వ్యతిరేకం రాలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఊర్లో రైతుబంధు పూర్తిగా పడలేదన్నారు.రాష్ట్రంలో మళ్లీ కేసిఆర్ సీఎం ఎప్పుడు అవుతారు అని ప్రతి ఒక్కరూ అంటున్నారు అన్నారు. అధికారం పోయేసరికి రెవెన్యూ శాఖ అధికారులు పోలీసు అధికారులు కాంగ్రెస్ పార్టీకి తొత్తుగా పని చేస్తున్నాయన్నారు.తొందర్లోనే టిఆర్ఎస్ పార్టీ అధికారం వస్తుంది అప్పుడు ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే నీళ్ల ఐలయ్య కాదని భూదందా ఐలయ్య అని మండిపడ్డారు.ఆలేరు మండలంలో రెండు గ్రామాలలో భూమి తన అనుచరులకు రిజిస్ట్రేషన్ చేయడం నిజం కాదా అన్నారు.పాడి పరిశ్రమ టిఆర్ఎస్ పార్టీ అధికారం ఉన్నప్పుడు ఎట్లా ఉంది ఇప్పుడు ఎట్లా ఉంది గుర్తు చేసుకోవాలన్నారు.పాల ఉత్పత్తిదారులు



ఆలేరులో అధిక సంఖ్యలో ఉండగా వారికి ఎప్పటికీ అప్పుడు బిల్లులు ఇవ్వడంలో ముందుండేది అన్నారు ఇప్పుడు ఆరు నెలలు వచ్చినా సరే ఇంతవరకు పాల బిల్లులు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ఎలుకతుర్తిలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు ప్రతి గ్రామం నుండి ఒక బస్సు నిండాలి అన్నారు మన నియోజకవర్గం నుండి 10000 మంది తగ్గకూడదు అన్నారు.గ్రామస్థాయిలలో మీటింగ్లు పెట్టి జన సమీకరణ తరలించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి,పార్టీ మండల,పట్టణ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, పుట్ట మల్లేష్,పిఎసిఎస్ చైర్మన్ మల్లేష్,మాజీ చైర్మన్ శంకరయ్య,మాజీ పట్టణ అధ్యక్షులు వెంకటేష్,మండల సెక్రెటరీ జనరల్ రచ్చ రామనర్సయ్య,మాజీ సర్పంచ్ రాంప్రసాద్, బొట్ల పరమేశ్వర్, కుండే సంపత్,కోటగిరి పందరి,నాగరాజు,జంగస్వామి,సుంచు మహేందర్, బండ మహేందర్, జనగాం వెంకట పాపిరెడ్డి,వెంట్రుక మధు, గంపల విజయ్,మహేందర్ రెడ్డి,గుర్రాల బాలరాజు,పంతం కృష్ణ,జింకల రామకృష్ణ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గరిడేపల్లి మండలలో ముందస్తు బడిబాట కార్యక్రమం

## "ప్రైవేట్ పాఠశాల వద్దు - ప్రభుత్వ పాఠశాల ముద్దు"

## "బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలి "

గరిడేపల్లి: ఏప్రిల్19(తెలంగాణ పత్రిక) గరిడేపల్లి మండలాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు చాలా ఉత్సాహపరితంగా ముందస్తు బడి బాట కార్యక్రమం మండల విద్యాధికారి శ్రీ పానుగోతు చత్రునాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు.విద్యార్థులతో ర్యాలీగా విధులలో తిరుగుతూ మరియు ప్రాథమిక పాఠశాలలు ఎంపీపీ ఎస్ గరిడేపల్లి, ఎంపీపీ ఎస్ తుంబాయిగడ్డ, ఎంపీపీ ఎస్ గుండాలమిట్ట, పాఠశాలలో ఐదవ తరగతి పూర్తయిన విద్యార్థులును మరియు వారి తల్లిదండ్రులను కలవడం జరిగింది."ప్రైవేట్ పాఠశాల వద్దు – ప్రభుత్వ పాఠశాల ముద్దు" "బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలి " అని నినాదాలు ఇస్తూ బడిబాట ర్యాలీ ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వము విద్యార్థులకు అనేక రకాలు అనగా మధ్యాహ్న భోజనం వారానికి మూడు గుడ్లు, ఉచిత పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్స్,నోట్ బుక్స్, ట్రాన్స్ పోర్ట్ అలవెన్స్, ఉచిత ఏకరూప దుస్తులు,మరియు రాగి జావా,వంటి సౌకర్యాలు కలిపిస్తున్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో బాగా చదువుకున్న ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తారని ఇంటింటికి తిరిగి బడిబాట ప్రచారం చేయడం జరిగింది. జడ్.పి.హెచ్.ఎస్ గరిడేపల్లి పాఠశాలలో ఆరవ తరగతి లో పదిమంది విద్యార్థులు చేరినారు అదేవిధంగా మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ గడ్డిపల్లి, యుపిఎస్ సర్వారం, యుపిఎస్ తాళ్ల మల్కాపురం,



ఎంపీపీ ఎస్ మంగాపురం ఎంపీపీ ఎస్ కితవారిగూడెం, ఎంపీపీ ఎస్ కాల్వపల్లి , గారకుంటతండా బడిబాట కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసన్న కుమారి,బుచ్చిరెడ్డి సాయిలు సత్యనారాయణ నాగేందర్ హుస్సేన్, వినీలరాణి శోభన ధనలక్ష్మి కిషోర్ బాబు దీప్తి సౌజన్య, ముత్యాలరావు,రాజారావు వీరబాబు,ఉమా,గోవిందు,బాలస్వామి, నాగేశ్వరరావు సీఆర్పీలు రాతికింది రామకృష్ణ,అశోక్ కుమార్,రాములు,వెంకటేశ్వర్లు,వై.ఉమా మరియు విద్యార్థులువారి తల్లిదండ్రులు దుర్గా ప్రసాదు, శ్రీలత నాగయ్య, వీరస్వామి, పద్మ,రేణుక తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అకాల వర్షాలు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల పై ప్రత్యేక చర్యలు చేప్పటాలి

**-వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి-మిల్లర్లు మిల్లింగ్ చేసి ఎఫ్.సి.ఐ కి అప్పగించుకుండా బయట అమ్ముకుంటే పి.డి. యాక్ట్ పెట్టాలని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19 తెలంగాణ పత్రిక: రాష్ట్రంలో అకాల వర్షాలు కురుస్తున్నందున వరి ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి, రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని మిల్లర్లు మిల్లింగ్ చేసి ఎఫ్.సి.ఐ కి అప్పగించుకుండా దొంగతనంగా బయట అమ్ముకుంటే పి.డి.యాక్టు పెట్టాలి – రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్రంలో అకాల వర్షాలు కురుస్తున్నాయని, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసేవిధంగా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలనీ రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లతో వరి ధాన్యం కొనుగోలు, చౌక ధర దుకాణాల్లో సన్న రకం బియ్యం పంపిణీ పై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని మిల్లర్లు మిల్లింగ్ చేసి ఎఫ్.సి.ఐ కి సకాలంలో అప్పగించాల్సి ఉంటుందని, అలా కాకుండా మిల్లర్లు ధాన్యాన్ని దొంగతనంగా బయట అమ్ముకుంటే పి.డి. యాక్ట్ పెట్టాలని కలెక్టర్లను సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు ఉండాలని ప్యాడి క్లీనర్లు, ఎండపెట్టే యంత్రాలు, తేమ కొలిచే యంత్రాలు, సరిపడ తూకం మిషన్లు, గన్ని బ్యాగులు, టార్పాలిన్ వంటి మౌలిక వసతులు అన్ని కొనుగోలు కేంద్రాల్లో ఉండేవిధంగా చూసుకోవాలని ఆదేశించారు. నిబంధన ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలని వరి కోత యంత్రాలు 18– 20 ఆర్.పి.యం, బ్లోయర్ నడుస్తుండగా కోతలు వేయాలని దీనిపై హార్వెస్టర్లకు శిక్షణ ఇప్పించాలని సూచించారు. చౌక ధర దుకాణాల్లో సన్న రకం బియ్యం సరఫరా సజావుగా జరిగేవిధంగా చూడాలని సూచించారు. కొన్ని చోట్ల అన్నం ముద్దగా అవుతుందని ఫిర్యాదులు వస్తున్నాయని, బియ్యంలో 25 శాతం కంటే ఎక్కువ నూకలు ఉండటానికి వీలులేదని తెలిపారు. కలెక్టర్లు చౌక ధర దుకాణాలను సందర్శించి ర్యాండంగా పరీక్షించాలని సూచించారు. పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామాల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా కలెక్టర్లు తగు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. చౌహాన్ మాట్లాడుతూ కొత్తగా ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్లు, ప్యాడీ ఎండబెట్టే యంత్రాలు వంటి మౌలిక సదుపాయాలు కొనుగోలు కు అవసరమైన ప్రతిపాదనలు పంపాలని సూచించారు. బ్యాంక్ గ్యారంటీ ఇవ్వని, అగ్రిమెంట్ చేసుకోని మిల్లులకు ధాన్యం కేటాయించవద్దని, మిల్లర్లతో మాట్లాడి పాత బకాయిలు వాసులు చేసి వారితో అగ్రిమెంట్ చేసుకొని ధాన్యం కేటాయించే విధంగా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ గత 2023హ24 సీజన్ సంబంధించి మిల్లర్ల నుండి 72 శాతం సి.యం.ఆర్ ధాన్యం సేకరించి ఎఫ్.సి.ఐ కి అప్పగించడం జరిగిందని ధాన్యం స్పగించాని మిల్లుల పై చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్ కు సంబంధించి సైతం 50 శాతం సి.యం.ఆర్ వసూలు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం 19 మిల్లులతో అగ్రిమెంట్ చేసుకోవడం జరిగినట్టు తెలిపారు. జూరాల ప్రాజెక్ట్ లో నీటి నిల్వలు తగ్గిపోయినందున తాగు నీటి అవసరాలకు తప్ప వ్యవసాయ సాగుకు ప్రస్తుతం నీటి విడుదల చేయలేమని, కర్నాటక రాష్ట్రంతో మాట్లాడి జూరాలకు కొంత నీటి విడుదల జరిగే విధంగా చూడాలని మంత్రిని కోరారు. అదనపు కలక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, పౌర సరఫరాల అధికారి విశ్వనాథ్, ఇరిగేషన్ అధికారులు, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్ కో ఆపరేటివ్ అధికారి బి.రాణి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ వర్కర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి రవి డిమాండ్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– ఏప్రిల్ 19. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మహబూబాద్ జిల్లా, కొత్తగూడ మండలం. తెలంగాణ రాష్ట్రంలోని 92,000 మంది గ్రామపంచాయతీ వర్కర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. శనివారం కొత్తగూడ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సిబ్బంది సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి రవి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక 4 చట్టాలను వెంటనే విరమించాలని ఆయన డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం అనే పద్ధతిలో, సిబ్బంది వేతనాలను పెంచాలని ఆయన కోరారు. ప్రతినెల ఒకటో తారీకు నాడే వేతనాలు సిబ్బందికి అందించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. లేనియెడల అన్ని కార్మిక సంఘాలతో కలిసి ఉద్యమాలను ఉదృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ నెల 24వ తారీఖున టియుసిఐ, సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్టియు తదితర సంఘాల ఆధ్వర్యంలో, మహబూబాబాద్ పట్టణంలో జరగబోయే సదస్సుకు గ్రామపంచాయతీ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కార్మికులను కోరారు. తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్



యూనియన్ కొత్తగూడ మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా మిడతపల్లి రవి, ఉపాధ్యక్షులుగా చింత యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా చిరబోయిన కుమారస్వామి, సహాయ కార్యదర్శిగా ల్యాదల్ల రాకేష్, కోశాధికారిగా కత్తి సాగర్, కార్యవర్గ సభ్యులుగా కవిత, చింత సంజీవ, పాష, చిరబోయిన రవి, ఎర్ర రామచందర్, మిడితపల్లి మహేష్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ నాయకులు ల్యాదల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం తీసుకున్న ప్రతిష్టాత్మక నిర్ణయమే సన్న బియ్యం పంపిణీ:.ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక): నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండల ముద్దునూరు గ్రామంలో రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యంతో ముద్దునూరు గ్రామానికి చెందిన చింత సురేష్–ఇంద్ర ఇంట్లోలో ఏర్పాటు చేసిన భోజనం తిన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ,ఎంపీ పోరిక బలరాం నాయక్ జిల్లా కలెక్టర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ,ఆర్ డిఓ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తోపాటు గ్రామస్తులతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం... తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉపయోగపడుతుందని, ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమని,పేద ప్రజలు ఆకలితో బాధపడకుండా పోషకాహారాన్ని పొందాలన్నదే ఈ పథక ప్రధాన ఉద్దేశమని వివరించారు.సన్న బియ్యం అమలులో ఎలాంటి ఇబ్బందులు లేని విధంగా చర్యలు తీసుకోవాలని,పంపిణీ వ్యవస్థలో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచించారు.రేషన్ కార్డు లబ్ధిదారులు మాట్లాడుతూ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం,ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు, ఇంతకు ముందు కిరాణా దుకాణాలలో సన్న బియ్యం కొనుగోలు చేసేవారని,ఇప్పుడు ఖరీదు చేసే అవసరం లేకుండా ప్రభుత్వం ఉచితంగా సన్న బియ్యం అందిస్తుందని రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు

**- అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భావం- ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలి- తాళ్ళు,తరుగు పేరిట ఎటువంటి కోతలు పెట్టవద్దు- సన్న బియ్యం సరఫరా,ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 19 ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు తీసుకోవాలని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సన్న బియ్యం సరఫరా ,ధాన్యం కొనుగోలు పై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్.చౌహాన్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు.దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని,వానాకాలంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం,యాసంగి లో 127.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పంట పండిందని అన్నారు.వానాకాలం పంట కొనుగోలు సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు కలెక్టర్లకు,అదనపు కలెక్టర్ లు,పౌర సరఫరాల అధికారులకు,ఇతర సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు.వాన కాలం కంటే అదనంగా యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు.ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు.రైస్ మిల్లర్లు తాళ్ళు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధిక ప్రాధాన్యత అందించాలని,దీనికి అనుగుణంగా జిల్లాలలో ఐకెపి,ప్యాక్స్ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలలో ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలలో మౌలిక వస్తువుల కొరత ఉంటే కలెక్టర్లు వాటిని కొనుగోలు చేయవచ్చని మంత్రి తెలిపారు.భారత ఆహార సంస్థ మార్గదర్శకాలు ప్రకారం నూకల శాతం 25 దాటకుండా చూడాలని అన్నారు.ప్రభుత్వం అందించే ధర కంటే అధికంగా అందిస్తే మాత్రమే రైతులు ప్రైవేట్ గా బియ్యం అమ్ముకోవాలని,తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లో అమ్మడానికి వీలు లేదని అన్నారు.మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని,దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు.సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు,ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని,84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందని అన్నారు.13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని



రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు.సన్న బియ్యం నాణ్యత పై సామాజిక మాధ్యమాల్లో అక్కడక్కడ వస్తున్న వ్యతిరేక వార్తలను పరిశీలించి తప్పుడు వార్తలైతే వెంటనే ఖండించాలని మంత్రి అధికారులకు సూచించారు.నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో ఎక్కడైనా త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు,కొరత ఎక్కడైనా ఉంటే సమాచారం అందించాలని,వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, సివిల్ సప్లై మేనేజర్ శ్రీనివాస్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్,జిల్లా పంచాయతీ అధికారి సునంద,జిల్లా మార్కెటింగ్ అధికారి సబితా,సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రేణికుంటా గ్రామంలో పిడుగు పడటం తో సుమారు 50 గొర్రెలు,మేకలు మృతి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 19శుక్రవారం కురిసిన అకాల వర్షాలకు పిడుగు పడటం తో యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రేణికుంటా గ్రామంలో రైతు బండి మల్లయ్యకు చెందిన 50 మేకలు గొర్రెలు మేకలు మృతి చెందాయి.ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మరణించిన మేకలు గొర్రెలను సందర్శించారు.అనంతరం రైతును ఓదార్చి, ధైర్యంగా ఉండాలని చెపుతూ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంత రావు గారికి ఫోన్ చేసి పాడిరైతు మల్లయ్యను అందుకోవాలని ప్రభుత్వం నుండి వచ్చే సహకారం అందిచాలన్నారు.

## కృష్ణానదిలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం



మఠంపల్లి, ఏప్రిల్ 19(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం గుండ్లపల్లి సమీపంలోని కృష్ణానదిలో గుర్తుతెలియని మృతదేహంను పోలీసులు గుర్తించారు. ఇందుకు సంభందించి మఠంపల్లి ఎస్ ఐ పి. బాబు తెలిపిన వివరాలప్రకారం గుండ్లపల్లి పంచాయతీ కార్యదర్శి సమాచారం మేరకు గ్రామశివారులో ఉన్న కృష్ణానది వద్దకు వెళ్లిచూడగా సుమారు 35, 40 సంవత్సరాలమధ్య వయస్సు కలిగిన మగ వ్యక్తి చనిపోయి నీటిలో ఉండటంవలన పూర్తిగా కుళ్ళిపోయి ఉన్నాడు. ఇట్టివ్యక్తి యొక్క వివరాలు తెలియవలసి ఉన్నది. ఈవిషయంపై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ పి. బాబు తెలిపారు.

## గుండాలలో జై బాబు జై భీమ్ జై సంవిదన్ కార్యక్రమం




గుండాల, తెలంగాణ పత్రిక: గుండాల మండలం లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు ఏలూరు రాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు అనంతరం యాదగిరి గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర పన్నుతుందని మహాత్ముల ఆశయాలను కొనసాగించెందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. తదనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సన్న బియ్యం కార్యక్రమంలో భాగంగా దళితవాడలో నాయకులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు అనపర్తి యాదగిరి, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు ఎండి. షర్ఫుద్దీన్, పిఏసిఎస్ చైర్మన్ లింగాల భిక్షం, దేవనబోయిన ఐలయ్య, చిందం ప్రకాష్, ఇమ్మడి దశరథ దార సైదులు జోగు రమేష్, పొడిశెట్టి వెంకన్న నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలల ట్వినింగ్ కార్యక్రమం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఏప్రిల్ 19. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ మహబూబాబాద్ జిల్లా ఆధ్వర్యం లో, నేడు జడ్పిహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో ట్వినింగ్ కార్యక్రమం అనగ, పాఠశాలల భాగస్వామ్యం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాలలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఎంఈఓ రవికుమార్ మాట్లాడుతూ.. పాఠశాలల మధ్య సహకారం ఉండాలని విద్యార్థుల సామర్థ్యాలను వెలికి తీసే ఇలాంటి కార్యక్రమంలో, విద్యార్థులు పాఠశాలలు ఉత్సాహంగా పాల్గొనాలని సూచించారు. ఇందులో భాగంగా ఐదు, ఆరు, ఏడు తరగతుల విద్యార్థులు వివిధ అంశాలలో తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించారు. ఉత్తమ ప్రదర్శన ప్రదర్శించిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమం జడ్పిహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో కొనసాగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు క్రీడలలో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.




# పర్యావరణాన్ని రక్షించేవారు నవతరం విద్యార్థులే

**- ఉన్నత విద్యాశాఖ మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి**

**- కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ 15 సంవత్సరాల ఉత్సవాల లో భాగం గా....**






హైదరాబాద్ ఏప్రిల్ 19(తెలంగాణ పత్రిక) : కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యూత్ లీడర్స్ కాంక్లేవ్ ఫర్ బెటర్ ఎర్త్ యూత్ లీడర్ కార్యక్రమానికి కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ అధ్యక్షురాలు లీలా లక్ష్మారెడ్డి సభ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాఉన్నత విద్యాశాఖ మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ . కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సమాజ శ్రేయస్సు కోరే ఒక అద్భుతమైనటువంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి పుడమి తల్లి సేవ చేయడానికి 15సంవత్సరాలుగా నిర్విరామంగా చేస్తున్న సేవలు అభినందనీయం అని కొనియాడారు. వేదిక ముందు 500 మంది యువ సైనికులను నవతరం పర్యావరణాన్ని రక్షించేవారు విద్యార్థులని వీరందరినీ ఒక దగ్గరకు తీసుకు వచ్చినందుకు సంతోషంగా ఉందని, వారందరినీ అభినందించారు.. పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత అందరి పైన ఉంది. ఉన్నత విద్యలో భాగంగా పర్యావరణం పైన సరైన సిలబస్ ను కూర్పు చేసి ఉన్నత విద్యలో ప్రవేశపెడతామని సీజిఆర్ ఇచ్చిన సూచనలు పాటిస్తామని ఉన్నత విద్యలో ఉన్న అవకాశాలన్నీ వినియోగించుకొని పర్యావరణాన్ని కాపాడుతామని సందేశించారు. సభ అధ్యక్షత వహించిన సీజీఆర్ అధ్యక్షురాలు లీలా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆలోచన విధానం పైనే ఈ సమాజం ఆధారపడి ఉంటుందని అన్నారు. చెట్లను నరకడం అంటే మనుషులను చంపేయడం కిందే లెక్క అని మరోసారి వారికి ఉద్ఘాటించారు. మన చుట్టూ ఉండే చెట్లని మాత్రమే ఎదగనివ్వాలి బయటి వంటి ఇతర దేశాలు చెట్లు ఇక్కడ ఎదగలేవు సహజమైన చెట్లు కరిగిపోతున్నాయి కాబట్టి సహజ సంపదను మనము కాపాడుకోవాలి అని సందేశించారు, ఐక్య రాజ్య సమితి చెప్పినటువంటి సస్టైనబుల్ గోల్స్ మంచి సాఫీ జీవితానికి ఉపయోగపడతాయని, ఎర్త్ లీడర్స్ వాటిని ముందుకు తీసుకెళ్లాలని కోరారు.మరో వక్త వందేమాతరం ఫౌండేషన్ రవీందర్ మాట్లాడుతూ మనం సంపాదించుకున్న డిగ్రీలు ఆస్తి బంగారం మనకు కావలసిన సమయంలో లేనప్పుడు పర్యావరణం మనతో ఉంటుందని సందేశించారు మాతరం కంటే ఈ తరం వారు కఠినమైన పరిస్థితులకి వెళ్లబోతున్నారు. మనుషుల దేహం ప్లాస్టిక్ తో నిండిపోయింది, కలుషితమైపోయింది. తెలిసి తెలిసి మన జీవితానికి మనమే నిప్పు పెట్టుకుంటున్నాము. కలుషితమైన ఆహారం ప్లాస్టిక్ తో కలిసిందని తెలిసినా మనం నిర్లక్ష్యం చేస్తున్నాము, జ్ఞానం కాకుండా విధ్వంసం పెంచుతున్నాము. అవసరం తీర్చడానికి ప్రకృతి జీవకోటి అన్నం పెడుతుంది కానీ మనిషి తిరిగి ఇవ్వట్లేదు. మనం భూమికి విషం పెట్టి భూమిని అమృతం ఇవ్వమంటే అమృతం ఎలా ఇస్తుందని ప్రశ్నించారు. సీనియర్ జర్నలిస్ట్, ఫార్మర్ ఆర్టిఏ మాజీ కమిషనర్ దిలీప్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు ఒక గొప్ప దినంగా భావిస్తున్నాను. 15 సంవత్సరాలుగా సిజిఆర్ తో నా అనుబంధం ఉంది కానీ ఈరోజు యువతని చూస్తుంటే పర్యావరణాన్ని కాపాడడానికి ముందుకు వచ్చినందుకు సంతోషంగా ఉంది అని మన ఇండియాలో అత్యంత అధిక యువత ఉందని ఇతర దేశాలతో పోలిస్తే విద్యార్థులు ఒక నోబుల్ కాస్ కొరకు ముందుకు తీసుకెళుతుంటే చాలా సంతోషంగా ఉంది అన్నారు.అనంతరం ప్రొఫెసర్ పురుషోత్త రెడ్డి మాట్లాడుతూ ప్రతి సిటీ ఒక నాలెడ్జ్ హబ్ అవ్వాలి, అని కోరుకున్నారు. పర్యావరణం కాపాడడం అందరు బాధ్యత అది రాజ్యాంగంలో కూడా రాసి ఉంది అని ఉద్ఘటించారు.కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఫౌండర్ అయినటువంటి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ 15 సంవత్సరాల క్రితం ప్రారంభించిన ఈ సంస్థ ఈరోజు వందల మంది యువకులతో పర్యావరణానికి



నడుంబిగించినందుకు వారిని చూస్తుంటే చాలా ఆనందంగా ఉందనిమనసుపులకించిపోతుందని నా ప్రయత్నం ఫలించింది అని ఆనందాన్ని వ్యక్తపరిచారు...దొంతి నరసింహారెడ్డి మాట్లాడుతూ ఇక్కడికి వచ్చిన ప్రతి విద్యార్థి ఒక శక్తిగా మారి పర్యావరణాన్ని కాపాడాలని ప్రతిన బూనాలని సందేశించారు..మరొక స్పీకర్ సాయి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థుల చేత భూమాతను కొలుస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ నవీన్ రావు, డాక్టర్ జి ఎన్ జగన్, డాక్టర్ ప్రియ కుమారి, డాక్టర్ వసంత లక్ష్మి, వెంకటేష్ లు నిర్వాహకులుగా ఉన్నారు. పర్యావరణవేత్తలు, వివిధ జిల్లాల నుంచి సుమారు 500 మంది విద్యార్థులుభాగస్వామ్యులై,సుమారు వందమంది అధ్యాపకులు కళాశాలల నుండి విద్యార్థులు ఉపాధ్యాయులు సిజిఆర్ బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడికెళ్లినా సారూ కెసిఆర్ అంటున్నారు

**- పండుగలా బి ఆర్ ఎస్ పార్టీ రజతోత్సవాలు- మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్ - లక్షలాదిగా తరలివెళదాం..-బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేదాం- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

వర్ధన్నపేట, ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక) పర్వతగిరి లోని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇంటి ఆవరణలో జరిగిన పర్వతగిరి మండలంలో బి ఆర్ ఎస్ కార్యకర్తల సమావేశం లో అయన పాల్గొని మాట్లాడారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అనాడు కెసిఆర్ పిడికెడు మందితో కలిసి టి ఆర్ ఎస్ పార్టీ ని ఏర్పాటు చేసి ఎన్ని ఆటుపోట్లు, అవమానాలు ఎదురైనా ఎదురొడ్డి పోరాటం సాగించడం జరిగిందన్నారు. తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో అనే నినాదంతో తెలంగాణ కోసం ఆమరణ దీక్ష చేసిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు. తెలంగాణ సాధించిన తర్వాత నీళ్లు, నిధులు, నియమాకాలు సాధించుకోవడం జరిగిందన్నారు.గోదావరి జలాలను రివర్స్ పంపింగ్ చేసి కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఎన్నో ప్రాజెక్టు లను నిర్మించి తెలంగాణ లో బీడువారిన పొలాలకు గోదావరి జలాలు అందించిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు. 9ఏళ్ల కెసిఆర్ పాలనలో తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండగా, కేవలం 16 మాసాల కాంగ్రెస్ పాలనను ప్రజలు భరించలేక పోతున్నారన్నారు. ఎక్కడికి వెళ్లినా మళ్లీ కెసిఆర్ రావాలనికోరుకుంటున్నారన్నారు. 25ఏళ్ల బి ఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలు పండుగలానిర్వహించుకుందామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యమాల గడ్డ, బి ఆర్ ఎస్ అడ్డా వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలంనుండి 5,000 వేల సంఖ్యలో బహిరంగ సభకు వెళ్లడం జరుగుతుందన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ కెసిఆర్ ను వర్ధన్నపేట నియోజకవర్గం ప్రజలు కోరుకుంటున్నారని వర్ధన్నపేట, ఐనవోలు, హాసన్ పర్తి, వర్ధన్నపేట నియోజకవర్గం పరిధిలో ఉన్న మున్సిపాలిటీ డివిజన్ ప్రజలు కూడ కెసిఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటూన్నారని తెలిపారు. ఈ



కార్యక్రమంలోబిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ వైస్ ఎంపీపీ, ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, మాజీ కార్పొరేటర్ మండల ఇంచార్జి చింతల యాదగిరి, పర్వతగిరి సొసైటీ అధ్యక్షులు మనోజ్ కుమార్ ,జిల్లా రైతు బంధు సభ్యులు చింతపట్ల సోమేశ్వర్ రావు,మాజీ ఏ యం సి డైరెక్టర్ బోయినపల్లి యుగంధర్ రావు, మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు చిన్నపాక శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, చింత నెక్కొండ మాజీ ఉపసర్పంచ్ ధన్ రోజ్ దేవేందర్, పర్వతగిరి మండల టిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ బోట్ల భాస్కర్, నాగుల బాబు. చీదురు తిరుపతి .డబ్బుటి నరేష్ .రంగు కుమార్ ఏనుగల్ గ్రామ అధ్యక్షుడు మాసాని వెంకట్ .రాపాక శేఖర్.బానోత్ వెంకన్న గోరుగుట్ట సర్పంచ్, మాజీ ఎంపీటీసీ గబ్బేటా యాలాద్రి,తదితరులు పాలుగోన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

వనపర్తి జిల్లా చిన్నంబావి మండల ప్రతినిధి,తెలంగాణ పత్రిక19:చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయిపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు ఎండలు తీవ్రంగా ఉన్నందువలన, కూలీలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, ఎండల వలన కూలీలు ఎలాంటి అస్వస్థకు గురికాకుండా,నీరు,నీడ, ప్రథమ చికిత్స ఏర్పాటు చేయడంలో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో రమణ రావు వీపనగండ్ల పి హెచ్ సి హాస్పిటల్ డాక్టర్ వంశి కృష్ణ డాక్టర్ రాజశేఖర్ లను జాతీయ మానవ హక్కుల కమిటీ జోనల్ సెక్రటరీ చారకొండ బాబు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని కోరగా అందుకు స్పందించిన ఎంపీడీవో రమణారావు, డాక్టర్ వంశీకృష్ణ డాక్టర్ రాజశేఖర్ తక్షణమే స్పందించి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయడానికి ఏఎన్ఎంకు సూచనలు ఇవ్వగా కూలీలకు అందించడం జరిగింది. ఎన్ హెచ్ ఆర్ సి జోనల్ సెక్రెటరీ చారకొండ బాబు, డాక్టర్ రాజశేఖర్,ఎంపీడీవో రమణ రావు సూచన మేరకు ఏపీవో ధనుంజయ్ రాజ్, టెక్నికల్ అసిస్టెంట్ రాజేందర్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ రాఘవేంద్ర, ఏఎన్ఎం లు, ఆశ వర్కర్లు, ఉపాధి హామీ కూలీలకు అందించడం జరిగింది.కార్యక్రమంలో చిన్నయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్న జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఐపీఎస్





వేములవాడ, ఏప్రిల్, 19, తెలంగాణ పత్రిక. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని శనివారం రోజున రాజన్నను దర్శించుకున్న జిల్లా ఎస్పీ దంపతులు. స్వస్థితో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు వేద పండితులు.మొదటగా స్వామివారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకున్నా అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి కళ్యాణ మండపంలో అర్చుకులు వేదోక్త ఆశీర్వాదం చేసి లడ్డు ప్రసాదం అందజేసిన ఆలయ ఈ.ఓ వినోద్. ఎస్పి వెంట వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ఆలయ సిబ్బంది ఉన్నారు.

## బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి..

### -స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం చంద్రమోహన్ రెడ్డి

మల్లాపూర్ ఏప్రిల్ 19 2025 (తెలంగాణ పత్రిక)బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం చంద్రమోహన్ రెడ్డి అన్నారు. మల్లాపూర్ మండలంలోని పాత దాంరాజ్ పల్లి లో స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో ముందస్తు బడిబాట కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను సంఖ్యను పెంచే ఉద్దేశంతో ఉపాధ్యాయులు బడిబాట కరపత్రాలను రూపొందించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తల్లిదండ్రులు, గ్రామస్థులు సహకరించాలని కోరారు. విద్యార్థుల సంఖ్యను పెంచి వారి సర్వతోముఖాభివృద్ధికి, పాఠశాల అభ్యున్నతికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం గ్రామంలోని పలు కాలనీల్లో ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాల కు పంపించాలని ప్రచారం నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మైదాసు శ్రీనివాస్, వీడీసీ చైర్మన్ గజ్జి రాజారెడ్డి, నాయకులు కొమ్ముల చిన్నారెడ్డి, సుతారి రాజేందర్, బోయిని హన్మాండ్లు, ఇప్పపెల్లి గణేష్, మొగిలి రాజేందర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ వనిత, ఉపాధ్యాయులు భవాని, అరుణ్, అనురాధ, జేమ్లా నాయక్, రమ్య, అంగన్ వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో పడి బాలుడు మృతి

మల్లాపూర్ ఏప్రిల్ 19 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల కేంద్రంలో గుండంపల్లి గ్రామ శివారులో చెరువులో పడి బాలుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన పుట్ట పోశయ్య కవిత ఇద్దరు కుమారులు. మొదటి కుమారుడు రాజేష్(13) మండలంలోని మోగిలిపేట్ గ్రామంలో వల్ల చిన్న నాన్న దగ్గర ఉండి ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి విద్య అభ్యసిస్తున్నాడు. గత 8రోజుల క్రితం సెలవు పై మల్లాపూర్ లో ఉన్న తల్లిదండ్రులకు వద్దకు వచ్చి ఇక్కడే ఉన్నాడు.మల్లాపూర్ - గుండంపల్లి మార్గ మద్యంలో ఉన్న లింగన్న చెరువు ప్రాంతంలో పశువుల కాపరికి సహాయకుడిగా వెళ్లిన బాలుడు చెరువులో పడి మృతి చెందాడుఒడ్డు పైన బాలుడి బట్టలు



,చెప్పులు కనిపించడంతో చెరువులో దిగి గల్లంతయినట్లు స్థానిక పోలీసులు అనుమానిస్తున్నారు.

## ఉత్తమ పిహెచ్సిలో.. ఉద్యోగుల కొరత.... అవస్థల్లో రోగులు.. అలసత్వంలో అధికారులు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 19వీణవంక మండలం చల్లూరు పీహెచ్సీ పరిధిలోని గ్రామాల రోగులకు అత్యవసర సేవలు అందించి, ఎందరో రోగుల ప్రాణాలను కాపాడి, మహిళా డాక్టర్ల ప్రత్యేక శ్రద్ధతో నార్మల్ డెలివరీ ల తో ఉత్తమ పి హెచ్ సి గా పేరుగాంచిన చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఈనాడు ఆరోగ్య సేవలు అందించే ప్రయత్నంలో తగిన సిబ్బంది లేకపోవడంతో.. నా నా తంటాలు పడుతున్నారు. ప్రస్తుత సిబ్బందిలో ఎవరన్నా సెలవు పెడితే.. వైద్య సిబ్బంది,రోగుల పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. ప్రస్తుత మెడికల్ ఆఫీసర్ డిప్యూటేషన్ పై కొనసాగుతుండగా, స్టాఫ్ నర్స్ -2, ఏఎన్ఎమ్స్ -4, ఆఫీస్ అటెండర్- 1, ఫార్మసిస్ట్ -1 ఉద్యోగ పోస్టులు ఖాళీ ఉండడంతో , సిబ్బంది కొరత ఉండడంతో,ప్రతిరోజు వైద్య సేవలు అందించడంలో చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సత్వర వైద్య సేవలు అందించలేకపోతున్నారని, రోగులు వాపోతున్నారు. జిల్లా




అధికారులు, వైద్యాధికారులు వెంటనే చొరవ తీసుకుని, ఉత్తమ పి హెచ్ సి ని, ఉత్తమంగా తీర్చిదిద్దాలని, మరో అవార్డు అందుకునే దిశగా , రోగులకు సేవలందించే విధంగా, వైద్య సిబ్బందిని నియమించి రోగులను కాపాడాలని పిహెచ్సి పరిధి గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

## పోషణ పక్షం వారోత్సవాలు...

### - జగ్గారావుపల్లి అంగన్వాడీ కేంద్రం లో పోషణ పక్షం ఉత్సవాలను జరుపుకుంటున్న సిబ్బంది

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి,19)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం జగ్గారావుపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఐ.సి.డి.ఏస్ అద్వర్యంలో పోషణ పక్షం వారోత్సవాలు నిర్వహించారు.గ్రామ కార్యదర్శి, అంగన్వాడీ టీచర్, ఆశవర్కర్ ఆధ్వర్యంలో : ప్రతి గర్భిణి గర్భం దాల్చిన మొదటి నెల నుండి బిడ్డ పుట్టిన రెండు సంవత్సరాల వరకు 1000 రోజులు ప్రాణాలిక తో పాటు మంచి పౌష్టికాహారం తల్లులు పోషక ఆహారం తీసుకోవాలని తల్లులకు వివరించారు. గర్భిని శుక ప్రసవాల గురించి వివరించారు. పోషణ నిలువ



చేసే ఆహార పదార్థాలను పిల్లలకు సరైన సమయం లో ఇవ్వాలి అన్నారు. తక్కువ బరువుతో ఎక్కువ బలాన్ని ఇచ్చే ఆహార పదార్థాల గురించి తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమములో గ్రామ కార్యదర్శి,హెల్త్ సిబ్బంది, ఏ.ఎన్.ఎం, అంగన్వాడీ టీచర్లు, ఆశాకార్యకర్తలు, గర్భిణీలు, తల్లులు,పిల్లలు, పాల్గొన్నారు.

## కొడిమ్యాల మండల స్థాయి క్విజ్ పోటీలు నిర్వహణ

కొడిమ్యాల ఏప్రిల్ 19. తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండల కేంద్రంలో శనివారం రోజున మండల ప్రాథమిక పాఠశాల కొడిమ్యాలలో మండల స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది.జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు మండల విద్యాధికారి ఆయిత శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ పోటీలు ప్రాథమిక స్థాయి లో 3,4,5 తరగతి విద్యార్థులకు ఉన్నత స్థాయిలో 8,9 తరగతి విద్యార్థులకు నిర్వహించడం జరిగింది.ఈ పోటీలలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి పోటీలలో పాల్గొనడం వల్ల పోటీతత్వం పెరుగుతుంది అన్నారు. పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందించి విద్యార్థులను అభినందించారు.ఈ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులు 21.వ.తేదీ సోమవారం జగిత్యాల లో జరిగే




జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో పాల్గొననున్నారు.విజేతలు.జె. అమిత్ (3వ తరగతి ఎంపీపీ ఎస్.నవాబుపేట..జె.మోక్ష (4వ తరగతి .ఎన్.రాహుల్ (5వ తరగతి ఎంపీపీఎస్.జి.కొడిమ్యాల ఈ కార్యక్రమం లో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, సి ఆర్ పి.లు పాల్గొన్నారు.

## రెడ్డిపెల్లిలో అలరించిన ప్రీ స్కూల్ మేళ...

### - అంగన్వాడి కేంద్రాలు.. మహిళల ఆరోగ్యానికి వరాలు..
### - ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి...

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక,ఏప్రిల్ 19. వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్-1, అంగన్వాడి సెంటర్ -2 లు సంయుక్తంగా కలిసి, అంగన్వాడి సెంటర్ -1 లో శనివారం ప్రీ స్కూల్ మేళ కన్నుల పండుగగా ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీణవంక సెక్టార్ సూపర్వైజర్ రమాదేవి హాజరై మాట్లాడుతూ..మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గర్భిణీలకు , బాలింతలకు, అంగన్వాడి ప్రీ స్కూల్ పిల్లల (3 నుండి 6 సంవత్సరాలు )అభివృద్ధికై అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, పుట్టిన బిడ్డ నుండి ఆరు సంవత్సరాల పిల్లల వరకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఉచిత పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని, కార్యక్రమంలో భాగంగా అన్నప్రాసన, శ్రీమంతాలు, బర్త్డే లు చేయటం జరుగుతుందని,అలాగే గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు పోషకాహార లోపం లేకుండా గుడ్లు, పాలు, బాలామృతం, పోషక విలువలు కలిగిన భోజనం,కురుకురేలు అందిస్తూ, ఆరోగ్యవంతులుగా మారుస్తున్నామని, ప్రీస్కూల్ పిల్లలకు స్కూల్ యూనిఫామ్ ఇవ్వడం జరిగిందని, ప్రత్యేకించి ప్రీస్కూల్ పిల్లలకు



అసెస్మెంట్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని, అంగన్వాడి కేంద్రాలలో పిల్లలందరూ చురుకుగా తయారయ్యారని, పిల్లల్లో పోషకాహార నివారణకు అంగన్వాడీ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, అనారోగ్య సమస్యలకు కూడా ఆర్ బి ఎస్ కే వారి సహకారంతో ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని,అంగన్వాడి కేంద్రాలు గర్భిణీలకు, బాలింతలకు, ప్రీస్కూల్ పిల్లలకు వరంగా మారాయన్నారు. ఈ కార్యక్రమంలో ఓ దాత అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు కుర్చీలను విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ప్రశాంత, సరిత, గర్భిణీలు, బాలింతలు,ఆయా సెంటర్ల ప్రీస్కూల్ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టండి ఎస్పి అశోక్ కుమార్

ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం గ్రామాల్లో చెరువులు కుంటలు బావుల్లో ఈతకు వెళ్లే పిల్లల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని తల్లిదండ్రులకు ఎస్పీ అశోక్ కుమార్ విజ్ఞప్తి చేశారు. శనివారం జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రెస్ మీట్లో మాట్లాడారు. సరదా కోసం ఈతకు వెళ్తే కొందరు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్న ఘటనలు జరిగాయని తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. కొత్తగా ఈత నేర్చుకునే పిల్లలు తల్లిదండ్రులతో కలిసి వెళ్లాలన్నారు.




## గౌడ కులస్తులకు కాటమయ్య కిట్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక) జగిత్యాల రూరల్జ గిత్యాల రూరల్ మండలం జాబితా పూర్ గ్రామంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో జాబితా పూర్ గ్రామానికి చెందిన 42 మంది కల్లుగీత కార్మికులకు 100శాతం సబ్సిడీతో కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి సునీత,ఎమ్మార్వో శ్రీనివాస్,ఎక్సైజ్ ఎస్ఐ లు రాజేందర్,స్వప్న,అధికారులు,గౌడ సంఘం నాయకులు గ్రామ,మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## ఆర్డీవోకు వినతిపత్రం అందజేసిన విశ్వహిందూ పరిషత్ సభ్యులు

మెట్టుపల్లి, 19,ఏప్రిల్, ( తెలంగాణ పత్రిక ) విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆర్డీవో శ్రీనివాస్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. పశ్చిమబెంగాల్లో చిన్నపిల్లలపై, మహిళలపై హింస జరుగుతున్నా మమతా బెనర్జీ ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరిస్తోంది.పశ్చిమ బెంగాల్లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఈరోజు ఆర్డీవో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది . బంగ్లాదేశ్ నుంచి వచ్చిన రోహింగ్యాలకు స్థానం ఇచ్చి ఆధార్ కార్డు ,రేషన్ కార్డు వారి కల్పించి మమత బెనర్జీ ప్రభుత్వము హింసను ప్రోత్సహిస్తోంది. హిందువులపై దాడులు జరుగుతున్నాయి. అక్కడి నుండి హిందువులు ఇతర రాష్ట్రాలకు పారిపోవాల్సిన పరిస్థితి వస్తోంది .కాబట్టి అక్కడ రాష్ట్రపతి పాలన విధించాలని ఈరోజు ఆర్డీవో కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు పోహార్ తుకారం , ప్రఖండ కార్యదర్శి మర్రి భాస్కర్ , నగర అధ్యక్షులు అరిగేలా సత్యనారాయణ ,నగర



కార్యదర్శి వేములవాడ రాజశేఖర్ , నగర ఉపాధ్యక్షులు ధ్యావరశెట్టి రామ్ గొపాల్ ,నగర ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్ ,బజరంగ్ దళ్ నగర సంయోజక్ గట్ల ఉత్తేజ్,కార్తీక్, పోతు లక్ష్మణ్,పసునూరి వివేక్,హనుమాండ్లు, చిన్నయ్య మంగళపల్లి మారుతి,ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాలు...

గొల్లపల్లి ఎప్రిల్ 19(తెలంగాణా పత్రిక)గొల్లపల్లి మండలం లోని రాఘవపట్నం గ్రామం లోని 300 పైగా ఆవులు ఏడ్లు గేదెలు దూడల కు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారుఈ కార్యక్రమం ఈ నెల 15 నుండి ఏప్రిల్ 15 వరకు గొల్లపల్లి మండలం లోని అన్ని గ్రామాలలో కొనసాగుతాయని తెలిపారుఈ కార్యక్రమంజిల్లా పశువైద్య పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వేణుగోపాల్ రావు ఆకస్మికంగా తనిఖీ చేసారు వాక్సినేషన్ కి సంబంధించిన నియమాలను కచ్చితంగా పాటించాలని వాక్సిన్ కోల్డ్ చైన్ మెయింటైన్ చేయాలనీ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమం లో డైరీ ఫార్మ్ ఫార్మర్స్ వెంగలదాసు మల్లేశం,కాసారపు అరవింద్ గౌడ్ ప్రోగ్రాం పశువైద్యధికారి డాక్టర్ రవీందర్ లివస్టాక్ అసిస్టెంట్ సంధ్య సిబ్బంది నర్సయ్య రవీందర్ శ్రీకాంత్ నిశాంత్ రమేష్ పాల్గొన్నారు

# ఎస్సీ కార్పొరేషన్ లోన్స్ ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తి పై కేసు నమోదు

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 19 ఇల్లంతకుంట రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన అమ్ముల అశోక్ ఎస్సీ కార్పొరేషన్ లోన్స్ ఇప్పిస్తానని వల్లంపట్ల గ్రామానికి చెందిన పెంటల మల్లయ్య, వంతడుపుల గ్రామానికి చెందిన బోయిని పరుశరామ్ లను నమ్మించి మోసం చేశాడని బాధితులు పోలీస్ స్టేషన్ లో అమ్ముల అశోక్ పై పిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి ధర్యాప్తు చేసి పెద్దలింగాపూర్ గ్రామంలో అతన్ని శనివారం పట్టుకొని రిమాండ్ చెయ్యడం జరిగిందని. ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపాడు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా ప్రజలను లోన్స్ ఇప్పిస్తామని చెప్పి మోసాలు చేసినట్లుయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించాడు

# కష్టజీవుల కార్మిక దినోత్సవం, మే డే కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.



**- కష్టజీవులు కార్మికులారా ఏకంకండి.**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 19)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం రత్నంపేట,గ్రామంలో పత్రిక సమావేశం సందర్భంగా మే ఒకటో తేదీన జరుపుకునే మేడే దినోత్సవం మండల కేంద్రంలో కష్టజీవుల ఎర్రజెండాను ఎగరవేయడం జరుగుతుంది కాబట్టి ఆ రోజు ఈ మండలంలో ఉన్న గ్రామాల అన్ని రంగాల కార్మికులు హమాలీ, భవన నిర్మాణ కార్మికులు, మహిళా బీడీ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు, సన్న కారు చిన్న కారు రైతులు, ఉపాధి హామీ కూలీలు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు తదితర రంగాల కష్టజీవులు అందరూ ఈ కార్యక్రమానికి వచ్చి విజయవంతం చేయాలని మండల సిఐటియు కన్వీనర్ గురజాల శ్రీధర్ పిలుపునివ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రత్నంపేట గ్రామ హమాలీ కార్మికులు, గడ్డి మహిపాల్, గడ్డి శ్రీధర్ చిలువేని రాజు, హరి కిషన్, గడ్డి అనిల్, ర్యాగల్ల కనకయ్య, ర్యాగల్ల లచ్చయ్య, కుంభం రవి, తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి పంట కొనుగోలు లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**- అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భావం**
**- ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలి**
**- తాలు,తరుగు పేరిట ఎటువంటి కోతలు పెట్టవద్దు**
**- సన్న బియ్యం సరఫరా , ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్**

సిరిసిల్ల, ఏప్రిల్ 19,(తెలంగాణ పత్రిక)యాసంగి పంట కొనుగోలు రైతులకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సన్న బియ్యం సరఫరా , ధాన్యం కొనుగోలు పై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,సిరిసిల్ల ఇన్చార్జ్ ఆర్డిఓ రాదాబాయి తో కలిసి ఇల్లంతకుంట తహసిల్దార్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని, వానాకాలంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, యాసంగి లో 127.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పంట పండిందని అన్నారు. వానాకాలం పంట కొనుగోలు సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు కలెక్టర్లకు, అదనపు కలెక్టర్ లు, పౌర సరఫరాల అధికారులకు, ఇతర సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. వాన కాలం కంటే అదనంగా యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు.ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాళ్ళు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధిక ప్రాధాన్యత అందించాలని , దీనికి అనుగుణంగా జిల్లాలలో ఐకెపి, ప్యాక్స్ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలలో మౌలిక వస్తువుల కొరత ఉంటే కలెక్టర్లు వాటిని కొనుగోలు చేయవచ్చని మంత్రి తెలిపారు. భారత ఆహార సంస్థ మార్గదర్శకాలు ప్రకారం నూకల శాతం 25 దాటకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వం అందించే ధర కంటే అధికంగా అందిస్తే మాత్రమే రైతులు ప్రైవేట్ గా బియ్యం అమ్ముకోవాలని, తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లో అమ్మడానికి వీలు లేదని అన్నారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందని అన్నారు.13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల



మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సన్న బియ్యం నాణ్యత పై సామాజిక మాధ్యమాల్లో అక్కడక్కడ వస్తున్న వ్యతిరేక వార్తలను పరిశీలించి తప్పుడు వార్తలైతే వెంటనే ఖండించాలని మంత్రి అధికారులకు సూచించారు.నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో ఎక్కడైనా త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు, కొరత ఎక్కడైనా ఉంటే సమాచారం అందించాలని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొత్తం 241 కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని, మొత్తం 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించనున్నామని తెలిపారు. జిల్లాల 36 బాయిల్డ్ రైస్ మిల్లులు ఉండగా, ఒక్కరు మాత్రమే బ్యాంక్ గ్యారంటీ ఇచ్చారని, మిగతావారు ఇచ్చేలా ఏర్పాటు చేస్తున్నామని అధికారులు తెలిపారు. రైస్ మిల్లర్లు ముందుకు రాకపోతే ప్రత్యామ్నాయంగా గోదాములలో రైతుల ధాన్యం నిలువ చేస్తామని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టరేట్ నుండి అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ జిల్లా నీటి పారుదల శాఖ అధికారి అమరేందర్ రెడ్డి, అధికారులు కిషోర్, మిషన్ భగీరథ అధికారులు జానకి, శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, డిఎం రజిత తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీకి ప్రజల నుంచి సానుకూల స్పందన

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- రామగుండం నగరం 46వ డివిజన్ లో రేషన్ కార్డు లబ్ధిదారు నివాసంలో స్థానిక ఎమ్మెల్యేతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్.**

రామగుండం/గోదావరిఖని: ఏప్రిల్ 19( తెలంగాణ పత్రిక ప్రతినిధి )ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాలతో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, ఇక నుంచి రేషన్ లో సన్న బియ్యం మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ సంతోష సమయంలో లబ్ధిదారుల తో కలిసి భోజనం చేశామని అన్నారు.సన్న బియ్యం పంపిణీకి ప్రజల నుంచి మంచి స్పందన ఉందని, ప్రజలకు ప్రతి నెలా నాణ్యమైన సన్నబియ్యం రేషన్ ద్వారా అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, గతంలో ఉమ్మడి రాష్ట్రంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు లభించిందని, నేడు సన్న బియ్యం సరఫరా చేసి మంచి భోజనం చేసే అవకాశం కల్పించిందని లబ్ధిదారులు సంతోషంగా ఉన్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో పేదల కలలు నిజం అవుతున్నాయని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్ సరఫరా, రైతు భరోసా, రైతు రుణమాఫీ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. దళిత వర్గీకరణ చేసిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో ఆవిర్భవించిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తూ సంక్షేమ



కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని, దేశానికి మార్గదర్శకంగా తెలంగాణలో పాలన నడుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం తాసిల్దార్ శ్రీపాద ఈశ్వర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయుకులు తదితరులు పాల్గొన్నారు.

# పౌరసరఫరాల శాఖ మంత్రితో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్ సత్యప్రసాద్

**- సన్న బియ్యం సరఫరా , ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్**

ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వానాకాలం పంట కొనుగోలు సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు కలెక్టర్లకు, అదనపు కలెక్టర్ లు, పౌర సరఫరాల అధికారులకు, ఇతర సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు.13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సన్న బియ్యం నాణ్యత పై సామాజిక మాధ్యమాల్లో అక్కడక్కడ వస్తున్న వ్యతిరేక వార్తలను పరిశీలించి తప్పుడు వార్తలైతే వెంటనే ఖండించాలని మంత్రి అధికారులకు సూచించారు.నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో ఎక్కడైనా త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు, కొరత ఉంటే సమాచారం అందించాలని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ, జగిత్యాల జిల్లాలో యాసంగి పంట సీజన్ లో 7లక్షల



26 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని, జిల్లాలో ఇప్పటికే 407 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఓపెన్ చేశామని, అవసరమైన టార్పాలిన్ కవర్, గన్ని బ్యాగులు, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్, ఇతర పరికరాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.జగిత్యాల జిల్లాలో రైస్ మిల్లర్లతో కూడా ఎటువంటి సమస్యలు లేవని రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీ లతో సిద్దంగా ఉన్నారని, రైస్ స్టోరేజి, మిల్లింగ్ కు ఎటువంటి సమస్య లేదని అన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు అవసరమైన శిక్షణ అందించామని అన్నారు.

# బీ.ఆర్.ఎస్ రాజాతోత్సవ సభకు రమేష్ అనే వికలాంగుడు పెన్సెన్ లో సగం డబ్బులను విరాళం

సారంగాపూర్ (తెలంగాణ దినపత్రిక) ఏప్రిల్19 ఈ రోజు లక్షదేవిపల్లి గ్రామానికి చెందిన రమేష్ అనే వికలాంగుడు ఈ నెల 27 నా జరిగే బీ.ఆర్.ఎస్ రాజాతోత్సవ సభకు ఖర్చుల నిమిత్తం. తన పెన్సెన్ లో సగం డబ్బులను (2000) రూపాయిలను దావ వసంత సురేషకి విరాళంగా ఇచ్చారు.వారి వెంట మండల అధ్యక్షులు తేలు రాజు మరియు ప్రసాద్ సాంబారి గంగాధర్, జలందర్, గంగాధర్, గంగళచ్చాం తదితరులు ఉన్నారు.



# నీలోజిపల్లి గ్రామంలో అంగన్వాడీ పోషణ పక్షం వారోత్సవాలు

బోయినిపల్లి, ఏప్రిల్ 19,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో అంగన్వాడీ సూపర్ వైజర్ శంకరమ్మ మాట్లాడుతూ ఐ.సి.డి.ఏస్ ఆద్వర్యంలో పోషణ పక్షం వారోత్సవాలు నిర్వహించారు. ప్రతి గర్భిణి గర్భం దాల్చిన మొదటి నెల నుండి బిడ్డ పుట్టిన రెండు సంవత్సరాల వరకు 1000 రోజులు ప్రాణాలిక ప్రముఖతతో పాటు మంచి పౌష్టికాహారం తల్లులకు పోషక ఆహారం తీసుకోవాలని తల్లులకు వివరించారు. గర్భిని శుక ప్రసవాల గురించి వివరించారు అనంతరం 6 నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన ఈ కార్యక్రమములో చేశారు, సూపర్ వైజర్ శంకరమ్మ ,అంగన్వాడీ టీచర్లు ఏ. లక్ష్మి ,ఆశాకార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.



# ఆత్మీయ సన్మాన సభ...

**- ఐఎన్టియుసి ఫెడరేషన్ నూతన అధ్యక్షుడు శ్రీనివాస్ కి ఘన సన్మా నం..**

హుజురాబాద్ ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక)కరీంనగర్ జిల్లా ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ నూతన అధ్యక్షుడిగా నియామకమైన జమ్మికుంటకు చెందిన అంబాల శ్రీనివాస్ ను కరీంనగర్ లో ఘనంగా సన్మానించడం జరిగింది. ఆర్ఎంపీ డాక్టర్ అసోసియేషన్ మరియు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అంబాల శ్రీనివాసు కి అభినందనలు తెలియజేశారు. మరియు ఆత్మీయ సన్మాన సభకు ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ మురహరి బుద్దారం, ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు , ముఖ్య అతిథులుగా రావడం జరిగింది.శ్రీనివాస్ ని ఘనంగా సన్మానం చేసి, ప్రశంసలు తెలియజేశారు. అలాగే ఇ కార్యక్రమం లో వర్కింగ్ ప్రెసిడెంట్ మణికంఠ, ఉపాధ్యక్షులు రాజు, మహిళా విభాగం అధ్యక్షులు మన్నే శరణ్య రెడ్డి, ఆర్.ఎం.పి డాక్టర్స్ అసోసియేషన్



రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఆర్.ఎం.పి డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శంకర్, మరియు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామాలయం కళ్యాణ మండప నిర్మాణానికి దుబాయి వారధి సంఘం విరాళం

రాయికల్ ఏప్రిల్ 19(తెలంగాణ ప్రతిక):రాయికల్ మండలంలోని రామాజీపేట్ గ్రామ శ్రీ సీతా రామాలయం లోని కళ్యాణ మండపం నిర్మాణానికి దుబాయ్ వారధి సంఘం సభ్యులు అంత కలిసి రూ 45,500 రూపాయలని విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశమైన దుబాయ్ కి వెళ్ళిన గ్రామానికి చెందిన యువకులు అంత కలిసి సంఘం గా ఏర్పడి గ్రామం లో పలు ఆద్యాత్మిక,సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నారు.దీనిలో భాగంగానే గ్రామంలోని శ్రీ సీతా రామాలయం కళ్యాణ మండపం నిర్మాణానికి విరాళం అందజేశారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచులు దాసమందం వెంకటేశ్వర్లు,వాసరి రవి,బెజ్జంకి మోహన్,మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్,మాజీ ఉప సర్పంచ్లు ఆర్మూరు నరేందర్,జకిలేటి హరీష్ రావు,ఆలయ కమిటీ చైర్మన్ కోల రాజు,వారధి సంఘం సభ్యులు కోల శ్రీనివాస్,తొట్లే విష్ణు,అంబల్ల భూమరెడ్డి,న్యావ నంది రాజ్ కుమార్,రవి,గ్రామ నాయకులు అయిలేని భీమారెడ్డి,గుజ్జుల మోహన్ రెడ్డి,ఎనుగంటి పెద్ద లింబయ్య,దుగ్యాల రాంపతి రావు,ఎనుగంటి శంకర్,దొంగ గంగారెడ్డి,గుజ్జులా కిరణ్ రెడ్డి,ఇద్దం గంగారెడ్డి,దుబాయ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం అక్రమాలపై చర్యలేవీ..?




పేదల ఆకలి తీర్చాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన రూపాయికే కిలో బియ్యం పథకం పందికొక్కుల పాలవుతోంది. ఇదంతా పెద్ద మాఫియాగా మారింది. బియ్యం మొత్తం విదేవాలకు తరలుతున్నాయి. కొందరు అధికారులు, రాజకీయ నేతలు కలసి దీనిని బడా వ్యాపారంగా మార్చేశారు. రూపాయికే కిలో బియ్యం పథకంలో లోపాలు కళ్లకు కనిపిస్తున్నా తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు కావాలనే అచేతనంగా ఉండిపోయాయి. పథకం దుర్వినియోగం అవుతున్నా పట్టించుకోవడం లేదు. 42 ఏళ్ల క్రితం కిలో రెండు రూపాయలుగా ఉన్న బియ్యాన్ని తలకుమాసిన నేతలు అధికారంలోకి వచ్చి..కిలో రూపాయి చేశారు. ఇప్పటికే జనాభాలో 80శాతం మందికి ఈ బియ్యం ఇస్తున్నట్లు చెబుతున్నారు. అయినా ఇంకా కొత్తగా రేషన్ కార్డుల డిమాండ్ పుట్టుకొస్తోంది. పాతవాటిలో అక్రమాలను అరికట్టి, బియ్యంధరలు పెంచి పక్కాగా పథకాన్ని అమలు చేయాల్సిన ఇరు రాష్ట్రాల సిఎంలు ఇంకా ప్రజలను మభ్య పెడుతున్నారు. వేలకోట్లు దుర్వినియోగం అవుతున్న ప్రజాధనానికి ఎవరు బాధ్యులు అన్నది చెప్పడం లేదు. ప్రజలు చెమటోడ్చి కడుతున్న పన్నుల డబ్బులను ఇష్టారీతిన వృధా చేయడమేనా పాలకుల పని అని ప్రజలు నిలదీయాల్సి ఉంది. ఇకపోతే ఎపిలో పేదల బియ్యం పూర్తిగా పక్కదారి పట్టాయి. రాష్ట్రంలో పేదలకు అందాల్సిన సబ్సిడీ బియ్యం టన్నుల కొద్దీ అక్రమంగా విదేశాలకు తరలించిన తీరు బయటపడ్డా కఠిన చర్యలు తీసుకోవడం లేదు. ఇందుకు ప్రతిపక్ష వైసిపి కారణమని టిడిపి కూటమి ఆరోపిస్తుంటే, మీరే కారణమని వైసిపి నేతలు టిడిపి,జనసేన నేతలను విమర్శిస్తున్నారు. ఈపరస్పర విమర్శలతో కాలక్షేపం చేస్తున్నారు. లక్షల టన్నుల బియ్యాన్ని కొన్నేళ్ళుగా యథేచ్ఛగా తరలిస్తూ వచ్చారు. అసలు దోషులు బయట పడకుండా పేదల బియ్యాన్ని పెద్దలు గద్దల్లా ఎగరేసుకు పోయారు. తెలంగాణలో సైతం ఇలాంటి దోపిడీ జరుగుతున్నా చర్యలు తీసుకోవడం లేదు. ఓట్లమీద ఉన్న శ్రద్ధ అక్రమాలను అరికట్టడంలో కనిపించడం లేదు. ప్రజా పంపిణీ ద్వారా పేదలకు అందుతున్న బియ్యం అసలు పేదలకు అందడం లేదన్నది అక్షర సత్యం. ఈ బియ్యంఆటో,లారీల స్థాయి దాటి ఓడల వరకు చేరిందని రుజువయ్యింది. బియ్యం పథకం పంపిణీ కార్యక్రమం కేంద్రాని దని, ప్రతి స్టోర్ దగ్గర మోడీ ఫోటో పెట్టాలని తెలంగాణ, ఆంధ్రలో పెద్ద యాగీ చేసిన కేంద్ర మంత్రులు, బిజెపి పెద్దలు అక్రమ బియ్యం తరలింపు విషయంలో ఎందుకు మౌనంగా ఉంటున్నారు. ఎందుకు దీనిపై చర్యలకు ఉపక్రమించడం లేదు. అన్ని రకాల సబ్సిడీ పథకాలను రద్దు చేసి సమీక్షించాలి. నిజమైన పేదలను గుర్తించాలి. దుబారా పథకాలకు కాలం చెల్లిందన్న విధంగా కళ్లెం వేయాలి. నగదు బదిలీ పథకాల అమలుపై సమీక్షించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఓట్లు ముడిపడి వున్నందున దీనిని సమీక్షించడం సాధ్యం కావడంలేదు. పేదలు రేషన్ బియ్యం ఎందుకు అమ్ముకుంటారన్న చర్చ చేయాలి. బహిరంగ మార్కెట్‌లో కనీసం 40లుగా ఉన్న బియ్యం ఇప్పుడు రూపాయికే దక్కితే అవి పెద్ద వ్యాపార వస్తువుగా మారింది. ఓడలకు ఎక్కించగలిగినంత బియ్యం అమ్మగలగడం ఇందుకు నిదర్శనం. ఎపిలో గత ఐదేళ్ళలో 1.31 కోట్ల టన్నుల రేషన్ బియ్యం దేశం దాటి విదేశాలకు వెళ్లిందని టిడిపి కూటమి ప్రభుత్వం విమర్శిస్తున్నది.

# అక్రమ వలసదారుల ఆస్తులు జప్తు



వాషంగ్టన్: గ్రేట్ అమెరికా మేక్ ఎగైన్ నినాదంలో అగ్రరాజ్యం ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచారు డొనాల్డ్ ట్రంప్. ఆయన జనవరి 20, 2025న బాధ్యతలు చేపట్టారు. దూకుడైన పాలన, సంచలన నిర్ణయాలతో అటు అమెరికన్లను, ఇటు ప్రపంచ దేశాలను భయపెడుతున్నారు. ఇప్పటికే వలసవాదులపై కఠిన ఆంక్షలు విధిస్తున్నారు. అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్నారు. తాజాగా మరో నిర్ణయం తీసుకున్నారు. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అక్రమ వలసదారులపై కఠిన చర్యలకు ఉపక్రమించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో స్వీయ బహిష్కరణ (సెల్ఫ్ డిపోర్టేషన్) ద్వారా దేశం వీడాలని, లేకుంటే రోజుకు దాదాపు రూ.86,000 జరిమానాతో పాటు ఆస్తుల జప్తు, జైలు శిక్ష వంటి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిస్తోంది. ఈ కథనం ట్రంప్ యంత్రాంగం యొక్క కొత్త విధానాలు, జరిమానా విధానం, సామాజిక-ఆర్థిక పరిణామాలను వివరిస్తుంది. హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం అక్రమ వలసదారులను స్వీయ బహిష్కరణకు ప్రోత్సహించేందుకుహోమ్ యాప్‌ను ప్రవేశపెట్టింది. ఈ యాప్ ద్వారా నమోదు చేసుకొని దేశం వీడితే సురక్షితమని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని అధికార ప్రతినిధి ట్రిసియా మెక్‌లిన్ వెల్లడించారు. మార్చి 31న సోషల్ మీడియా ద్వారా ఈ విషయాన్ని స్పష్టం చేసిన,తనిఖీల్లో పట్టుబడితే సంపాదించిన ఆస్తులు కూడా కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఈ విధానం అక్రమ వలసదారుల్లో భయం కలిగించి, వారిని స్వచ్ఛందంగా దేశం వీడేలా చేయడమే లక్ష్యంగా కనిపిస్తోంది. ట్రంప్ పరిపాలన అక్రమ వలసదారులపై రోజుకు 998 డాలర్ల (సుమారు రూ.86 వేల) జరిమానా విధించే ఆదేశాలను జారీ చేసింది. సెల్ఫ్ డిపోర్టేషన్ యాప్‌లో నమోదు చేసుకొని దేశం వీడని వారిపై 1,000 నుంచి 5వేల డాలర్ల వరకు జరిమానా విధించనున్నారు. ఈ జరిమానాలు చెల్లించకపోతే ఆస్తుల జప్తు, జైలు శిక్ష వంటి చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాక, బహిష్కరణ ఆదేశాలను ఉల్లంఘించిన వారు భవిష్యత్తులో అమెరికాకు తిరిగి రావడానికి అవకాశం కోల్పోతారని స్పష్టం చేసింది. ఈ చర్యలు అక్రమ వలసలను నియంత్రించడంలో భాగమని ట్రంప్ యంత్రాంగం పేర్కొంటోంది. ఈ జరిమానా విధానం 1996లో తీసుకొచ్చిన ఇమిగ్రేషన్ చట్టంలో భాగం. ట్రంప్ తన మొదటి పరిపాలనలో (2017-2021) ఈ చట్టాన్ని అమలు చేసి, తొమ్మిది మంది అక్రమ వలసదారులపై జరిమానాలు విధించారు. అయితే, కొన్ని కేసుల్లో ఈ జరిమానాలు ఉపసంహరించబడ్డాయి. ఆ తర్వాతఅధికారంలోకి వచ్చిన బైడెన్ పరిపాలన ఈజరిమానా విధానాన్ని నిలిపివేసింది. ఇప్పుడు ట్రంప్ మళ్లీ ఈ చట్టాన్ని కఠినంగా అమలు చేస్తున్నారు. ఇమిగ్రేషన్ నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ జరిమానాలు కోర్టులో సవాలు చేయడం సాధ్యమైనప్పటికీ, విజయం సాధించే అవకాశాలు తక్కువ. ఈ చర్యల ఉద్దేశం భయం కలిగించి వలసదారులను దేశం వీడేలా చేయడమేనని వారు అంచనా వేస్తున్నారు. ఈ కొత్త విధానాలు అమెరికాలోని అక్రమ వలసదారుల జీవనంపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. అమెరికాలో సుమారు 1.1 కోట్ల మంది అక్రమ వలసదారులు ఉన్నట్లు అంచనా. వీరిలో చాలామంది స్థానిక ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారు, ము ఖ్యంగా వ్యవసాయం, నిర్మాణం, సేవా రంగాల్లో. భారీ జరిమానాలు, బహిష్కరణ భయం వల్ల వీరు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉంది, దీనివల్ల స్థానిక ఆర్థిక వ్యవస్థలపై కూడా ప్రతికూల ప్రభావం పడవచ్చు. అంతేకాక, ఈ చర్యలుమానవ హక్కులపై చర్చను రేకెత్తించాయి, వలసదారుల సమాజంలో భయాందోళనలను పెంచుతున్నాయి. ట్రంప్ యొక్క ఈ విధానాలు అంతర్జాతీయ సమాజంలోనూచర్చనీయాంశం గా మారా యి. లాటిన్ అమెరికా, ఆసియా దేశాల నుంచి వచ్చిన వల సదారులు ఎక్కువగా ఉండటంతో,ఈ దేశాల ప్రభుత్వాలు తమ పౌరుల రక్షణ కోసం చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఉదాహరణ కు, మెక్సికో వంటి దేశాలు బహిష్కరణకు గురైన వలసదారుల కోసం తాత్కాలికశిబి రాలను ఏర్పాటు చేస్తున్నాయి. భవిష్యత్తులో ఈ విధానాలు మరింత కఠినతరం కావచ్చని, దీనివల్ల అమెరికా-ఇతర దేశాల మధ్య దౌత్య సంబంధాలపై ప్రభావం పడవచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

# పేకాట స్థావరంపై సీసీఎస్ పోలీసుల దాడి

జగిత్యాల ఏప్రిల19(తెలంగాణ ప్రతిక): మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్వకోట గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో సీసీఎస్ పోలీసు లు దాడి చేశారు. పేకాట ఆడుతున్న 7గురుని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.11,100 /రూపాయలు, 7మొబైల్ ఫోన్స్ ను సీజ్ చేసినట్లు తెలిపారు.

పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని మేడిపల్లి పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో అక్రమ,అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి,పక్క సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ దాడుల్లో కానిస్టేబుల్స్ రమేష్, అఫ్రోజ్, కమలాకర్ ఉన్నారు.



# ఫోన్ పే,గూగుల్ పే యూజర్లకు భారీ షాక్..!

తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్ 19: యూపీఐ పేమెంట్స్ చేసేవారికి కేంద్రం తర్వలోనే షాకింగ్ న్యూస్ చెప్పనుంది. డీమానిటైజేషన్ తర్వాత ఆన్‌లైన్ చెల్లింపులు పెరిగాయి. దీంతో జనాలు జేబులో ఎక్కువ డబ్బులు ఉంచుకోవడం లేదు. కిరాణా షాపు నుంచి కూరగాయల షాప్,ఆఖరికి బిచ్చగాళ్లు కూడా క్యూర్ కోడ్ స్కానర్ చేతిలో పట్టుకొని తిరుగుతున్నారు. యూపీఐ పేమెంట్స్ బాగా అలావాటు పడిపోయారు. ఎంతగా అంటేజేబులో రూపాయి లేకున్నా..స్మార్ట్ ఫోన్ చేతిలో పట్టుకొని దేశం మొత్తం తిరిగి రావచ్చు. త్వరలోనే భారత ప్రభుత్వం రూ.2వేలు పైబడి చేసే ట్రాన్సాక్షన్లపై 18శాతం చొప్పున జీఎస్టీని వసూలు చేయాలని ఆలోచిస్తోందట. పన్ను ఆదాయాన్ని పెంచుకునేందుకు దీనిని ఒక పెద్ద మార్గంగా కేంద్ర ప్రభుత్వం భావిస్తోందనే వార్తలు వస్తున్నాయి. ఇది అమలు లోకి వస్తే సాధారణ వినియోగదారుల నుంచి చిరు వ్యాపారుల వరకు అందరిపై అదనపు భారాన్ని పడుతుందని ఆందోళనలు వస్తున్నాయి. ఈ చర్యతో డిజిటల్ చెల్లింపులలో నియంత్రిత తీసుకురావాలని ప్రభుత్వంఆలోచిస్తోంది. ఇదిఅమలులోకి వస్తేప్రజలు డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ నుంచి తప్పుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.




# ఇంటర్ ఫస్ట్ ఇయర్ సెకండ్ ఇయర్ ఫలితాలు ఒకేసారి విడుదల

## అధికారిక ప్రకటన చేసిన ఇంటర్ బోర్డు....

తెలంగాణ పత్రిక బ్యూరో,ఏప్రిల్19: తెలంగాణలో విద్యార్థులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్న ఇంటర్ ఫలితాలను విడుదల చేసేందుకు ఇంటర్మీడియట్ బోర్డ్ సిద్ధమైంది. ఈ నెల 22న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చేతుల మీదుగా ఫలితాలను విడుదల చేయనున్నట్లు ఇంటర్ బోర్డ్ తెలిపింది. ఇంటర్ ఫస్ట్ఇయర్ సెకండ్ ఇయర్ ఫలితాలను ఒకేసారివిడుదల చేయనున్నారు. నాంపల్లిలోని ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో 22న ఉదయం 11 గంటలకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఫలితాలను విడుదల చేస్తారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య సహా అధికారులు పాల్గొననున్నారు. ఇంటర్ ఫలితాలు నేరుగా ఇంటర్మీడియట్ బోర్డు అధికారిక వెబ్‌సైట్ **tsbie.cgg.gov.in** లేదా **results.cgg.gov.in**లో అందుబాటులో ఉంటాయి. రిజల్ట్స్ వచ్చిన వెంటనే విద్యార్థులు తమ హాల్ టికెట్ నెంబర్,పుట్టిన తేదీ ఎంటర్ చేసి ఫలితాలు చెక్ చేసుకోవచ్చు.




# అందుబాటులోకి ఆధార్ కొత్త యాప్..!

న్యూఢిల్లీ: ఇకపై ఆధార్ కార్డును వెంట తీసుకెళ్లాల్సిన పనిలేదు. ఈ మేరకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) త్వరలో కొత్త ఆధార్ యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్టు కేంద్ర ఎలక్ట్రానిక్స్,ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు. ఈయాప్ ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీ, క్యూఆర్ కోడ్ వంటి ఫీచర్ల ఆధారంగా పనిచేయనున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. న్యూఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో కొత్త ఆధార్ మొబైల్ యాప్‌ను కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రారంభించారు. ఇప్పటికే అందుబాటులో ఉన్న ఎంఆధార్ యాప్‌తో పోలిస్తే రీడిజైన్ చేసిన ఇంటర్‌ఫేస్‌ను ఇది కలిగి ఉంటుందని కేంద్ర మంత్రితెలిపారు. ప్రస్తుతం కొత్త యాప్‌బీటా టెస్టింగ్ దశలో ఉందని, త్వరలోదేశవ్యాప్తంగా డిజిటల్ ఆధార్ కార్డ్ అందుబాటులోకి రానున్నట్లు మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. కొత్త యాప్‌లో, మొత్తం ప్రక్రియ ముఖ ప్రామాణీకరణ సహాయంతో జరుగుతుందని మంత్రి అన్నారు. మంత్రి అశ్విని వైష్ణవ్ చీ ప్లాట్‌ఫామ్ లో ఒకవీడియోను పోస్ట్ చేశారు, అందులో ఆయన స్వయంగా కొత్త ఆధార్ యాప్ గురించి వివరించి ఒక చిన్న వీడియోను పోస్ట్ చేశారు.




# ఈ పండ్లను మీరు మార్కెట్‌లో చూశారా..?



మార్కెట్‌లో మనకు అనేక రకాల వెరైటీ పండ్లు ఈ మధ్య కాలంలో ఎక్కువగా దర్శనమిస్తున్నాయి. చాలా మంది ఈ పండ్లను కొని తినేందుకు ఆసక్తిని చూపిస్తున్నారు. ఇక అలాంటి పండ్లలో స్టార్ ఫ్రూట్ కూడా ఒకటి. చెప్పినట్లుగానే నక్షత్రం ఆకారంలో ఈ పండు ఎంతో ఆకర్షణీయంగా పసుపు రంగులో కనిపిస్తుంది. దీని తియ్యదనం కారణంగా ఈ పండును చాలా మంది తీపి వంటకాల తయారీలో ఉపయోగిస్తుంటారు. అయితే స్టార్ ఫ్రూట్ ఆరోగ్య పరంగా మనకు అనేక లాభాలను అందిస్తుంది. స్టార్ ఫ్రూట్‌ను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చు. మన శరీరంలోని అనేక అవయవాలకు రక్షణ ఇవ్వడంలో ఈ పండ్లు అద్భుతంగా పనిచేస్తాయి. వీటిని రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక పోషకాలను సైతం పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. స్టార్ ఫ్రూట్ ను 100 గ్రాములు మేర తింటే మనకు సుమారుగా 31 క్యాలరీలు మాత్రమే లభిస్తాయి. తియ్యగా ఉన్నప్పటికీ ఈ పండ్లలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. కనుక బరువు తగ్గాలనుకునే వారికి ఈ పండ్లు బెస్ట్ ఆప్షన్ అని చెప్పవచ్చు. ఈ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల ఈ పండ్లను తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో తినే ఆహారం శాతం తగ్గుతుంది. ఫలితంగా అధిక బరువు తగ్గవచ్చు. ఈ పండ్లను 100 గ్రాముల మేర తింటే సుమారుగా 2.8 గ్రాముల మేర ఫైబర్ పొందవచ్చు. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. గ్యాస్, అసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. మలబద్ధకం తగ్గుతుంది. స్టార్ ఫ్రూట్‌లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. దగ్గు, జలుబు నుంచి త్వరగా ఉపశమనం పొందవచ్చు. అలాగే ఈ పండ్లలోని విటమిన్ సి చర్మాన్ని సైతం ఆరోగ్యంగా ఉంచుతుంది. చర్మం పగలకుండా ఉంటుంది. స్టార్ ఫ్రూట్‌లో విటమిన్ ఎ కూడా అధిక మొత్తంలోనే ఉంటుంది. ఇది కూడా రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతోపాటు కళ్లను సంరక్షిస్తుంది. కంటి చూపు మెరుగు పడేందుకు సహాయం చేస్తుంది

# రక్తహీనత సమస్య ఉందా..

## వీటిని తింటే రక్తం ఎక్కువగా తయారవుతుంది..!



ప్రస్తుతం చాలా మంది రక్తహీనత సమస్యతో బాధపడుతున్నారు. ఇది వచ్చేందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. ముఖ్యంగా మహిళలు, చిన్నారుల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. అయితే రక్తహీనత వచ్చేందుకు పోషకాహార లోపమే ప్రధాన కారణమని వైద్యులు చెబుతున్నారు. పోషకాలు లేని ఆహారాన్ని తింటున్నందునే చాలా మందిలో రక్తం తగినంతగా ఉండడం లేదని వారు అంటున్నారు. ముఖ్యంగా ఐరన్ లోపం సమస్యచాలా మందికి వస్తోంది. అలాగే ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి అవసరం అయ్యే విటమిన్ బి12 కూడా చాలా మందిలో లోపిస్తోంది. ఇది కూడా రక్తహీనతకు కారణం అవుతోంది. ఈ క్రమంలోనే కేవలం ఐరన్ మాత్రమే కాకుండా విటమిన్ బి12 ఉండే ఆహారాలను కూడా తీసుకోవాల్సి ఉంటుంది. అప్పుడే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. ఇక రక్తహీనత తగ్గాలంటే తీసుకోవాల్సిన ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

జున్ను, బ్రౌన్ రైస్..: జున్ను నుంచి మనకు విటమిన్ బి12 పుష్కలంగా లభిస్తుంది. కనుక జున్ను పాలు లభించే అసలు విడిచిపెట్టకుండా తీసుకోండి. జున్నును విటమిన్ బి12కు గొప్ప వనరుగా చెప్పవచ్చు. అదేవిధంగా పాలు, పనీర్‌తోపాటు ఇతర పాల ఉత్పత్తుల్లోనూ విటమిన్ బి12 అధికంగానే ఉంటుంది. ఇది మన శరీరంలో ఎర్ర రక్త కణాలు తయారయ్యేలా చేస్తుంది. దీంతో రక్తహీనత నుంచి బయట పడవచ్చు. అలాగే బ్రౌన్ రైస్‌ను ఎక్కువగా తినాలి. బ్రౌన్ రైస్‌లోనూ మనకు విటమిన్ బి12 సమృద్ధిగానే లభిస్తుంది. ప్రస్తుతం చాలా మంది తెల్ల అన్నాన్ని ఎక్కువగా తింటున్నారు. దీన్ని తినడం వల్ల బరువు పెరగడంతోపాటు డయాబెటిస్ బారిన కూడా పడుతున్నారు. కనుక బ్రౌన్ రైస్‌ను ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇందులో ఉండే విటమిన్ బి12 రక్తం తయారయ్యేందుకు దోహదపడుతుంది. అలాగే పలు ఇతర పోషకాలు కూడా మనకు లభిస్తాయి.

పాలకూర జ్యూస్..: రక్తహీనత అధికంగా ఉన్నవారు రోజూ పాలకూరతో జ్యూస్ తయారు చేసి 30 ఎంఎల్ మోతాదులో సేవిస్తుంటే కచ్చితంగా ఫలితం ఉంటుంది. పాలకూర ద్వారా ఐరన్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది రక్తకణాలు తయారయ్యేలా చేస్తుంది. దీంతో రక్తహీనత నుంచి బయట పడవచ్చు. అదేవిధంగా

బీట్‌రూట్ జ్యూస్‌ను రోజూ ఒక కప్పు మోతాదులో తాగుతున్నా కూడా రక్తహీనత నుంచి బయట పడవచ్చు. బీట్‌రూట్‌లో బీటా కెరోటిన్ సమృద్ధిగా ఉంటుంది. అలాగే దీని ద్వారా ఐరన్ కూడా మనకు ఎక్కువగానే లభిస్తుంది. కనుక బీట్‌రూట్ జ్యూస్‌ను తాగుతుంటే రక్తం అధికంగా తయారవుతుంది. రక్తహీనత నుంచి బయట పడవచ్చు.

దానిమ్మ పండ్లు..: దానిమ్మ పండ్లను కూడా ఆహారంలో భాగం చేసుకోవాలి. రోజూ ఈ పండ్లను తింటే రక్తం అధికంగా తయారవుతుంది. లేదా ఈ పండ్ల జ్యూస్‌ను అయినా సరే రోజుకు ఒక కప్పు మోతాదులో తాగుతుండాలి.

ఈ పండ్లను తినడం వల్ల శరీరంలో రక్త సరఫరా సైతం మెరుగు పడుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే రోజూ గుప్పెడు కరివేపాకులను దంచి ఆ మిశ్రమాన్ని మజ్జిగలో కలిపి తీసుకుంటుండాలి. దీంతో రక్తాన్ని పెంచుకోవచ్చు. రక్తహీనత తగ్గుతుంది. రక్తం తయారయ్యేలా చేసేందుకు గాను తోటకూర కూడా ఎంతగానో పనిచేస్తుంది.

తోటకూరతో జ్యూస్ తయారు చేసి రోజూ తాగవచ్చు. లేదా తోటకూరను కూరగా వండుకుని తింటుండాలి. దీంతో రక్తం తయారవుతుంది. ఇలా పలు రకాల ఆహారాలను తినడం వల్ల విటమిన్ బి12 ఇంకా ఐరన్‌ను పొందవచ్చు. దీంతో రక్తం తయారవుతుంది. రక్తహీనత నుంచి బయట పడతారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

# బిఆర్ఎస్ నాయకుల్లారా తస్మాత్ జాగ్రత్త..

## వరంగల్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



రాయికల్ ఏప్రిల్ 19(తెలంగాణ ప్రతిక):రాయికల్ మండల భూపతిపూర్ బి.ఆర్.యస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్వంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా పార్టీ మండల అధ్యక్షులు బర్కం మల్లేష్ , మండల %డ% పట్టణ కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఈ నెల 27 న వరంగల్ లో కెసీఆర్ తలపెట్టిన రజతోత్సవ సభకు ప్రజలు ,నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ యాచమనేని మహేశ్వర్ రావు, నాయకులు కామనీ హరీష్, వాసాల రాంప్రసాద్ ,మంత్రి గోపి, బందేల తిరుపతి, సోమ రమేష్, జితేంధర్ , లక్ష్మణ్ ,సతీష్ , అజయ్, గోపి, రాజేశం, రమేష్ ,ప్రశాంత్ , నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి అవగాహన సదస్సు



గొల్లపల్లి ఎప్రిల్ 19 తెలంగాణా పత్రిక)గొల్లపల్లి మండల కేంద్రంలో సోమవారం రైతు వేదిక వద్ద కొత్తగా ఏర్పాటైన రెవెన్యూ చట్టం భూ భారతి చట్టం గురించి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రైతులందరికీ అవగాహన సదస్సును ఏర్పాటు చేయడమైనది ఇట్టి కార్యక్రమానికి రైతులందరు హాజరై విజయవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శులు రైతులకు తెలియ పరచాలని ఆదేశాలు జారీ చేశారు తహశీల్దార్ వరందన్ తెలిపారు

**- కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్**
**- నెల రోజులల్లో టీచర్ ఉద్యోగానికి రాజీనామా చేసి కాంగ్రెస్ కండువా కప్పుకుంటా..**
**- బీసీ అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు**
**- పదేళ్లలో బిఆర్ఎస్ నాయకులు భూకబ్జాలు ఇసుక మాఫియాతో చెలరేగిపోయారు..**
**- జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 19 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు ఇటీవల మండల కేంద్రంలోని మహిళ కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం వద్ద మొదలైన బిఆర్ఎస్ కాంగ్రెస్ ల వద్ద వార్ ఇంకా కొనసాగుతుంది నిన్నటి రోజున బిఆర్ఎస్ నాయకులు చేసిన ఆరోపణలను మండల అధ్యక్షులు హమీద్ తీవ్రంగా ఖండించారు అనంతరం వారు మాట్లాడుతూ రాజకీయాలలో విమర్శలు చేసుకోవడం సహజం కానీ పత్రికా సమావేశాలలో మాట్లాడేటప్పుడు ఎలా మాట్లాడాలో బిఆర్ఎస్ నాయకులు నేర్చుకోవాలి రైతుల కోసం మంచి కార్యక్రమాన్ని తీసుకుని కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవం చేస్తుండగా కొంతమంది బిఆర్ఎస్ నాయకులు అక్కడికి చేరుకొని కేటీఆర్ దృష్టిలో పడి మెప్పు పొందడానికి అక్కడ విధ్వంసాన్ని సృష్టించారు దుర్భాషలతో దూషిస్తూ కాంగ్రెస్ నాయకులపై విరుచుకుపడ్డారు బిఆర్ఎస్ నాయకులు ఇలాంటి చర్యలకు పాల్పడితే కాంగ్రెస్ పార్టీ నుండి ప్రతిఘటన తప్పదు ప్రతిపక్ష హెూదాలో ఉన్న మీరు అధికారంలో ఉన్న మా ప్రభుత్వం తప్పిదాలను ఎత్తి చూపండి స్వీకరిస్తాం కానీ మాకు కేటీఆర్ ఉన్నాడని అంగ బలం అర్థబలంతో ఎగసిపడితే ఊరుకునేది లేదు బీసీ వర్గాలకు న్యాయం జరగాలని 30 సంవత్సరాల నుండి పోరాడుతూ జైలు జీవితాన్ని కూడా లెక్కచేయకుండా పోరాడుతున్న బీసీ నాయకులు పర్శ హన్మాండ్లు తోపాటు 20 సంవత్సరాలుగా ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్న కొమ్మిరిశెట్టి తిరుపతిపై మీరు చేసిన అసత్య ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం మాపై వ్యక్తిగత విమర్శలు చేసిన వారు ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలి ఆనాడు కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు నేను జెండాను భుజాలపై వేసుకొని కాంగ్రెస్ పార్టీని మండలంలో బ్రతికించడానికి కాంగ్రెస్ యొక్క సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాను మీరు ప్రభుత్వంలో ఉండి నాపై ఎన్ని కేసులు పెట్టిన మొక్కవోని దీక్షతో కాంగ్రెస్ పార్టీకి పనిచేశాను ఒక పార్టీలో ఉంటూ ఇంకో పార్టీకి వంక పాడడం మీకే చెల్లుతుంది ఆనాడు దొరల పాలన నడిచింది కానీ ఇప్పుడు ప్రజాపాలన నడుస్తుంది బిఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాలలో మండలంలోని డబుల్ రోడ్డు కానీ బ్రిడ్జి కానీ ఎలాంటి అభివృద్ధి పనులు చేసింది లేదు 40 సంవత్సరాల క్రితం మా కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది తప్ప కేటీఆర్ చేసింది శూన్యం అనంతరం పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం సభ్యులుగా నేను 30 సంవత్సరాలుగా పనిచేస్తున్నానని రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల తరఫున మద్దతు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు నా ఉద్యోగ విషయంలో ఐదు సంవత్సరాల క్రితమే నేను రాజీనామా చేస్తానని మీ నాయకుడు కేటీఆర్ కు చెప్పాను మీనాయకుడి వల్ల నేను చాలా నష్టపోయాను జడ్పిటిసి పదవి కోసం పోటీ చేస్తాను అంటే నీకు ఉన్నత పదవి అందిస్తానని ఆశ చూపి మోసం చేశారు నా సతీమణి ఎంపిటిసి గెలవగా మాపార్టీలో చేరితే అభివృద్ధి కోసం నిధులు ఇస్తానని చెప్పి ఇవ్వకుండా మోసం చేసిన ఘనమైన చరిత్ర మీ బిఆర్ఎస్ పార్టీది రానున్న నెల రోజులలో పొన్నం ప్రభాకర్ ఆది శ్రీనివాస్ కేకే మహేందర్ రెడ్డి ల ఆశీర్వాదంతో ముఖ్యమంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుంటానని తెలిపారు కొమిరిశెట్టి తిరుపతి మాట్లాడుతూ భూకబ్జాలు సెటిల్మెంట్ దందాలు ఇసుక మాఫియాలతో బతికే కొంతమంది తమపై ఆసత్య ఆరోపణలు చేస్తూన్నారని ఎవరి చరిత్ర ఏమిటో మండల ప్రజలకు తెలుసన్నారు బిఆర్ఎస్ నాయకులు ఇప్పటికైన మాట తీరు మార్చుకోవాలని లేకుంటే రానున్న రోజుల్లో తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు హమీద్. జిల్లా ఉపాధ్యక్షులు కుమిరిశెట్టి తిరుపతి. బీసీ అధికార ప్రతినిధి పర్శ హన్మ%శీ%డ్లు జిల్లా అధికార ప్రతినిధి మూల రామచంద్రారెడ్డి. పట్టణ అధ్యక్షులు పాపగారి రాజుగౌడ్. ఏఎంసి వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి. డైరెక్టర్లు బాల్ రెడ్డి. విట్టల్. ప్రభాకర్. రాజనర్స్. రాజం. అజాం. గంగరాజు గౌడ్. సోషల్ మీడియా శంకర్. ఫాక్స్ డైరెక్టర్లు అంజిరెడ్డి. రాజ్ వీర్. బీసీ సెల్ మండల అధ్యక్షులు రాజు గౌడ్. ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి. ఎస్సీ సెల్ అధ్యక్షులు సురేష్. బీసీ యువ నాయకులు రాజశేఖర్. సీనియర్ నాయకులు నుస్రతుల్లా హుస్సేన్. డాక్టర్ రాజులు. పి వెంకటి.బి రాజు గౌడ్. నాంపల్లి. లచ్చయ్య. ఎల్లారెడ్డి. నర్సింలు. రాఘవేంద్రారెడ్డి. కే లక్ష్మణ్. బాలయ్య. భాస్కర్. గణేష్. యాదుల్ల. బాబు. తాజుద్దీన్. రాజ్ కుమార్. ప్రసాద్ తోపాటు ఇతరులు పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్షం కార్యక్రమం



**- వ్యాయామం ప్రాముఖ్యత %డ%పండ్లు కూరగాయల అవగాహన**

కొడిమ్యాల ఏప్రిల్ (19) తెలంగాణ పత్రిక. .కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామం పోషణ పక్షం కార్యక్రమాలను ఐ సి డి ఎస్.మల్యాల ప్రాజెక్టు వారి ఆద్వర్యంలో అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించడం. జరిగింది.కార్యక్రమంలో బాగంగా పండ్లు, కూరగాయలు గురించి రోజువారి వ్యాయామం యొక్క ప్రాముఖ్యత గురించి తెలియ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం ఐ సి డి ఎస్.సూపర్వైజర్ సుధారాణి అంగన్వాడి తీచర్లు. ఏం. ఉమ డి. జ్యోతి. సుజాత,ందలి. ఆశా. సునీత. పిల్లలు. తల్లులు. తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భూములకు భరోసా భూభారతి...

**- భూ భారతితో రైతు భూములకు పూర్తి భరోసా.**
**- ప్రజల కోసం, ప్రత్యేకించిభూభారతి చట్టం.**
**- భూభారతిలో 4 మాడ్యూల్స్ ఉండి సులభమైన దరఖాస్తు ప్రక్రియ ఉంటుంది.**
**- అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి..**





హుజురాబాద్ ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక)రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూభారతి చట్టమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)-2025 పై శనివారం హుజురాబాద్ లోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా లభించనుందని అన్నారు. రాష్ట్రంలోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, తదుపరి భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వుల పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టాలు ప్రకారం అప్పిలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు. గతంలో తహసిల్దారు పరిష్కరించే చిన్న చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని, వేల సంఖ్యలో దరఖాస్తులు రావడం వల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కింది స్థాయికి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని దీనివల్ల భూమికి సంబంధించిన చిన్న సమస్యలు మండల స్థాయిలోని సత్వరం పరిష్కారం అవుతాయని తెలిపారు. ధరణిలో భూ సమస్యలపై దరఖాస్తు చేసుకునేందుకు 33 మాడ్యూల్స్ పొందుపరచాలని, దీనివల్ల ఏ సమస్యకు ఏ మాడ్యూల్ లో దరఖాస్తు చేయాలో అర్థం కాకుండా ఉండేదని అన్నారు. భూభారతిలో 4 మాడ్యూల్స్ మాత్రమే ఉండి సులభమైన దరఖాస్తు ప్రక్రియ ఉంటుందని తెలిపారు. ధరణిలో సవరణకు, సమస్యల పరిష్కారానికి, కింది స్థాయి అధికారులకు ఎటువంటి అధికారాలు లేనందున వేల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్ ఉండేవని, ఆరు నెలల క్రితం అధికారాలు విభజించడం ద్వారా సమస్యలు త్వరగా పరిష్కారం అవుతున్నాయని అన్నారు. భూములకు సంబంధించిన అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం దొరికిందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిలో ఇలాంటి ఆకాశము లేదని తెలిపారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఎంతోమంది మేధావులు, అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. హుజురాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ మాట్లాడుతూ భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, తహసీల్దార్ కనకయ్య, రెవిన్యూ, వ్యవసాయ, పంచాయతీ అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో మహిళలకు ప్రాధాన్యం

**- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 19: ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో మహిళా సంఘాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తిమ్మాపూర్ మండలంలోని అల్గునూరు, మహాత్మానగర్, రామకృష్ణ కాలనీ, తిమ్మాపూర్, ఇందిరానగర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఆయన ప్రారంభిస్తారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అన్ని రంగాల్లో మహిళకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వం ఆ క్రమంలోనే వ్యవసాయ రంగానికి సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులోనూ మహిళా సంఘాలకు పెద్దపీట వేస్తున్నదన్నారు. మహిళలు కోటీశ్వరులను చేయాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయం మేరకు మహిళా సంఘాలకు 50 శాతం మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణా బాధ్యతలు అప్పగిస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్,జిల్లా సహకేంద్ర కేంద్ర బ్యాంక్ డైరెక్టర్ అలువాల కోటి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి,చింతల లక్ష్మారెడ్డి, పోలు రాము,రమేశ్, తమ్మనవేణి రమేశ్ యాదవ్,గుంటి భూమయ్య,నగునూరి శ్రీనివాస్, ఎం.రవి, రెడ్డిగాని రాజు, కాత కొమురయ్య, కొమ్ము శ్రీనివాస్, కంది రవీందర్ రెడ్డి, వీణవంక రవి తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



మల్లాపూర్ ఏప్రిల్ 19 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలం లోని చిట్టాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘ అధ్యక్షులు శ్రీ నేరెళ్ల మోహన్ రెడ్డి మరియు మల్లాపూర్ ఏఎంసి చైర్మన్ శ్రీమతి అంతడ్పుల పుష్పలత నర్సయ్య కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మి మద్దతు ధర పొందగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ పాలకవర్గ సభ్యులు, మరియు సహకార శాఖ మెట్పల్లి అధికారి శ్రీనివాస్ , %ూజూ% వంశీ గారు, సంఘ కార్యదర్శి కొత్తపల్లి రవితేజ, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పున నిర్మాణ ఊళ్లె పోచమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో గర్భగుడి టైల్స్ విరాళం...



కొడిమ్యాల ఏప్రిల్ 19.తెలంగాణ పత్రిక. .కొడిమ్యాల మండల కేంద్రంలోని ఊళ్లో పోచమ్మ తల్లి ఆలయం పున నిర్మాణం జరుగుతున్న సందర్భంగా పోచమ్మ తల్లి ఆలయం కు కొడుమ్యాల మండల హిమ్మత్ రావు పేట గ్రామానికి చెందిన ఆరే లింగయ్య, భాగ్యలక్ష్మి,శంకర్, పరమేష్, శ్రీలేఖ కన్స్ట్రక్షన్ వారు కొడిమ్యాల పోచమ్మ తల్లి అమ్మవారి గర్భగుడి లో పరుచుటకు టైల్స్ విరాళంగా అందజేశారు వారికి వారి కుటుంబ సభ్యులకు పోచమ్మ తల్లి కరుణాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు తెలియజేశారు.

## మన ఊరు మన బడి మనందరి బాధ్యత




**- ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోదనా మరియు సౌకర్యాలు**

భీమారం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 19 :పీఎంశ్రీ వెంకట్రావు పేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శనివారం రోజు రాగోజీపేట గ్రామము లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రైవేట్ పాఠశాలలకి వెళ్లే విద్యార్థుల ఇంటికి వెళ్లి వారి తల్లిబిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న ప్రత్యేకతలను వివరించారు. కరపత్రం అందించారు. తమ పాఠశాలలో ఎక్కడా లేనివిదంగా విద్యార్థులకు కంప్యూటర్ విద్య. అటల్ తింకేరింగ్ ల్యాబ్ ద్వారా సాంకేతిక పరిజ్ఞానం, సైన్స్ ల్యాబ్ ద్వారా ప్రయోగాలూ, మధ్యాహ్నం భోజనం, ఉచితంగా అన్ని వసతులు కల్పిస్తున్నాం అని ప్రధానోపాఫ్యాయులు రవీందర్ రెడ్డి వివరించారు. చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు ఈ విలువైన అవకాశాలను ఉపయోగించుకోవాలి అని ప్రైవేట్ పాఠశాలలకు పంపి తమ యొక్క డబ్బులు కోల్పోవద్దని తెలిపారు.తమ వద్ద అనుభవం కలిగిన, నాణ్యమైన విద్యను అందించే ఉపాధ్యాయ బృందం ఉన్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజగోపాలరెడ్డి, , రాజమల్లయ్య, గంగాధర్,కనకయ్య, రజిత, రమాదేవి, పావని, మరియు తదితరులు పాల్గొన్నారు

# ఐదవ తరగతి విద్యార్థుల వీడ్కోల సమావేశం...

**- ప్రధానోపాధ్యాయురాలు కుమారి మేఘనకు పలువురి ప్రశంసలు.**

హుజురాబాద్ ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక)హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (హై స్కూల్) ఆవరణలోని ప్రాథమిక పాఠశాల యందు శనివారం రోజున ఐదో తరగతి విద్యార్థుల వీడ్కోల సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కుమారి శనిగరపు మేఘన ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా, మాడుగుల ఫ్రాన్సిస్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్ వేల్పుల రత్నం, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల ప్రభాకర్, స్థానిక పాత్రికేయుడు కేసరి. మధుకర్ రావు, పాఠశాల హిందీ స్కూల్ అసిస్టెంట్ మంగళపల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథి మాడుగుల ఫ్రాన్సిస్ మాట్లాడుతూ... క్రమశిక్షణ తో పాటు సక్రమమైన విద్యను విద్యార్థులు అభ్యసించాలని చక్కటి విద్యతో విద్యావంతులు కావాలని అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు కుమారి మేఘన ఈ పాఠశాలలో పనిచేయడం విద్యార్థుల అదృష్టమని, అలాగే మేఘన కూడా మంచి విద్యాబోధనతో, అంకుటీత దీక్షతో నాణ్యమైన విద్యను నాలుగో తరగతి, కొత్తగా ఐదో తరగతి విద్యార్థులకు బోధించిందని ,ఇంకా విద్యాబోధన చేస్తూ, వృత్తిలో మేఘన రాణించాలని, అంచెలంచెలుగా ఆమె ఎదగాలని భగవంతుని ప్రార్థిస్తూ ఆశీర్వదించారు. మరో అతిధి అయిన రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్ వేల్పుల రత్నం మాట్లాడుతూ... ప్రధానోపాధ్యాయురాలు అయినా కుమారి శనిగరపు మేఘన ఈ పాఠశాలలో కొత్తగా ఉద్యోగంలో చేరి ఒక కొత్త ఆలోచనతోటి ఐదవ తరగతి పిల్లలు పరీక్షలు రాసిన తర్వాత వారు మళ్ళీ ఆరో తరగతి చదవాలి కాబట్టి ఐదవ తరగతి విద్యార్థులకు పాఠశాల వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమని ప్రధానోపాధ్యాయురాలు మేఘనను కొనియాడారు. ఇంకా మేఘన



సరికొత్త కార్యక్రమాలు, కొత్త విషయాలతో భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో చేయాలని పాఠశాల అభివృద్ధికి, సరైన విద్యను విద్యార్థులకు అందించడం కోసం మా యొక్క సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు మేఘన మొదటి పోస్టింగ్ హుజురాబాద్ ప్రాథమిక పాఠశాలకు కావడం చాలా సంతోషమని వేల్పుల రత్నం తెలిపారు. ఈ పాఠశాలలో 5వ తరగతి చదివిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. మరొక అతిథి స్థానిక పాత్రికేయుడు కేసరి మధుకర్ రావు మాట్లాడుతూ....ప్రతి పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఉన్నత చదువులు కాలేజీలో చదువుకోవడానికి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోల సమావేశం నిర్వహించుకుంటారని, కానీ ప్రధానోపాధ్యాయులైన కుమారి శనీగరపు మేఘన ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ప్రభుత్వ హైస్కూల్ లో మరియు గురుకుల పాఠశాలలో ఆరవ తరగతి చదువుకోవడానికి వెళ్తున్న విద్యార్థుల కోసం ఈ వీడ్కోల సమావేశం ఏర్పాటు చేయడం మంచి పరిణామం అని అన్నారు."విద్య లేనివాడు వింత పశువు"అని విద్యార్థులు ఆరో తరగతి నుండి చాలా చక్కగా ఏకాగ్రతతో మంచి నడవడితో, క్రమశిక్షణతో బాగుగా చదువుకొని మీ తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలని అన్నారు. తల్లిదండ్రులను, గురువులను, పెద్దలను ఎల్లప్పుడూ గౌరవించాలని అలాగే చదువుతోపాటుగా విద్యార్థులు తమకు తోచిన రంగాలలో క్రీడలు, సాహిత్యం, నృత్యం, సంగీతం, పాటలు, నటన, తోపాటు విద్య మరియు వైద్య రంగంలో ప్రతిభ కనబరచి, తమ నైపుణ్యాన్ని చాటుకోవాలని అన్నారు. పాఠశాల హిందీ సబ్జెక్ట్ స్కూల్ అసిస్టెంట్ మంగళపల్లి సంపత్ మాట్లాడుతూ.... ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హుజరాబాద్ లో ఒకటో తరగతి నుండి 5వ తరగతి చదువుకొని పై తరగతి కోసం పోతున్న సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కుమారి శనిగరపు మేఘన గారిని, ముఖ్య అతిథులుగా వచ్చిన ఫ్రాన్సిస్ , అలాగే ఎన్నో సలహాలు సూచనలు అందిస్తున్న వేల్పుల రత్నం, అలాగే సమాజంలో జరుగుతున్న అన్ని విషయాలను ప్రజలకు చేరవేసె వార్తాపత్రిక మిత్రుడు కేసరి మధుకర్ రావుకి, అలాగే విద్యార్థినీ విద్యార్థులు పై తరగతికి పోతున్న సందర్భంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం పట్ల శుభాభినందనలు తెలియజేశారు.సంపత్ మాట్లాడుతూ.. కుమారి మేఘనా మేడమ్ జిల్లా డీఎస్సీలో మొదటి ర్యాంకు తెచ్చుకొని అక్టోబర్ మాసంలో ఇదే పాఠశాలలో పోస్టింగ్ తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. మేఘన ముందు ముందు ఎంతో మర్యాదగా, వినయంగా, సమన్వయంతో, ప్రేమానురాగాలతో ఉపాధ్యాయ వృత్తికి వన్నె తేవాలని ఆశిస్తూ అభినందించారు.ఆ తర్వాత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలైన కుమారి మేఘన మాట్లాడుతూ.... విద్యార్థులు మంచిగా చదువుకొని ఆటపాటలతో రాణించాలని, క్రమశిక్షణతో చక్కటి చదువుతోపాటు తల్లిదండ్రులను, గురువులను పెద్దలను గౌరవించాలని, అలాగే మీ ప్రతిభను గుర్తించాలని ఆమె కోరారు. కార్యక్రమానంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేయడంతో పాటు కేక్ కట్ చేసి విద్యార్థులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం







కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 19: కరీంనగర్ లోని దుర్గమ్మ గడ్డ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం రోజున వార్షికోత్సవ వేడుకలను దక్కన్ గెస్ట్ హౌస్ లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అల్లరించాయి ఈ కార్యక్రమంలో ఎంఈఓ భద్రయ్య ఏ ఎమ్ ఓ అశోక్ రెడ్డి మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ , హెచ్ఎం ఎజాస్ ఫాతిమా ఉపాధ్యాయులు అస్మినా బేగం, కుర్షిదా ఇక్బాల్, వాజిద్ మేరాజ్ ఫాతిమా, మనిషా నస్రిన్, తల్లిదండ్రులు పాల్గొన్నారు

## సిపిఐకరీంనగర్ నగర నూతనకమిటీఎన్నిక

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 19: సిపిఐ కరీంనగర్ నగర 11వ మహాసభలో నగర నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. సిపిఐ నగర కార్యదర్శిగా కసిరెడ్డి సురేందర్ రెడ్డి,సహాయ కార్యదర్శులుగా పైడిపల్లి రాజు,న్యాలపట్ల రాజు,కోశాధికారిగా బీర్ల పద్మ లతో పాటు 11 మంది కార్యవర్గ సభ్యులు 29 మంది కౌన్సిల్ సభ్యులను నూతనంగా ఎన్నుకోనైనదని వారు తెలిపారు. నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ నగరంలో సిపిఐ పార్టీని వాడవాడనా బలోపేతం చేస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ జెండా మున్సిపల్ పై ఎగిరే విధంగా పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేస్తామన్నారు నగరంలో అభివృద్ధి పనుల్లో పూర్తిగా అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని వీటిపై రానున్న కాలంలో ఉద్యమాలు చేస్తామని వారు పేర్కొన్నారు. నగరంలో వేలాది మంది ప్రజలు ఇండ్లు లేక కిరాయి ఇండ్లలో ఉంటూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు వచ్చేంతవరకు పోరాటాలు చేస్తామని, రేషన్ కార్డులు,పెన్షన్లు ఇతర సంక్షేమ పథకాలన్నీ పేద ప్రజలకు అందేందుకు కృషి చేస్తామన్నారు.ఎన్నికకు సహకరించిన సిపిఐ జాతీయ కార్యవర్గ



సభ్యులు చాడా వెంకట్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామికి ధన్యవాదాలు తెలియజేశారు.

## యాద్గర్ పూర్‌లో గాలి కుంటు టీకాలు పంపిణి

కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 19. కోటగిరి మండలంలోని యాద్గర్ పూర్ గ్రామంలో పశువైద్య పశు సంవర్ధకశాఖ వారి ఆధ్వర్యంలో పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను పంపిణీ చేయడం జరిగిందని డాక్టర్ సురేష్ కుమార్ తెలిపారు. ఈ టీకాలను పశు



పెంపకం దారులు సద్వినియోగపర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యులు డాక్టర్ సురేష్ కుమార్ సిబ్బంది వీఎల్ఓ మంజుల ఎల్ ఎస్ ఏ సుధీర్ గౌడ్ అటెండర్లు సాయిలు లక్ష్మీ గోపాలమిత్రలు తుకారాం నాగేష్ పసుమిత్ర రాజేష్ కారోబార్ జాకీర్ కాంగ్రెస్ నాయకులు ఆనంద్ పశు పెంపకందారులు తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ గ్రామంలో మత్తు పదార్థాల పై అవగాహన...

తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి :పిట్లం మండలం రాంపూర్(కలన్)గ్రామంలో శనివారం తెలంగాణ నార్కోటిక్స్ ఆధ్వర్యంలో కల్తీ కల్లు,గంజాయిపై అవగాహన కార్యక్రమన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నార్కోటిక్ సీఐ రమేష్ రెడ్డి మాట్లాడుతూ..గంజాయి,కల్తీ కల్లు తాగడం వలన ప్రాణాలు పోతాయని,యువత,ప్రజలు వీటికి దూరంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పిట్లం ఎస్సై రాజు,ఎంపీవో రాము,పోలీస్ సిబ్బంది,గ్రామ పంచాయతీ కార్యదర్శి భాస్కర్,ఏఎన్ఎం పెంటమ్మ,ఆశ కార్యకర్తలు,అంగన్వాడి



టీచర్లు,గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆన్ లైన్ మోడల్ ఎంసెట్ పరీక్ష విజయవంతం

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, గజ్జెల శ్రీకాంత్**

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 19:భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆన్ లైన్ మోడల్ ఎంసెట్ పరీక్ష శనివారం ప్రశాంతంగా ముగిసింది, తిమ్మాపూర్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించారు.ఈ సందర్భంగాఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ 16 నుండి ప్రారంభమైన మోడల్ ఎంసెట్ ఆన్లైన్ పరీక్షలు ఈరోజుతో విజయవంతంగా ముగిసిపోయాయి. తిమ్మాపూర్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో నాలుగు రోజులుగా విద్యార్థులు పరీక్షను సద్వినియోగం చేసుకున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా విద్యార్థులు పట్టుదలతో చదివి వారి అనుకున్న లక్ష్యాలను చేరే విధంగా వారు ముందుకు సాగాలని ఆయన పిలుపునివ్వడం జరిగింది. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు ప్రతిభ పరీక్షలు, ఇంటర్ విద్యార్థులకు మోడల్ ఎంసెట్ పరీక్షలు నిర్వహిస్తూ వారిలో మనోధైర్యాన్ని నింపి ముందుకు నడిచే విధంగా ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం పనిచేస్తుందని వారు తెలిపారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 2000 మందికి పైగా విద్యార్థిని, విద్యార్థులు మోడల్ ఎంసెట్ ఆన్లైన్ పరీక్షను రాయడం జరిగిందని దీనిని విద్యావేత్త ఐఐటి చుక్కారామయ్య ఆధ్వర్యంలో ప్రశ్నాపత్రం తయారీ విధానం ఉంటుందని దీనికి కన్వీనర్ గా



ఆయన గత 20 సంవత్సరాలుగా వ్యవహరిస్తున్నారు అని అన్నారు. నేటి సమాజంలో విద్యార్థులు పోటీ ప్రపంచంతో తలపడుతున్న విద్యార్థులకు ఇట్లాంటి పరీక్షల ద్వారా మంచి ప్రయోజనం పొందుతారని వారు అన్నారు. అదేవిధంగా ఎగ్జామ్ సెంటర్లో గా అవకాశం ఇచ్చిన వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాల, శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు...ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అరవింద్, జిల్లా సహాయ కార్యదర్శి బోగేష్, ఆకాష్, జిల్లా కమిటీ సభ్యులు రత్న సురేష్, రక్షకు, నరేష్, సందేశ్, అక్షయ్, సన్నీ, సందేశ్, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత..

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 19.కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కు ను పురేల్లా రాజు కు 44,000 రూపాయల చెక్కును శనివారం రెడ్డిపల్లి మాజీ గ్రామ అధ్యక్షుడు తాళ్లపల్లి తిరుపతి, గ్రామ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏలుబాక సదయ్య, అడిగొప్పుల వెంకన్న, ఒడ్డెపల్లి కొమురయ్య, ఇట్టవేన సంపత్, యూత్ నాయకుడు అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రైతులను ఇబ్బంది పెట్టొద్దు.. త్వర త్వరగా కొనుగోలు జరపండి..

**- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి..**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 19.వీణవంక మండల కేంద్రంలో శనివారం ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి టెంకాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఐకెపి సెంటర్లలో వర్ధాన్యం కొనుగోల్లను వేగవంతం చేయాలని, వర్షాలు వచ్చే వాతావరణం కనబడుతుందని,రైతులను ఇబ్బంది పెట్టవద్దని, వీలైనంతవరకు లారీలలో, ట్రాక్టర్లలో ధాన్యాన్ని తరలించే ప్రయత్నం చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో రైతులను ఇబ్బంది పెట్టవద్దని, ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం పది రకాల పంటలకు బోనస్ ఇవ్వాలన్నారు. ఈ ప్రారంభోత్సవంలో ఫ్యాక్స్ ఛైర్మెన్ విజయ భాస్కర్ రెడ్డి,ఫ్యాక్స్ డైరెక్టర్లు గెల్లు మల్లయ్య యాదవ్, గూటం సమ్మిరెడ్డి,కట్కూరి మధుసూదన్ రెడ్డి, జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్లు సునీల్, శ్రీపతి రెడ్డి, మాజీ ఎంపీపీ రేణుకా తిరుపతిరెడ్డి, మాజీ



కాంగ్రెస్ అధ్యక్షులు సాహెబ్ హుస్సేన్, గ్రామ అధ్యక్షులు ఓరేం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మోటం శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీధర్,ఏపీఎం కొమురయ్య, ఏపీవో గట్టు స్వామి, ఏవో గణేష్, సెక్రటరీ యశోద, సీసీలు ఘనశ్యామ్, తిరుపతి, శ్రీకాంత్, ఆనంద్, బిఆర్ఎస్ నాయకులు భానుచందర్, మహేష్,మధు, పున్నం కొనుగోలు కమిటీ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ గ్రామంలో మత్తు పదార్థాల పై అవగాహన...

తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి :పిట్లం మండలం రాంపూర్(కలన్)గ్రామంలో శనివారం తెలంగాణ నార్కోటిక్స్ ఆధ్వర్యంలో కల్తీ కల్లు,గంజాయిపై అవగాహన కార్యక్రమన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నార్కోటిక్ సీఐ రమేష్ రెడ్డి మాట్లాడుతూ..గంజాయి,కల్తీ కల్లు తాగడం వలన ప్రాణాలు పోతాయని,యువత,ప్రజలు వీటికి దూరంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పిట్లం ఎస్సై రాజు,ఎంపీవో రాము,పోలీస్ సిబ్బంది,గ్రామ పంచాయతీ కార్యదర్శి భాస్కర్,ఏఎన్ఎం పెంటమ్మ,ఆశ కార్యకర్తలు,అంగన్వాడి టీచర్లు,గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## యాద్గర్ పూర్‌లో గాలి కుంటు టీకాలు పంపిణి..



కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 19. కోటగిరి మండలంలోని యాద్గర్ పూర్ గ్రామంలో పశువైద్య పశు సంవర్ధకశాఖ వారి ఆధ్వర్యంలో పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను పంపిణీ చేయడం జరిగిందని డాక్టర్ సురేష్ కుమార్ తెలిపారు. ఈ టీకాలను పశు పెంపకం దారులు సద్వినియోగపర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యులు డాక్టర్ సురేష్ కుమార్ సిబ్బంది వీఎల్ఓ మంజుల ఎల్ ఎస్ ఏ సుధీర్ గౌడ్ అటెండర్లు సాయిలు లక్ష్మీ గోపాలమిత్రలు తుకారాం నాగేష్ పసుమిత్ర రాజేష్ కారోబార్ జాకీర్ కాంగ్రెస్ నాయకులు ఆనంద్ పశు పెంపకందారులు తదితరులు పాల్గొన్నారు.

## చలో వరంగల్ వాల్ పోస్టర్లు ఆవిష్కరణ...



కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 19. కోటగిరి మండల కేంద్రంలో మోరే కిషన్ స్వగృహంలో ఏప్రిల్ 27న జరగబోయే చలో వరంగల్ రజతోత్సవ సభ వాల్ పోస్టర్లను మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్ కార్యకర్తలతో కలసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం సందర్భంగా జుబేర్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు ఉమ్మడి మండలాల్లోని బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సభకు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు కోరారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్ మోరి కిషన్ నవీన్ గంగా ప్రసాద్ గౌడ్ సమీర్ దేవేందర్ పాల గంగారాం ఇట్టే విష్ణు ఎజాజ్ విగ్నేష్ శ్రీధర్ యూసుఫ్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఛలో వరంగల్...



మందమర్రి టౌన్ ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభను ఈనెల 27న వరంగల్ లో నిర్వహించే భారీ బాహిరంగ సభను ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పెద్దపెల్లి మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ప్రభుత్వ విప్%డ% ఎమ్మెల్యే బిఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమనన్న ఆదేశాల మేరకు ఈనెల 27న జరిగే ఛలో వరంగల్ సభను విజయవంతం చేయాలని ఈ రోజు సాయంత్రం మందమర్రి పట్టణంలోనీ (15) వ వార్డులో ఛలో వరంగల్ వాల్ పోస్టర్లు అంటించడం జరిగిందిఈ కార్యక్రమంలో చెన్నూరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ డాబీరాజా రమేష్ గారు (15 ) వ వార్డు ఇంచార్జ్%డ% టీబీజీకేస్ వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్ వార్డు సీనియర్ నాయకులు రామస్వామి శేఖర్ ,యూత్ నాయకులు, మంతెన సుమన్ , అనప మల్లేష్, బెజ్జల సాయి, సకినాల రాజు , విరుగురాల వినయ్, సుదీర్, బండి రాజు, వార్డు మహిళ నాయకురాలు సెంట్రల్ నాయకులు ఓ,రాజశేఖర్ , బడికల సంపత్, మందమర్రి పట్టణ సీనియర్ నాయకులు, బండారు సూరి బాబు , మద్ది శంకర్ , ఎండి అబ్బాస్ బర్ల సదానందం, మేడిపల్లి మల్లేష్, తోట సురేందర్, కోరబోయిన లక్ష్మణ్ ,కూడల తిరుపతి, పూసల ఓదెలు, మొగురం శ్రీనివాస్, సాగర్ , యువ నాయకులు ఎండి ముస్తఫా, అందే శ్రీకాంత్ , ముల్కల రమేష్, ఎండి మజార్, శనిగరపు అరుణ్, సోషల్ మీడియా ఇంచార్జీ సీపెల్లి సాగర్ యూత్ విద్యార్థి సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు

# లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ ప్రక్రియ

**- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి**
**- వీ.సీ ద్వారా కలెక్టర్లతో సమీక్షించిన మంత్రులు ఉత్తమ్ కుమార్, సీతక్క**





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-19 జిల్లాలో నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ ప్రక్రియ కొనసాగుతోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడించారు. యాసంగి ధాన్యం కొనుగోళ్లు, తాగునీటి సరఫరాపై పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీ.ఎస్. చౌహాన్ తో కలిసి సంబంధిత శాఖల మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల పరిస్థితి గురించి కలెక్టర్ మంత్రి ఉత్తమ్ కుమార్ దృష్టికి తెచ్చారు. యాసంగిలో జిల్లాలో 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్దేశించుకుని, కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటికే 40 శాతం మేర 3.14 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని తెలిపారు. ఇందులో సింహభాగం 3.12 లక్షల మెట్రిక్ టన్నులు సన్న ధాన్యం సేకరణ జరిగిందని, దొడ్డు రకం ధాన్యం కేవలం 12 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చిందని వివరించారు. మే చివరి వారం నాటికి లక్ష్యం మేరకు పూర్తిస్థాయిలో 7లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేలా ప్రణాళికబద్ధంగా వ్యవహరిస్తున్నామని తెలిపారు. అదృష్టవశాత్తు జిల్లాలో అకాల వర్షాలు కురియలేదని, ఈ వెసులుబాటును సద్వినియోగం చేసుకుంటూ ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేశామని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచామని, ప్యాడీ క్లీనర్లు, టార్పలిన్లు, తూకం యంత్రాలు సరిపడా ఉన్నాయని వివరించారు. ప్రతి కేంద్రంలోనూ సన్న ధాన్యం నిర్ధారణకు గ్రెయిన్ క్యాలీపర్లు వినియోగిస్తున్నారని తెలిపారు. ధాన్యం సేకరణ కోసం సుమారు 2 కోట్ల గన్నీ బ్యాగులు అవసరం కాగా, ఇప్పటికే జిల్లాకు కోటీ 20 లక్షల గోనె సంచులు వచ్చాయని, ఎక్కడ కూడా గన్నీ బ్యాగుల కొరత లేదని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే నాణ్యత ప్రమాణాలను పరిశీలించి కొనుగోలు చేస్తున్నామని, ధాన్యం తూకం పూర్తి కాగానే సమగ్ర వివరాలతో రైతులకు రసీదులు అందిస్తున్నామని కలెక్టర్ మంత్రి దృష్టికి తెచ్చారు. రైస్ మిల్లుల వద్ద, కొనుగోలు కేంద్రాలలో ఎక్కడ కూడా ధాన్యం తూకంలో తరుగు పేరిట కోతలు అమలు చేయకుండా పక్కాగా పర్యవేక్షణ జరుపుతున్నామని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి నిర్ధారిత రైస్ మిల్లులకు వెంటవెంటనే ధాన్యం తరలించేలా సరిపడా సంఖ్యలో లారీలను అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. డిఫాల్ట్ లేని రైస్ మిల్లులకు ధాన్యం నిల్వలను కేటాయిస్తూ, మిల్లుల వద్ద కూడా ధాన్యం దిగుమతిలో జాప్యానికి తావులేకుండా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వివరించారు. ధాన్యం విక్రయించిన రైతులకు నిర్ణీత గడువులోపు బిల్లుల చెల్లింపులు జరిగేలా ఎప్పటికప్పుడు టాబ్ ఎంట్రీలు చేయిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం సన్న ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయల చొప్పున బోనస్ అందిస్తుండడం వల్ల జిల్లాలో ఈసారి యాసంగిలోనూ సన్నరకం ధాన్యాన్ని 80 శాతానికి పైగా సాగు చేశారని, రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాలకే తమ ధాన్యాన్ని తెస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ మాట్లాడుతూ, ఈ సారి యాసంగిలో దేశంలోనే అత్యధికంగా రికార్డు స్థాయిలో తెలంగాణ రాష్ట్రంలో వరి ధాన్యం సాగు అయ్యిందని అన్నారు. 54.89 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేయగా, 137.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వచ్చాయని వివరించారు. ఇందులో రాష్ట్ర వ్యాప్తంగా 8329 కొనుగోలు కేంద్రాల ద్వారా 70.13 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ధాన్యం సేకరణకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ దాహార్తి సమస్య ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. తాగునీటి అవసరాల కోసం ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి కోటి రూపాయల నిధులను కేటాయించిందని, ఎక్కడైనా తాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఏర్పడితే తక్షణమే మరమ్మతు పనులు జరిపించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతు మహోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**- లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశం**





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-19 రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించనున్న రైతు మహోత్సవం ఏర్పాట్లను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా చేపడుతున్న ఈ రైతు మహోత్సవాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభిస్తారని కలెక్టర్ తెలిపారు. మూడు రోజుల పాటు కొనసాగే ఈ మహోత్సవంలో వివిధ ప్రాంతాలకు చెందిన రైతులు హాజరై వారు పండించిన ఉత్పత్తులను ప్రదర్శిస్తారని, సహజసిద్ధమైన పద్ధతులలో పంటల సాగు, ఆధునిక యాంత్రీకరణ వినియోగం, అధునాతన వంగడాలు, పసుపు ఆధారిత ఉత్పత్తులు, పరిశ్రమల స్థాపనకు గల అవకాశాలు తదితర అంశాలకు సంబంధించి సుమారు 150 వరకు స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. సాగు రంగానికి ఉపకరించే నూతన ఆవిష్కరణలతో కూడిన అధునాతన పరికరాలు, మేలురకం విత్తనాలను ప్రదర్శిస్తారని అన్నారు. వ్యవసాయం, అనుబంధ విభాగాలు, విశ్వవిద్యాలయాలు, బ్యాంకులు, స్టార్టప్ కంపెనీలు, ఎఫ్పీఓలు, ఇతర ప్రైవేట్ కంపెనీలకు సంబంధించిన స్టాల్స్ ఉంటాయని వివరించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు రైతులకు సాగు రంగంలో అవలంభించాల్సిన ఆధునిక విధానాలు, అధిక దిగుబడుల సాధనకు పాటించాల్సిన పద్ధతులు, పెట్టుబడులను ఎలా తగ్గించుకోవడం, అధిక లాభాలను అందించే పంటలను ఎలా ఎంపిక చేసుకోవాలి తదితర అంశాల గురించి అవగాహన కల్పిస్తారని అన్నారు. ప్రగతిశీల అవార్డు గ్రహీత రైతులు తమ అనుభవాలను తోటి రైతులతో పంచుకుంటారని తెలిపారు. ఇలా విశేష ప్రాధాన్యతతో కూడిన రైతు మహోత్సవ కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు జరిపించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్టాల్స్, వేదిక, షామియానాలు, సిట్టింగ్ ఏర్పాట్లు, తాగునీటి వసతి, పార్కింగ్ తదితర ఏర్పాట్లను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రైతు మహోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట వ్యవసాయ కమిషనరేట్ నుండి హాజరైన ఏ.డీ.ఏ లు హుస్సేన్ బాబు, వినోద్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

# జిల్లా వ్యాప్తంగా మత్తు డ్రగ్స్ కల్తీకల్లుకు పదార్ధాలకు వ్యతిరేకంగా అవగాహన సదస్సులు



కామారెడ్డి ఏప్రిల్ 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సాంగ్వాన్. ఆదేశాల మేరకు కల్తీకల్లు ,గంజాయి ,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించడానికి కామారెడ్డి జిల్లాలోని 22 మండలాల్లో 22 టీమ్స్ ఆధ్వర్యంలో మొత్తం గా 86 గ్రామాల్లో ఈ అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుల లలో ఆరోగ్య ఎక్సైజ్ సివిల్ పోలీస్ సిబ్బంది అధికారులు పంచాయితీ రాజ్ దేపర్ట్మెంటుల ఆధ్వర్యంలో విజయవంతగా నిర్వహించి ప్రజలకు అవగాహన కలిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ ప్రజలు ముఖ్యంగా యువకులు చెడు సవాసాలతో మత్తు పదార్థాలకు మొదట్లో సరదాగా తీసుకుంటూ క్రమంగా వాటికి బానిసలు అవుతూ వారి ఆరోగ్యాన్ని ,కుటుంబాలను అదే విధంగా సమాజాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపారు.ఎక్కడో మహానగరాల్లో ఉండే ఈ మహమ్మారి కామారెడ్డి, బాన్సువాడ ఎల్లారెడ్డి లాంటి చిన్న చిన్న పట్టణాలే కాకుండా గ్రామీణ ప్రాంతాలకూ విస్తరించాయని,వీటిని నిర్మూలించడానికి పోలీస్ ఎక్సైజ్ దేపర్ట్మెంట్లు పూర్తి సంసిద్ధత తో ఉన్నాయని మత్తు పదార్థాలనీ రవాణా చేసే వ్యక్తులన ప్రకారం శిక్షించడానికి సమాయత్తం అవుతున్నారు. చట్ట ప్రకారం 20 సంవత్సరాలు వరకు శిక్ష పడే అవకాశం, అదే విధంగా ఆస్తులు జప్తు చేసే అవకాశం ఉందని అందుకే ఎవరూ వాటికి జోలికి పోవద్దని తెలియచేశారు.మత్తు పదార్థాల కు బానిసలు అయిన వ్యక్తులు వారి శరీరంలో ని అతి ముఖ్యమైన అవయవాలను చిన్న వయసులో నే పనికి రాకుండా చేసుకుని వారి కుటుంబానికి, సమాజానికి భారంగా మారుతున్నారని తెలియచేశారు. మత్తు పదార్థాల వల్లే కలిగే దుష్పరిణమనలను ప్రజలు ఆరోగ్య పరంగా సామాజిక పరంగా ఆర్థిక పరంగా మరియు నైతికంగా రోజు రోజు కి పతనం అవుతూ వివిధ రకాలైన నేరాలకు పాల్పడుతూ సమాజాన్ని మరియు శాంతి భద్రతల కు విఘాతం కలిగిస్తున్నారు.ఇటువంటి వారిని ఇకముందు ఉపేక్షించేది లేదని తెలియచేశారు.మత్తు పదార్థాల సరఫరా, విక్రయం మరియు సేవించే వారి యొక్క సమాచారాన్ని 1908 కి తెలియచేసినట్టు అయితే వారి సమాచారాన్ని గోప్యంగా ఉంచడమే కాకుండా అట్టి వారికి పారితోషికాలు కూడా ఇవ్వబడుతాయని తెలియ చేసినారు.ఈ అవగాహన సదస్సులో భాగంగా కామారెడ్డి జిల్లా లో ని 86 గ్రామాల్లో ప్రదర్శనలు, ర్యాలి లు, మరియు సమావేశాలు ఏర్పాటు చేయటం జరిగింది.ఇట్టి సమావేశాల్లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొని వక్తల సందేశాన్ని శ్రద్ధగా ఆలకించారు.అన్ని గ్రామాల్లో ఈ సమావేశాల సందర్భంగా ప్రతి ఒక్కరితో మత్తు పదార్థాలు సేవించబోమని ,రవాణా చేసేవారికి సహకరించబోమని , రవాణా చేసే వారి సమాచారం పోలీసులకు తెలియ చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సదస్సుల నుండి వచ్చిన ప్రత్యేక అధికారులు జిల్లా లోని అన్ని పోలీస్, స్టేషన్ లు, సిబ్బంది , వైద్య ఆరోగ్య సిబ్బంది ,రెవెన్యూ మరియు పంచాయితీ రాజ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన ఈ సదస్సులో అడిషనల్ కలెక్టర్లు ఎమ్మార్వోలు ఎంపీడీవోలు ఎక్సైజ్ సీఐలు ఎస్సైలు లు గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లా జడ్జి కుంచాల సునీతని సన్మానించిన ప్రాసిక్యూషన్ డిపార్ట్మెంట్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-19నిజామాబాద్ జిల్లా జడ్జిగా గత మూడు సంవత్సరాలనుండి పని చేసి బదిలీపై పెద్దపల్లి జిల్లాకు వెళుతున్న కుంచాల సునీత, జిల్లా జడ్జి ని ప్రాసిక్యూషన్ డిపార్ట్మెంట్ విడ్కోలు సమావేశం నిర్వహించి ఘనంగా సత్కరించడం జరిగింది.నిజామాబాద్ జిల్లాకు జిల్లా జడ్జిగా విచ్చేసిన.కుంచాల సునీత తన విధి నిర్వహణలో విధి నిర్వహణలో జిల్లా జడ్జిగా ఎంతో సామరస్యంగా ఎన్నో కేసులలో జీవిత కారాగార శిక్ష విధించింది. జడ్జిలను, నింధితులను సమన్వయపరుస్తూ, వీటితో పాటు వివిధ సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ లక్ష్మినర్స్య , జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పీసు రాజేశ్వర్ రెడ్డి, రాజారెడ్డి, బంటు వసంత్, శ్రీనివాస్ ఖాందేష్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు :జి. రామకృష్ణ, భూసారపు రాజేష్ గౌడ్, అశోక్ శివరాంనాయక్, చిదిరాల రాణి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు..

**- ఎంపీడీవో వెంకట రమేష్**
**- ఇందిరమ్మ కమిటీ సభ్యులతో సమావేశం**

నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకానికి సంబంధించి అర్హుల ఎంపిక కోసం ప్రతి గ్రామం నుంచి ఐదుగురు సభ్యులతో కూడిన ఒక కమిటీని ప్రభుత్వం ఎంపిక చేయడం జరిగింది. ఇట్టి కమిటీ సభ్యులతో పాటు మండలలోని ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులతో ఎంపీడీవో వెంకట రమేష్ శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం నిరుపేదలకు ఇండ్ల నిర్మాణం కోసం ఇందిరమ్మ పథకం ద్వారా విడతలవారీగా 5 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన అత్యంత నిరుపేదలకు అంటే స్థలం ఉండి పూరి గుడిసె, పెంకుటిల్లు, రేకుల షెడ్డులో నివసిస్తున్న వారికి మాత్రమే మొదటి ప్రాధాన్యత కింద ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో



ఇందిరమ్మ కమిటీ సభ్యులు పంచాయతీ కార్యదర్శులతో కలిసి అన్ని అర్హతలు కలిగిన నిరుపేదలను మాత్రమే ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా ఎంపిక చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో స్థానిక తహసిల్దార్ మోతిరామ్, ఆయా గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో ఐదు ఎద్దులు మృతి

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఏప్రిల్ 19 :-ఇచ్చోడ మండలం కేశపట్నం గ్రామంలో విద్యుదాఘాతంతో శనివారం ఐదు మూగ జీవాలు మృతి చెందాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కేశపట్నం గ్రామానికి చెందిన ఐదు ఎద్దులు మేతకు వెళ్లాయి. శుక్రవారం సాయంత్రం పెద్ద ఎత్తున ఈదురు గాలులు రావడంలో వ్యవసాయ పొలంలోని వచ్చే విద్యుత్ స్తంభం విరిగి వైరు నేలపై తెగి పడింది మేత మేస్తున్న ఎద్దు లకు తీగ తగిలింది. ఈ ఘటనలో ఐదు ఎద్దులు అక్కడికక్కడే మృతి చెందాయి.

**వివరణ:-**

కేశపట్నం గ్రామానికి చెందిన రైతు షేక్ అలీమ్ రెండు ఎద్దులు, మరో రైతు షేక్ ఇక్బాల్ ఒక ఎద్దు, ఖామర్ ఒక ఎద్దు, ఇస్మాయిల్ ఒక ఎద్దు ఉంది. శనివారం ఉదయం మేత కోసం వెళ్లాయి. ఇటీవల కురిసిన వర్షాలకు ఈ వ్యవసాయ పొలం గడ్డిమేస్తూ అకాల వర్షానికి కుప్పకూలిన స్తంభం యొక్క విద్యుత్ తీగలు చుట్టూ



పచ్చని గడ్డి మొలిచింది. ఈ గడ్డి మేయడానికి వెళ్లిన ఈ ఐదు ఎద్దులకు ఎర్త్‌వైర్ తగలడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాయి. ఒక్కో విలువ రూ.50 వేలు ఉంటుందని, సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు తమను ఆదుకోవాలని బాధిత రైతులు కోరారు.

# గురుకులలకు ఎంపికైన విద్యార్థులకు అభినందన సభ...




నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక): లోకేశ్వరం మండలం రాజురా గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతూ ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన గురుకుల ప్రవేశ పరీక్ష రాసి ఎంపికైన విద్యార్థుల కు పాఠశాలలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెడ్ల రాజేశ్వర్ మాట్లాడుతూ పాఠశాల నుంచి మొత్తంగా 35 మంది విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్షకు హాజరు కాగా 29 మంది విద్యార్థులు ఎంపికవ్వటం పాఠశాలకు అదేవిదంగా గ్రామానికి ఎంతో గర్వించదగ్గ పరిణామం



అని అన్నారు. అనంతరం పాఠశాల చైర్మన్ తోకల సరస్వతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కూడా ఉన్నతమైన భోధనా ప్రమాణాలతో కూడిన విద్య లభిస్తుంది అనటానికి ఈ రోజు విద్యార్థులు సాధించిన ఫలితాలే ప్రామాణికం అని అన్నారు. ఇదేవిధంగా విద్యార్థులందరూ భవిష్యత్తులో కూడా కష్టపడి చదువుతూ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఉన్నతంగా ఎదగటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చాలా కష్టపడి పనిచేస్తున్నారని అభినందించారు. అనంతరం సీట్లు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోషకుల కమిటీ చైర్మన్ జిలకరి సాయిప్రసాద్, వైస్ చైర్మన్ ముజాయిద్, మాజీ సర్పంచ్ ముత్తాగౌడ్, ఆర్ల నరేష్,ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# బెంగాల్లో రాష్ట్రపతి పాలన విధించాలి..




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 19 ( తెలంగాణ పత్రిక )ఉప్పల్ జిల్లా కేంద్రం లో శనివారం ఉదయము10 గంటలకు విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బెంగాల్ లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా విశ్వహిందూ పరిషత్ భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది,వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా పశ్చమ బెంగాల్ రాష్ట్రంలో హిందువుల పై జరుగుతున్న అమానుష దాడులకు నిరసనగా విశ్వ హిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలొ ఉప్పల్ రింగ్ రొడ్డ్ లొ ధర్నా చేయడం జరిగింది ఈ సందర్భంగా “బెంగాల్ లో హిందువులపై జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టాలనీ, హిందువులపై దాడులకు తలబడుతున్న జీహాదీ మూకలను వెంటనే అరెస్టు చెయ్యాలనీ, బెంగాల్ లో తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలని విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు డిమాండ్ చేశారు,బెంగాల్ హింస విషయమై విశ్వహిందూ పరిషత్ డిమాండ్లతో కూడిన మెమోరాండం ను మేడ్చల్ మల్గాజిగిరి కలెక్టర్ కు అందించడం జరిగింది, ఈ సందర్భంగా ధర్నాలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సహ కార్యదర్శి తొట భాను ప్రసాద్ మాట్లాడుతూ, హిందువులపై దాడులు చేస్తున్న జీహాదీలపై కఠిన చర్యలు తీసుకుని, బెంగాల్లో వెంటనే రాష్ట్రపతి పాలన విధిచాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మహంకాలి విభాగ్ సంఘటన కార్యదర్శి నాగమల్ల శ్రీనివాస్,విభాగ్ సహ కార్యదర్శి రాఘవేందర్, జిల్లా అధ్యక్షులు ముక్తా నాగ రమేష్ నాయుడు , జిల్లా కార్యదర్శి టి రమేష్ రెడ్డి , జిల్లా సహ కార్యదర్శి రమేష్, జిల్లా బజరంగ్దళ్ సంయోజక్ సునిల్ నాయక్ , బజరంగ్దళ్ జిల్లా సహ సంయెజక్ అరవింద్ , దుర్గవాహిని జిల్లా సంయోజిక శ్రీమతి క్రిష్ణ వేణి , మేడిపల్లి ప్రఖండ అధ్యక్షుడు ప్రభాకర్ బజరంగ్దళ్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. విహెచ్పి బజరంగ్దళ్ వారు చేపట్టిన నిరసన కార్యక్రమానికి మద్దతుగా బిజెపి రాష్ట్ర నాయకులు ఉప్పల్ మాజీ శాసనసభ్యులు భేతి సుభాష్ రెడ్డి , మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పా రెడ్డి, మహేష్ కుమార్, బిజెపి ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మారినేని ఫణీంద్ర బలవంత చారి , గొనె శ్రీకాంత్, కాటేపల్లి రవీందర్ రెడ్డి ,పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్, గొరిగ వెంకటేష్ , తాళపలి శ్రీనివాస్ గౌడ్ , బేండే శ్రీనివాస్ వంజరి,దువ్వాళ రమేష్ మద్దెల పద్మ,నామ అనిత , భాస్కర్ రెడ్డి,ప్రకాష్, సందీప్ యాదవ్, వెంకట్ , వినయ్ , నిశాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు .

# 35 ఏళ్ల నిర్లక్ష్యాన్ని చీల్చిన వంశీకృష్ణ రూ.140 కోట్లు పెన్షన్ ఫండ్‌కు సాధించారు...

మందమర్రి టౌన్ ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక )సింగరేణి కార్మికుల పెన్షన్ పథకం గత మూడు దశాబ్దాలుగా పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. కేంద్ర మంత్రిగా పనిచేసిన కాకా వెంకటస్వామి ఈ పథకాన్ని ప్రారంభించినప్పటికీ, ఆ తరువాత ఒక్క రూపాయి కూడా పెన్షన్ పెరగలేదు. కార్మికుల భవిష్యత్తు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాలక వ్యవస్థల వ్యతిరేకంగా, యువ పార్లమెంటేరియన్ వంశీకృష్ణ ధైర్యంగా రంగంలోకి దిగిప్రతి మెట్టులో పోరాటం ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకుంటూ వంశీకృష్ణ కేంద్ర మంత్రులను, సింగరేణి అధికారులను కలసి, వారిని ఒత్తిడి చేశారు. పార్లమెంట్‌లో గళమెత్తారు. వినతిపత్రాలు సమర్పించారు. ఈ నిరంతర పోరాట ఫలితంగా ఇప్పుడే సింగరేణి కాలరీస్ కంపెనీ ప్రతీ టన్నుపై రూ.20 పెన్షన్ ఫండ్‌కి కేటాయించేందుకు అంగీకరించింది. దీని ద్వారా రూ.140 కోట్ల భారీ నిధి పెన్షన్ ఫండ్‌కి చేరుతుంది!ఈ విజయాన్ని గౌరవిస్తూ, ఎంపీ వంశీకృష్ణ ప్రజలకు ఓ స్పష్టమైన సందేశం ఇచ్చారు:ఇది ఆరంభం మాత్రమే. నా లక్ష్యం,ప్రతి కార్మికుడికి నెలకు 10,000 పెన్షన్ అందే వరకు పోరాటం ఆగదు. ఈ ఉద్యమం ఇక ఒక్క వ్యక్తిదేగా కాదు ఇది లక్షల మంది కార్మికుల ఆకాంక్ష.సింగరేణి కార్మికుల పట్ల నిబద్ధతను ఈ విజయంతో మరోసారి నిరూపించుకున్న ఎంపీ గడ్డం వంశీకృష్ణ కి కార్మిక సంఘాలు, ప్రజలు ఘనంగా స్వాగతం పలుకుతున్నారు.

# ఇస్రో 50వ వార్షికోత్సవ వేడుకలు...





మందమర్రి టౌన్ ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక )అంతరిక్ష పరిశోధనలపై విద్యార్థులకు అవగాహనఆర్యభట్ట కృత్రిమ ఉపగ్రహం ప్రయోగంతో ప్రారంభమైన భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ప్రయాణం, ఏప్రిల్ 19, 1975 నుండి 2025 నాటికి 50 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా, సింగరేణి ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడు పురుషోత్తం ఆధ్వర్యంలో శనివారం అంతరిక్ష విజ్ఞానంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇస్రో 50 సంవత్సరాల విశిష్ట ప్రయాణాన్ని గుర్తుచేసే ఈ సందర్భాన్ని విద్యార్థులకు ప్రేరణగా మలచుకోవాలి. అంతరిక్ష విజ్ఞానంపై అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. అక్టోబర్ 4 నుండి 10 వరకు జరిగే ప్రపంచ అంతరిక్ష వారోత్సవం 2025 యొక్క థీమ్ “లివింగ్ ఇన్ స్పేస్”. అంతరిక్షంలో జీవితం ఎలా సాధ్యమవుతుందో విద్యార్థులకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో ఈ వారోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాలు విద్యార్థుల లో అంతరిక్ష పరిశోధనపై ఆసక్తిని పెంపొందించడానికి దోహదపడతాయన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించిన విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# స్వగ్రామానికి చేరిన గల్ఫ్ కార్మికుడు ప్రేమ్ సాగర్ మృతదేహం

**- మండల కేంద్రంలో అలుముకున్న విషాద ఛాయలు**
**- శోకసంద్రంలో కుటుంబం**
**- అంతిమ యాత్రలో పాల్గొన్న సోన్ సీఐ,ఎస్సై**





సోన్ మండలం ఏప్రిల్ 19 తెలంగాణ పత్రిక:గతవారం దుబాయ్ లో పాకిస్తానీ చేతిలో హత్యకు గురైన ఇద్దరు భారతీయులు అందులో ఒకరైన నిర్మల్ జిల్లా సోన్ మండల కేంద్రానికి చెందిన ఆష్టపు ప్రేమ్ సాగర్(35) యొక్క మృతదేహం స్వగ్రామానికి చేరగానే తన భార్య ఇద్దరు పిల్లలు ఒక్కసారిగా తీవ్ర దిగ్భ్రాంతికి గురై, శోకసంద్రంలో మునిగిపోయారు. ప్రేమ్ సాగర్ అంతిమయాత్రకు గ్రామస్తులంతా భారీ సంఖ్యలో తరలివచ్చారు. అంతిమయాత్రలో సోన్ సీఐ గోవర్ధన్ రెడ్డి, రిజర్వు సిఐ రమేష్, లక్ష్మణ చందా ఎస్సై ఎండి మాలిక్ పాల్గొని సంతాపం తెలిపారు.

# పెళ్లి వేడుకలకు హాజరైన పీర్జాదిగూడ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి

**- నూతన దంపతులకు శుభాకాంక్షలు**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 19 ( తెలంగాణ పత్రిక )ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ వ్యక్తిగత సహాయకులు ధరవత్ చిరంజీవి %ఉ% దివ్య వివాహ రిసెప్షన్ వేడుక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ఈ వేడుకలో పాల్గొని, నూతన దంపతులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. ముఖ్యంగా పార్టీ నాయకులు మజర్, నాగరాజు, మహేష్ గారితో పాటు ఆర్ వి టీం సభ్యులు నరేష్, తిరిపి, శ్రీకాంత్, శ్రీనివాస్, శివశంకర్ తదితరులు హాజరై, కొత్త దంపతులను ఆశీర్వదించారు.

# బీరప్ప గడ్డ నల్ల పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన, కార్పొరేటర్ బన్నాల

**- ఆలయ నిర్మాణానికి మాట ఇచ్చా .... నిర్మాణం పూర్తి చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటా, కార్పొరేటర్ బన్నాల**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 19 (నిజం చెపుతాం)చిల్కానగర్ డివిజన్లోని బీరప్ప గడ్డ బొమ్మల బస్తీలో నల్ల పోచమ్మ ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి శంకుస్థాపన చేసిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఎలక్షన్ లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారంగా ఆలయ పునర్నిర్మాణ చేపట్టి మాట నిలబెట్టుకుంటా అని అన్నారు , ఆలయాలు నిర్మించే అవకాశం అందరికీ దొరకదని ఇది నాకు పూర్వజన్మ సుకృతం అని పునర్నిర్మాణం లో తమ పూర్తి సహకారం ఉంటదని, ఆలయ నిర్మాణం అన్ని హంగులతో నిర్ణీత సమయంలో పూర్తిచేసి ప్రజలకు అన్ని విధాలుగా సౌకర్యంగా ఉండే విధంగా ఆలయ నిర్మాణం చేపిస్తానని అన్నారు పునర్నిర్మాణ కార్యక్రమంలో అర్చకులు కన్నయ్య పంతులు, ఉప్పల్ గ్రామ పుర ప్రముఖులు బొమ్మల శ్రీరాములు, బొమ్మల సుధాకర్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, బింగిశ్రీనివాస్, రామాంజనేయులు, మార్కా శీను, గణేష్,శ్యామ్ బస్తివాసులు జంగయ్య, కృష్ణ , శ్రవణ్,రవి కుమార్ , సురేష్, జగదీష్, బస్తీ మహిళలు నరసమ్మ, హంసమ్మ, జయమ్మ, సమంత, సత్యమ్మ, ఎల్లమ్మ, ఇజ్జ, మొదలగువారు పాల్గొన్నారు.

# తీవ్ర ప్రమాదకరంగా మారుతున్న ప్లెక్సీలు...



**- గాలి దుమారాలతో తెగిపడుతున్న ప్లెక్సీలు..**
**- కార్పొరేషన్ ప్రజలకు పొంచి ఉన్న ప్రమాదాలు**
**- పార్టీలకతీతంగా ప్లెక్సీల పై అధికారులు చర్యలు తీసుకోవాలి..**
**-తుంగతుర్తి రవి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక)పలు రాజకీయ పార్టీలు వారి అధినాయకుల పుట్టినరోజులు,వివిధ పండుగల సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ కార్పొరేషన్ పరిధిలో కాలనీలలో,వివిధ చౌరస్తా లలో ఏర్పాటు చేసిన ప్లెక్సీలు గత కొద్ది రోజులుగా వీస్తున్న గాలి దుమారాలకు తెగిపోయి ప్రజలకు, తీవ్ర ఇబ్బందులు కలిగిస్తూ చిన్న పిల్లలకు, వాహనదారులకు, ప్రజలకు అత్యంత ప్రమాదకరంగా...ప్రజల పాలిట శాపంగా మారుతున్నాయి. మున్సిపల్ అధికారులు కార్పొరేషన్ ప్రజల భద్రతపై ప్రత్యేక చొరవ తీసుకొని కార్పొరేషన్ పరిధిలో సంవత్సరాల తరబడి వివిధ రాజకీయ పార్టీలు ఏర్పాటు చేస్తున్న ప్లెక్సీలను తొలగించి,ప్రమాదాల నుండి ప్రజలను కాపాడాలని మన సంతోషాలు ఇతరులకు ప్రాణ సంకటాలుగా మారకూడదని తుంగతుర్తి రవి కోరుకుంటున్నారు.అదేవిధంగా ప్లెక్సీల ఏర్పాట్లపై కఠిన నిబంధనలు అమలు చేస్తూ ప్లెక్సీలు ఏర్పాటు నియంత్రించాలని మున్సిపల్ కమిషనర్ కు తుంగతుర్తి రవి విజ్ఞప్తి చేస్తున్నారు.




# నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో ఒక కుటుంబం చేసిన అవినీతి

**- దానిని దాచడానికి కోర్టులను, చట్టవ్యవస్థను గౌరవించకపోవడం అత్యంత దురదృష్టకరం**
**- ఏనుగు సుదర్శన్ రెడ్డి**





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 19 ( తెలంగాణ పత్రిక ) నేషనల్ హెరాల్డ్ కేసులో చట్టబద్ధ సంస్థ ఈడి కేసులు నమోదు చేస్తే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలను ఖండిస్తూ జిల్లా బిజెపి యువ మోర్చా అధ్యక్షుడు పవన్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన నిరశన కార్యక్రమంలో పాల్గొన్న సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ గాంధీ కుటుంబం పేరుతో ఎటువంటి తప్పులు చేసిన వాటిపై చర్యలు తీసుకోకూడదు అనే విధంగా రాహుల్ గాంధీ,సోనియా గాంధీ వ్యవహరిస్తున్నారు. కోర్టులకు అతీతులం అనే విధంగా ఉంది వారి వైఖరి,సోనియా గాంధీ రాహుల్ గాంధీ,రాబర్ట్ వాద్రాలపై కేసులు పెట్టాలని,వారిని జైలులో పెట్టాలని బీజేపీ ఎప్పుడూ ప్రయత్నాలు చేయలేదు.అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై చట్టపరమైన సంస్థలే విచారణ చేస్తున్నాయి.ప్రజలను మోసం చేసి, అక్రమ పద్ధతుల్లో ప్రజల సొమ్మును వాడుకోవడం, కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాల కోసం ఖర్చుపెట్టడం వారికి పరిపాటిగా మారింది.తప్పులు బయటపడితే దాన్ని జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు దేశవ్యాప్తంగా ధర్నాలు చేస్తున్నారు.నేషనల్ హెరాల్డ్ కేసుకు భారతీయ జనతా పార్టీకి ఏమాత్రం సంబంధం లేదు. నరేంద్ర మోదీ ప్రభుత్వానికి ఈ వ్యవహారంతో ఎలాంటి సంబంధం లేదు అనే విషయం ప్రజలకు సుస్పష్టం.రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని ప్రచారం చేస్తూ సామాజిక న్యాయం కోసం మాట్లాడతామని రాహుల్ చెబుతుంటాడు.కానీ రాజ్యాంగారికి వ్యతిరేకంగా వ్యవహరించడమే ఆయన నిజ వాస్తవ స్వరూపం.1938లో నేషనల్ హెరాల్డ్ పత్రికను స్థాపించారు.ఈ పత్రికను అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (అజెయల్) ప్రచురిస్తుంది.2008లో ఆర్థిక సంక్షోభం కారణంగా నేషనల్ హెరాల్డ్ పత్రికను మూసివేశారు.దాంతో అజెల్ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడింది.2010లో యంగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (వై ఐ యల్) అనే కంపెనీ స్థాపించబడింది. ఇందులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు చెరో 38 శాతం వాటా కలిగి ఉన్నారు.వాస్తవానికి అజెల్ ఆస్తుల మొత్తం విలువ రూ. 2,000 కోట్లు ఉన్నప్పటికీ, వై ఐ యల్ సంస్థ కేవలం రూ.50 లక్షలతో వాటిని సొంతం చేసుకుంది.ఈ అంశంపై 2012 లో సుబ్రమణ్య స్వామి నేషనల్ హెరాల్డ్ కేసు దాఖలు చేశారు.వై ఐ %ఝశ్రీ% సంస్థ ద్వారా రూ. 2,000 కోట్ల విలువైన అజెల్ ఆస్తులను కేవలం రూ. 50 లక్షలతో బదిలీ చేయడం అవినీతి ఆరోపణలకు దారి తీసింది. 2013 లో సీబీఐ ఈ కేసుపై దర్యాప్తు ప్రారంభించింది. అయితే,అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ ఒత్తిడితో సీబీఐ దర్యాప్తును అర్ధాంతరంగా నిలిపివేసినా,ఈడీ దర్యాప్తు కొనసాగింది. 2023 నవంబరులో ఈడీ, అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (అజెల్) కు చెందిన రూ. 661 కోట్ల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకుంది. వై ఐ యల్ సంస్థకు చెందిన రూ. 751.9 కోట్ల విలువైన ఆస్తులను కూడా స్వాధీనం చేసింది. 2025, ఏప్రిల్ 5 న ఈడీ ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేసింది.ఇందులో సోనియా గాంధీ,రాహుల్ గాంధీ ప్రధాన నిందితులుగా పేర్కొంది. ఈడీ దాఖలు చేసిన చార్జ్‌షీట్ ప్రకారం,కోర్టు విచారణకు ఆదేశించగానే కాంగ్రెస్ పార్టీ కోర్టు ఎదుట వేలాదిమంది కార్యకర్తలతో ధర్నాలు నిర్వహించింది.కోర్టు తీర్పును గౌరవించకుండా వ్యవహరించింది.కోర్టు తీర్పును కూడా అగౌరవపర్చేలా నకిలీ గాంధీ కుటుంబం వ్యవహరించింది.దేశ వ్యాప్తంగా కూడా ధర్నాలు చేపట్టింది.ఏప్రిల్ 25, 2025న ప్రత్యేక కోర్టు విచారణ ప్రారంభించనుంది. అయినా కూడా న్యాయస్థానాలపై ఒత్తిడి తీసుకురావడంలో, కోర్టులను, రాజ్యాంగాన్ని అగౌరవపర్చడంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు ముందున్నారు.వై ఐ యల్ సంస్థ ద్వారా విలువైన అజెల్ ఆస్తులను కేవలం రూ. 50 లక్షలతో సేకరించడం, ఇందుకు ప్రధాన నాయకులైన సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు ప్రత్యక్షంగా జోక్యం చేసుకోవడం సిగ్గుచేటు. ఈడీ ఇప్పటికే విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకున్నది. చార్జ్‌షీట్ దాఖలుతో కేసు వేగంగా కొనసాగుతోంది. అయినప్పటికీ సోనియా, రాహుల్ తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.ఈడీ,ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో చార్జ్‌షీట్‌ను దాఖలు చేసింది. ఈ చార్జ్‌షీట్‌లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పాటు శామ్ పిట్రోడా,సుమన్ దూబే వంటి పలువురు నేతల పేర్లు ఉన్నాయి. ఈడీ ఆధారాల ప్రకారం,వై ఐ యల్ సంస్థ 2010 లో అజెల్ సంస్థ యొక్క విలువైన ఆస్తులను కేవలం రూ.50 లక్షలకే సొంతం చేసుకుంది. ఇది పెద్ద స్థాయి మోసం.హర్యానాలో 2010 లో రియల్ ఎస్టేట్ ఒప్పందం కేసులో రాబర్ట్ వాద్రాను (ప్రియాంక గాంధీ భర్త) ప్రశ్నించి,తరువాత చార్జ్‌షీట్ దాఖలు చేశారు. సోనియా గాంధీ కుటుంబం అవినీతిలో కూరుకుపోయి న్యాయ ప్రక్రియను అవహేళన చేస్తూ,కోర్టులను గౌరవించకుండా వ్యవహరించడం తీవ్రంగా ఖండించదగిన చర్య. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ చట్టాన్ని గౌరవించాలని బిజెపి స్పష్టంగా హెచ్చరిస్తోంది. ఈ కార్యక్రమంలో ఈస్ట్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర నాయకులు రాము యాదవ్ జైపాల్ రెడ్డి నరేందర్ రెడ్డి బాస్కర గౌడ్ సత్యం రాజు రమేష్ నాయడు నరేష్ పెద్ద ఎత్తున నాయకులు యువత పాల్గొన్నారు

# కూకట్ పల్లి జర్నలిస్టులకు అండగా నిలిచిన వడ్డేపల్లి రాజు

**- జర్నలిస్టుల సంక్షేమానికి కోటి విరాళం,**
**- తన జన్మదిన వేడుకల సందర్భంగా రూ. 25 లక్షల చెక్కు అందజేత,**
**- అభినందించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 19 ( తెలంగాణ పత్రిక ) నిత్యం ప్రజల పక్షాన పోరాటం చేసే జర్నలిస్ట్ యోధులకు కూకట్ పల్లి బిజెపి సీనియర్ నాయకులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అండగా నిలిచారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం, శాశ్వత నిధిని ఏర్పాటు చేసుకోవాలని సూచించిన ఆయన కోటి రూపాయల విరాళాన్ని ప్రకటించారు. శనివారం నిర్వహించిన వడ్డేపల్లి రాజు( రాజేశ్వరరావు ) జన్మదిన వేడుకల సందర్భంగా రూ. 25 లక్షల చెక్కును మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో అందజేశారు. చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టులను చూసి తాను చెల్లించానని ఈ సందర్భంగా తెలిపారు. తన సూచన మేరకు కూకట్పల్లిలోని సీనియర్ జర్నలిస్టులు ఏకతాటిపైకి వచ్చి కూకట్పల్లి జర్నలిస్టు మ్యూచువల్లీ ఎయిడెడ్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీని ఏర్పాటు చేసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. తాను ఇస్తున్న కోటి రూపాయలను జర్నలిస్టులు శాశ్వత అవసరాలైన భూమి కొనుగోలు కోసం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ జర్నలిస్టులకు అండగా నిలిచిన వడ్డేపల్లి రాజును అభినందించారు. నాయకులకు, జర్నలిస్టులకు ఎంతో విడదీయరాని బంధం ఉంటుందని ... ఈరోజు రాజు చేసిన పని మరింత బలోపేతం చేసిందని ఆశాభావం వ్యక్తం చేశారు. జర్నలిస్టులు తమ సొంత కుటుంబాలను సైతం వదిలేసి ప్రజల సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుంటారని కొనియాడారు. యాజమాన్యాల నుంచి వచ్చే జీతభత్యాలు అంతంతమాత్రంగానే ఉంటాయని అన్నారు. జర్నలిస్టులకు పెద్ద మొత్తంలో డబ్బులను అందజేసేందుకు ముందుకు వచ్చిన రాజు మనసు ఎంతో గొప్పది అన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని జన్మదిన వేడుకలు



జరుపుకోవాలని జర్నలిస్టులకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, ప్రధాన కార్యదర్శి దయాసాగర్, కోశాధికారి ఎం ఏ కరీం, సీనియర్ జర్నలిస్టులు తొట్ల పరమేష్, నిమ్మల శ్రీనివాస్, విద్యా వెంకట్, నవీన్ రెడ్డి, వేణుమాధవ్, మాణిక్య రెడ్డి, నాగరాజు, లక్ష్మణ్, హరి, దామోదర్, విష్ణు, రాము, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం



**-ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**
**-మంచాల మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే**
**-4.72 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 19 (తెలంగాణ పత్రిక):-రాష్టంలోని అన్ని గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం అని విడతల వారీగా అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తామని ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.శనివారం మంచాల మండలంలోని ఆగపల్లి,కాఘజ్ ఘాట్,జాపాల,అస్మత్ పూర్ గ్రామాల్లో పర్యటించిన ఆయన 4.72 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.12,69,500 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి కొరకు ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎన్నికల హామీల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయడంతో పాటు రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలతో పాటు అధిక నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో నడిపిస్తామని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి,భూపతిగల్ల మహిపాల్,రాచర్ల వెంకటేశ్వర్లు,గుండమోని జయమ్మ మల్లేష్,మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సాతిరి ఎల్లేష్,కొర్ర పాండు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి,ఎంపీడీఓ బాలశంకర్,ఎమ్మార్వో ప్రసాద్ రావు,డిఈ అబ్బాస్,ఏఈ మల్లారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి,చీమల జంగయ్య యాదవ్,ఎడమ నరేందర్ రెడ్డి,పల్లాటి జయనందం,జెనిగే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

**- రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టండి,**
**- పరమేశ్వర్‌రెడ్డికి సూచించి పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఏప్రిల్ 19 ( తెలంగాణ పత్రిక ) రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అందిస్తుందని పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి సారధ్యంలో ప్రజలకు సేవలంధిస్తున్నట్టుగా గుర్తు చేశారు. భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం చేపట్టిన జై భీం, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని పిలుపునిచ్చారు.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి శనివారం పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిశారు. నియోజకవర్గంలో చేపడుతున్న కార్యక్రమాలను గురించి పరమేశ్వర్‌రెడ్డి పీసీసీ చీఫ్‌కు వివరించారు. సన్న బియ్యం పథకం అమలు, లబ్ధిదారుల ఇళ్లల్లో బోజనాలు, రాజ్యాంగ పరిరక్షణ ప్రదర్శనలు, తదితర వాటి గురించి చెప్పారు. దీంతో పరమేశ్వర్‌రెడ్డిని ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్ అభినందించారు. ఇదే తరహాలో ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని మహేష్‌కుమార్‌గౌడ్ సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల విషయంలో ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కూడా ఈ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమం లో మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి బూపతి రెడ్డి పాల్గొన్నారు



# లెవెల్ విన్నర్స్ క్యాసినో ఆన్లైన్ బెట్టింగ్ నేపథ్యంలో హత్య

**- షాద్‌నగర్‌లో వీడిన హత్య కేసు మిస్టరీ"**
**- జై బాలయ్య" పచ్చబొట్టు ఆధారంగా నిందితుడి గుర్తింపు**
**- ఇంచార్జి డీసీపీ శ్రీనివాస్ మీడియా సమావేశంలో వివరణ**
**- ఒకరు అరెస్టు %-% కారు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం**





షాద్ నగర్/ఏప్రిల్ 19/తెలంగాణ పత్రికషాద్‌నగర్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దారుణ హత్య కేసును పోలీసులు కొన్ని రోజులలోనే ఛేదించడంలో విజయం సాధించారు. లెవెల్ విన్నర్స్ క్యాసినో ఆన్లైన్ బెట్టింగ్ నేపథ్యంలో జరిగిన ఈ హత్యలో పోలీసుల సునిశిత దర్యాప్తుతో నిందితుడు పోలీసుల చెరలోకెక్కాడు.హత్య వివరాలు:ఏప్రిల్ 12న లింగారెడ్డిగూడెం శివారులోని ఎంఎస్ఎన్ కంపెనీ సమీపంలోని ఎన్‌హెచ్ 44 రోడ్డుపక్కన 30 ఏళ్ల వయసు ఉన్న గుర్తుతెలియని వ్యక్తి శవాన్ని గుర్తించారు. గొంతు కోసి, కడుపు, ఛాతీలో కత్తిపోటులతో హత్య చేశారు. అతడి చేతిపై ఉన్న "జై బాలయ్య" అనే పచ్చబొట్టు ఈ కేసులో కీలక ఆధారంగా మారింది. కేసు నంబర్ 395/2025గా బుక్ చేయగా, టౌన్ సీఐ విజయ్ కుమార్ నేతృత్వంలో విచారణ ప్రారంభమైంది.హత్యకు నేపథ్యం:ఆంధ్రప్రదేశ్, నంద్యాల జిల్లా చిన్నదేవులపురం గ్రామానికి చెందిన సాయి రాహుల్ (23) హత్యకు గురయ్యాడు. అతడి స్నేహితుడు, అదే గ్రామానికి చెందిన శాఖమూరి వెంకటేష్‌తో ఆన్లైన్ బెట్టింగ్ వల్ల కలిగిన డబ్బుల గొడవ హత్యకు దారి తీసింది. రూ.15 లక్షల వరకు బెట్టింగ్‌లో ఓడిపోయిన రాహుల్, రూ.3 లక్షలు కోల్పోయిన వెంకటేష్‌కు డబ్బులు ఇవ్వనని స్పష్టంగా చెప్పాడు. దీనితో అతడిని హత్య చేయాలని వెంకటేష్ స్నేహితుడితో కలిసి కుట్రపన్ని కత్తులు కొనుగోలు చేశాడు.ఏప్రిల్ 12 రాత్రి 10:30 గంటల సమయంలో లింగారెడ్డిగూడెంలో రాహుల్‌ను మద్యం సేవించి, కత్తులతో దాడి చేసి హత్య చేసి, శవాన్ని అక్కడే వదిలేశారు. అనంతరం అద్దెకు తీసుకొచ్చిన కారు, బైక్‌లపై అక్కడినుంచి పారిపోయారు. హత్యకి ముందుగానే వెంకటేష్ సుపారి పేరుతో నిందితులకు డబ్బులు ఇచ్చినట్టు పోలీసులు తెలిపారుపోలీసుల పురోగతి:షాద్‌నగర్ పట్టణ సీఐ విజయ్ కుమార్ నేతృత్వంలో డీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై శరత్, ఇతర సిబ్బంది హత్య కేసు దర్యాప్తును చేపట్టి, నిందితుడిని ఆరంఘర్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. టెక్నికల్ సపోర్ట్ సిఐ సంజయ్ కుమార్, ఎస్ఓటీ, అదనపు డీసీపీ రామ్‌కుమార్, ఏసీపీ హుస్సేన్ నాయుడు బృందాలు కేసు ఛేదనలో సహకరించాయి. వారికి రివార్డు ఇవ్వాలని పై అధికారులకు సూచించామని ఇంచార్జి డీసీపీ శ్రీనివాస్ మీడియాకు తెలిపారు.

# అధికారుల నిర్లక్ష్యం వల్లే 7 కోట్ల హెచ్ఎండిఏ నిధులు వెనక్కి

**- ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి మండిపాటు**
**- "వాపస్ వెళ్లిన నిధులను తిరిగి తెప్పించాల్సిన బాధ్యత అధికారులదే"**




షాద్ నగర్/ఏప్రిల్ 19/తెలంగాణ పత్రికకొత్తూరు పురపాలక సంఘ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సాధారణ మరియు 2025%-%26 సంవత్సరానికి ప్రత్యేక బడ్జెట్ సమావేశంలో ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి తీవ్ర స్థాయిలో అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.నవీన్ రెడ్డి మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హెచ్ఎండిఏ నుండి మంజూరైన రూ.10 కోట్ల నిధుల్లో కేవలం రూ.3 కోట్ల పనులనే పూర్తి చేసి, మిగతా రూ.7 కోట్ల పనులు ప్రారంభించకపోవడం వల్ల నిధులు వెనక్కి వెళ్లిపోయాయని పేర్కొన్నారు. ఇది అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని తీవ్రంగా స్పందించారు.

### వెనక్కి వెళ్లిన నిధులు తిరిగి రావాలి:

వెంటనే చర్యలు తీసుకుని రూ.7 కోట్ల నిధులను తిరిగి తెచ్చి, మొదట అనుకున్న అభివృద్ధి పనులకే వినియోగించాలని అధికారులను ఆదేశించారు. ఇకపై ఈ విధమైన అలసత్వం మళ్లీ పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

### త్రాగునీటి విషయంలో సత్వర చర్యలు తీసుకోవాలి:

రాబోయే వేసవి నెలల్లో మున్సిపాలిటీలో త్రాగునీటి కొరత తలెత్తకుండా ముందుగానే ప్రణాళికలు వేసి, ప్రజలకు నీటి సరఫరా నిరవధికంగా కొనసాగించాలని సూచించారు.కౌన్సిలర్ల ప్రోటోకాల్ సమస్యపై ఆగ్రహంప్రతి వార్డులో జరుగుతున్న పనులపై సంబంధిత కౌన్సిలర్‌కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కౌన్సిలర్ తన వార్డులో అభివృద్ధికి బాధ్యత తీసుకుని పని చేసే విధంగా ఉండాలని సూచించారు.ఈ సమావేశంలో చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ అధ్యక్షతన, మున్సిపల్ కమిషనర్ బాల్ రాజు, వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్లు మాధవి గోపాల్ గౌడ్, చంద్రకళ రాజేందర్ గౌడ్, కోస్గి శ్రీను, సోమ్లా నాయక్, అనిత శ్రీనివాస్ గౌడ్, హెమావతి, జయమ్మ, మాదారం నర్సింహులు గౌడ్, ప్రసన్న యాదయ్య, కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# బారాస రజితోత్సవ సభను విజయవంతం చేయాలి





**- కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఏప్రిల్ 19: తెలంగాణ పత్రిక: కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాలుతో ఓల్డ్ బోయిన్ పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో బోయిన్ పల్లి డివిజన్లో బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ మహా సభ ఈనెల 27న వరంగల్ లో జరుగునున్న సందర్భంగా శనివారం ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్లో పరిధిలో హస్మత్ పేట్,పెద్ద మసీద్,అబ్రాడ్ నగర్ లో నాలుగవ రోజు వరంగల్ సభ వాల్ పోస్టర్స్ తో ప్రచారం, వాల్ పోస్టర్లు అతికించడం నిర్వహించారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గంమైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇజాజ్,డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్,డివిజన్ జనరల్ సెక్రెటరీ మేకల హరినాథ్,సీనియర్ నాయకులు గడ్డం నర్సింగ్ రావు,బుర్రియాదగిరి, సిహెచ్.పోచయ్య, కోమటి బాలరాజు, మట్టి శీను,పిట్ల రాజు,మక్కల సత్యనారాయణ,రాజు గౌడ్, గణేష్,అశోక్,అబ్బాస్,సర్ఫ సోఫీ,సాదిక్, ఫహీం,కాజా,ఇమ్రాన్,ఖాదర్, డివిజన్ మహిళా సరోజ,కమల,సంతోషి,పద్మ,రజియా, బిఆర్ఎస్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు..

# కామ్రేడ్ గౌస్ 4వ, వర్ధంతి నివాళులర్పించిన గాదగోని రవి



శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 19,వర్గ, సామాజిక అసమానతలు లేని రాజ్యం స్థాపనే అమరజీవి కామ్రేడ్ మహ్మద్ గౌస్ కి ఇచ్చే ఘన నివాళులు కామ్రేడ్ గౌస్ 4వ,వర్ధంతి సభ లో యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపు యంసిపిఐ(యు) జాతీయ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ అమరత్వం పొందిన కామ్రేడ్ మహ్మద్ గౌస్ 4వ,వర్ధంతి సభ గ్రేటర్ హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఓంకార్ భవన్ బియన్ హాల్ లో కామ్రేడ్ గాదె మల్లేష్ అధ్యక్షతన జరిగింది. తొలుత అమరజీవి కామ్రేడ్ గౌస్ చిత్ర పటానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గాదగోని రవి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సభ ను ఉద్దేశించి యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ మహ్మద్ గౌస్ దేశం లో ఉన్న రాజకీయ పరిస్థితులపై సమగ్ర అంచనా కు వచ్చి ఈ దేశంలో ఉన్న నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ ను నిర్మూలన చేయకుండా కుల,మత శక్తులను నిర్మూలన చేయలేమని అందు కోసం లాల్ నీల్ శక్తులు ఏకం కావాలి అని కార్పోరేట్, ఫాసిస్టు శక్తులకు అదే సరైన ప్రత్యామ్నాయం అని అందు కోసం అవిరామంగా కృషి చేశారు అని నాడు, కమ్యూనిస్టు లు వేరు, సామాజిక శక్తులు వేరు అన్న వాళ్ళంతా నేడు సామాజిక న్యాయం నినాదం ఇస్తున్నారు అని ఇది అవకాశవాదం గా కాకుండా ఇప్పటికైనా దేశం లో ఉన్న అగ్రవర్ణ బ్రాహ్మణీయ పాలనను తుద ముట్టించాలంటే నూటికి తొంభై శాతం ఉన్న బహుజన శక్తులకు రాజ్యాధికారం సాధించాలని అదే గౌస్ కి మనం ఇచ్చే ఘన నివాళులు అని పార్లమెంటు, పార్లమెంటేతర ప్రజా పోరాటాల నిర్మాణం ద్వారా అది సాధ్యం అవుతుంది అని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్, సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు వి.తుకారాం నాయక్, అంగడి పుష్ప, తాండ్ర కళావతి, ఈ దశరథ్ నాయక్, కమిటీ సభ్యులు పుచ్చుల భాగ్యమ్మ, కర్ర దానయ్య,ఎం లక్ష్మణ్, డి మధుసూదన్, కన్నా శ్రీనివాస్, మరియు రవీందర్ గౌడ్, జి శివాని, అమీనా బేగం, రాజు, డప్పు రాములు తదితరులు పాల్గొన్నారు.

# సమాఖ్య రక్షణకై చారిత్రాత్మక తీర్పు

సుప్రీంకోర్టు దేశ సమాఖ్య సూత్రాలను పరిరక్షించే విధంగా నిజమైన ఒక చారిత్రాత్మక తీర్పునిచ్చింది. రాష్ట్ర శాసనసభ సంకల్పాన్ని వమ్ము చేసే విధంగా ఒక గవర్నర్ తీసుకునే చర్య ఏదైనా రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించింది. న్యాయ మూర్తులు జస్టిస్ జె.బి.పర్దీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్ లతో కూడిన సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం వెలువరించిన 414 పేజీల తీర్పు చాలా ధైర్యవంతమైంది. తమిళనాడు శాసనసభ ఆమోదించిన బిల్లులను తొక్కిపట్టిన గవర్నర్ ఆర్యన్ రవి రాజ్యాంగ పదవి దుర్వినియోగాన్ని తప్పు పట్టింది.1994లో ఎస్.ఆర్.బొమ్మై కేసులో 9 మంది సభ్యుల ధర్మాసనం ఇచ్చిన మైలురాయి వంటి తీర్పుల తరహాలోకి చెందే తీర్పు ఇది. రాష్ట్ర ప్రభుత్వాలను తొలగించటం కోసం 356వ అధికరణాన్ని నిరంకుశంగా ఉపయోగించే పద్ధతికి ఆ తీర్పు స్వస్తి పలికింది. ఆ విషయంలో కూడా గవర్నర్ల నివేదికను సాకుగా తీసుకుని ఈ నిరంకుశ అధికరణాన్ని దుర్వినియోగ పరచటం జరుగుతుండేది. అప్పటి నుంచి కేంద్ర ప్రభుత్వం 356 అధికరణంతో రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేసి రాష్ట్రపతి పాలన విధించడంగా మారింది.తొక్కిపట్టిన గవర్నర్‌రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులకు అనుమతినివ్వకుండా నిరవధికంగా తొక్కిపడుతున్న గవర్నర్ చర్యకు వ్యతిరేకంగా తమిళనాడు ప్రభుత్వం ఈ కేసులో సుప్రీంకోర్టుకు వెళ్ళింది. రాజ్యాంగంలోని 24వ అధికరణానికి అనుగుణంగా వ్యవహరించేందుకు గవర్నర్ నిరాకరించడంపై రాష్ట్ర ప్రభుత్వం రిట్ పిటిషన్ దాఖలు చేసింది. 200 అధికరణం ప్రకారం గవర్నర్‌కు మూడు అవకాశాలు (ఆప్షన్లు) ఉంటాయి. ఒకటి అసెంబ్లీ ఆమోదించిన బిల్లుపై ఆమోద ముద్ర వేయటం. లేదా తన ప్రశ్నలతో, వ్యాఖ్యలతో బిల్లును సభకు తిప్పి పంపడం. కాదంటే ఈ బిల్లు రాజ్యాంగ సూత్రాలను ఉల్లంఘిస్తుందని భావిస్తున్నట్లయితే రాష్ట్రపతి పరిశీలన కోసం పంపించటం అన్న మూడు పద్ధతులలో ఏదో ఒకటి అనుసరించాలి.ప్రస్తుతం ఈ కేసులోనే పది బిల్లులను తమిళనాడు శాసనసభ ఆమోదించి పంపగా గవర్నర్ ఆమోద ముద్ర వేయకుండా అట్టిపెట్టుకున్నారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం గవర్నర్‌కు బిల్లులను ఆమోదించటం తప్ప మరో అవకాశం ఏదీ లేదు. అలా చేసే బదులు గవర్నర్ ఈ బిల్లులు అన్నింటిని రాష్ట్రపతి పరిశీలనకు పంపించారు. గవర్నర్ అనుసరించిన ఈ చర్య 'నిజాయితీతో కూడింది కాదని' కోర్టు తేల్చి చెప్పింది. చట్ట ప్రకారం ఆయన చర్య తప్పు అని తీర్పు చెప్పింది. కోర్టు ఇంకాస్త ముందుకు వెళ్లి ఈ పది బిల్లులకు ఆమోదం లభించినట్టే భావించాలని కూడా తీర్పులో ప్రకటించింది. రాజ్యాంగం 200 అధికరణంలోని వివిధ నిబంధనల ప్రకారం గవర్నర్ నిర్ణయం

# మస్క్‌కు ప్రధాని మోదీ ఫోన్ కాల్... ఏం మాట్లాడారంటే..!

**- మస్క్‌తో ఫోన్ కాల్‌లో చర్చలు జరిపినట్లు 'ఎక్స్' వేదికగా తెలిపిన మోదీ**
**- సాంకేతిక, ఆవిష్కరణల రంగాల్లో పరస్పర సహకారంపై చర్చించామన్న ప్రధాని**
**- ఈ ఏడాది ప్రారంభంలో తమ భేటీ సందర్భంగా చర్చకు వచ్చిన అంశాలను ప్రస్తావించినట్లు వెల్లడి**

టెస్లా, స్పేస్ ఎక్స్ సీఈఓ, ట్రంప్ ప్రభుత్వంలోని డోజ్ విభాగపు అధిపతి ఎలాన్ మస్క్‌తో భారత ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్‌లో చర్చలు జరిపారు. ఈ విషయాన్ని ప్రధాని 'ఎక్స్' (ట్విట్టర్) ద్వారా వెల్లడించారు. మస్క్‌తో పలు అంశాలపై చర్చించినట్లు మోదీ తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో వాషింగ్టన్ డీసీలో భేటీ సందర్భంగా ఇరువురి మధ్య జరిగిన విషయాలు తమ మధ్య ప్రస్తావనకు వచ్చినట్లు పేర్కొన్నారు. సాంకేతిక, ఆవిష్కరణల రంగాల్లో పరస్పర సహకారంపై చర్చించామని మోదీ అన్నారు. ఈ రంగాలలో భారత్, అమెరికా భాగస్వామ్యం మరింత పురోగమిస్తుందని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు.కాగా, సుంకాల విషయంలో భారత్, అమెరికా మధ్య వాణిజ్య చర్చల అంశం కొనసాగుతున్న వేళ ఈ కీలక పరిణామం చోటు చేసుకోవడం గమనార్హం.

# థాంక్యూ వెరీ మచ్ రామ్మోహన్ నాయుడు: గంటా శ్రీనివాసరావు

**- ఇటీవల విశాఖ నుంచి విమాన సర్వీసులపై గంటా అసంతృప్తి**
**- అమరావతి వెళ్లాలంటే హైదరాబాద్ మీదుగా వెళ్లాల్సి వస్తోందని వ్యాఖ్యలు**
**- నెల రోజుల్లోపు విమాన సర్వీసులు పునరుద్ధరిస్తామన్న కేంద్రమంత్రి రామ్మోహన్**
**- రామ్మోహన్ ప్రకటనపై గంటా హర్షం**



ఇటీవల విశాఖ నుంచి విజయవాడకు మార్నింగ్ ఫ్లయిట్స్ రద్దు చేయడం వల్ల... విశాఖ నుంచి అమరావతి రావాలంటే హైదరాబాద్ మీదుగా తిరిగి రావాల్సి వస్తోందని టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. అందుకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పందిస్తూ... విశాఖ నుంచి కొన్ని సాంకేతిక కారణాలతో ఆగిపోయిన అన్ని దేశీయ, విదేశీ విమాన సర్వీసులను నెల రోజుల్లోపు పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. ఏపీలోని ప్రతి విమానాశ్రయానికి కనెక్టివిటీ పెంచేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. తాజాగా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రకటన పట్ల గంటా శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. థాంక్యూ వెరీ మచ్ రామ్మోహన్ నాయుడు... అంటూ కృతజ్ఞతలు తెలిపారు. సాంకేతిక కారణాలతో విశాఖ నుంచి ఆగిపోయిన అన్ని దేశీయ, విదేశీ విమానాలను నెలరోజుల్లోపు పునరుద్ధరిస్తామని, దీనిపై విమాన నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామన్న మీ ప్రకటన విశాఖ విమాన ప్రయాణికుల్లో ఆనందం నింపిందని గంటా తెలిపారు. మీ చొరవతో ఐటీ, టూరిజం, ఫార్మా తదితర కీలక రంగాల్లో వ్యాపార కార్యకలాపాలకు ఊతమిచ్చేలా భవిష్యత్ లో ఎయిర్ కనెక్టివిటీ పెరగాలని, కొత్త సర్వీసులు ప్రవేశపెట్టాలని ఆశిస్తున్నాం అని గంటా సోషల్ మీడియాలో పేర్కొన్నారు.

# రీల్స్ కోసం ఎంతకు తెగించారో.. నడి రోడ్డుపై యువతుల అసభ్యకర డ్యాన్స్..

**- పంజాబ్ రాష్ట్రం లూథియానాలో ఘటన**
**- ఇన్‌స్టా రీల్స్ కోసం అమ్మాయిల ప్రమాదకర పనులు**
**- పక్కన వాహనాలు వెళుతున్నా పట్టించుకోకుండా నృత్యం**
**నెట్టింట వైరల్‌గా మారిన వీడియో..**
**రంగంలోకి దిగిన పోలీసులు**

సోషల్ మీడియాలో ఫేమస్ కావడానికి కొందరు అసభ్యకర, ప్రమాదకర పనులు చేస్తున్నారు. తాజాగా పంజాబ్ రాష్ట్రం లూథియానాలో ఇద్దరు అమ్మాయిలు రీల్స్ కోసం నడి రోడ్డుపై అసభ్యకర డ్యాన్స్ చేశారు. వారి పక్క నుంచే వాహనాలు వెళుతున్నా పట్టించుకోలేదు. అటుగా వెళుతున్న ఆటో డ్రైవర్లు, ప్రయాణికులు వారిని వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పెట్టడంతో వైరల్‌గా మారింది. ఇన్‌స్టాగ్రామ్ రీల్ కోసం వారు ఒక ఫ్లైఓవర్ కింద ఇలా నృత్యం చేశారు. దాంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగి భారీగా వాహనాలు ఆగిపోవాల్సి వచ్చింది. ప్రజలు చూడటానికి గుమిగూడడంతో పెద్ద ట్రాఫిక్ జామ్ కూడా ఏర్పడింది. ఈ నేపథ్యంలో స్థానికుల నుంచి ఫిర్యాదులు రావడంతో లూథియానా పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. "రోడ్డు మధ్యలో రీల్స్ చేయడం ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన అవుతుంది. మేము వీడియోను పరిశీలిస్తున్నాం. ఆ అమ్మాయిలు ఎవరో తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నాం. దర్యాప్తు తర్వాత వారిపై చర్యలు తీసుకుంటాం" అని ఏసీపీ (ట్రాఫిక్) గురుప్రీత్ సింగ్ అన్నారు. ఈ సంఘటన బుధవారం జరిగినట్లు తెలుస్తోంది. కాగా, నడిరోడ్డుపై ఇలాంటి పనులు చేయడంపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ట్రంప్ వల్ల 40 ఏళ్ల బంధం నాశనమైంది: కెనడా ప్రధాని

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పై కెనడా ప్రధాని మార్క్ కార్నీ విమర్శలు గుప్పించారు. ట్రంప్ విధించిన టారిఫ్ ల వల్ల అమెరికా - కెనడాల మధ్య 40 ఏళ్లుగా ఉన్న బంధం నాశనమయిందని మండిపడ్డారు. కెనడా ఆర్థిక వ్యవస్థకు ట్రంప్ పెను ముప్పుగా మారారని విమర్శించారు. ఈ నెల 28న కెనడాలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాన పార్టీల అభ్యర్థులంతా మాంట్రియల్ లో జరిగిన ఎన్నికల డిబేట్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్నీ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ కారణంగా నెలకొన్న పరిస్థితులను అధిగమించాలంటే కెనడాలో అంతర్గతంగా ఉన్న వాణిజ్య హద్దులను మనం చెరిపేసుకోవాలని కార్నీ సూచించారు. దీనికి ప్రావిన్సులు, టెరిటరీల సహకారం కీలకమని చెప్పారు. అప్పుడే కెనడా ప్రజలకు ఆర్థికంగా ప్రయోజనం కలుగుతుందని అన్నారు. తాను మళ్లీ అధికారంలోకి వస్తే వెంటనే ట్రంప్ తో వాణిజ్య చర్చలు నిర్వహిస్తానని చెప్పారు.కెనడాను అమెరికా 51వ రాష్ట్రంగా చేస్తామంటూ ట్రంప్ కొంత కాలంగా బెదిరిస్తున్న సంగతి తెలిసిందే. అది జరిగే పని కాదని కెనడా ప్రతిస్పందించింది. దీంతో, అధ్యక్ష పదవిని చేపట్టిన వెంటనే కెనడాపై ట్రంప్ భారీగా సుంకాలు విధించారు. కెనడా కూడా అమెరికాపై భారీగా టారిఫ్ లు విధించింది. ట్రంప్ తగ్గేంత వరకు తమ ప్రతీకార చర్య కూడా కొనసాగుతుందని ప్రధాని కార్నీ స్పష్టం చేశారు.

# పరిశీలన తంతుకూ పగ్గాలు...

రాష్ట్రపతి పరిశీలన నిమిత్తం పంపే విషయమై కూడా కోర్టు సకాలంలో సాహసోపేతమైన ఆదేశం ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం రాజకీయ లక్ష్యాలు నెరవేర్చుకోవడానికి ఉపయోగించుకునే రాజ్యాంగ సాధనాల్లో ఒకటిగా ఇప్పుడు ఈ ప్రక్రియ ఉంటుంది. గవర్నర్లు బిల్లును రాష్ట్రపతి పరిశీలన కోసం పంపించడం, తర్వాత కేంద్రం హుకుంల ప్రకారం నడుచుకోవడం దాని చేతుల్లో ఒక పనిముట్టుగా మారింది.కేరళ పోరాటంఈ తీర్పు కేవలం తమిళనాడుకే కాకుండా అన్ని రాష్ట్రాలకు ఒక విజయం. కేరళ, కర్ణాటక, పంజాబ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల శాసనసభలు ఆమోదించిన బిల్లులకు ఆమోద ముద్ర వేయకుండా గవర్నర్లు తొక్కి పడుతున్నారు. కేరళ మాజీ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ ఇదేవిధంగా తొక్కి పట్టిన విషయమై ఆ రాష్ట్ర ప్రభుత్వం కూడా రిట్ పిటిషన్ వేసింది. ఏప్రిల్ 8న తమిళనాడు పిటిషన్‌పై తీర్పు రాగానే కేరళ ప్రభుత్వ న్యాయవాది తమ పిటిషన్ కూడా అదే ధర్మాసనం విచారించాలని కోరారు. అయితే రాష్ట్రపతి ఏ నిర్ణయం తీసుకోకుండా అట్టిపెట్టినందున కేరళ అభ్యర్థనను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆమోదించలేదు. దాన్ని మే 13న విచారణకు నిర్ణయించారు. కేరళ గవర్నర్ ఇదేవిధమైన చర్యలకు పాల్పడ్డారు. కనుక కేరళ పిటిషన్ కూడా ఇదే ధర్మాసనం విచారించి ఉంటే మరింత బాగుండేది.కేంద్ర ప్రభుత్వం ఈ చారిత్రాత్మకమైన తీర్పుకు అనుగుణంగా కట్టుబడి వ్యవహరించాల్సి ఉంటుంది. గవర్నర్లు రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించేలా పురికొల్పడం మానుకోవాలి. కేరళకు కొత్తగా వచ్చిన గవర్నర్ అప్పుడే సుప్రీంకోర్టు తీర్పును 'రాజ్యాంగ అతిక్రమణ'గా అభివర్ణించారు. ఈ విషయమై రాజ్యాంగ ధర్మాసనం వినాలనే కోర్కెలు కూడా వినిపిస్తున్నాయి. ఈ తీర్పును వమ్ము చేసేందుకు జరుగుతున్న అలాంటి ప్రయత్నాలన్నిటిని అడ్డుకోవాలి. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ విపరీత కేంద్రీకరణ దిశలో సాగుతున్న పోకడలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ఇదొక మైలురాయి వంటి తీర్పు. రాజ్యాంగ సమాఖ్య సూత్రాలను కాపాడుకోవడానికి సకల ప్రయత్నాలు జరగాల్సిందే